
www.andhrajyothy.com
viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

16 విజయనగరం

బుధవారం 9 ఆగస్టు 2017



ఆక్సిజన్ అందించడమే తప్ప హాని తలపెట్టని పచ్చని చెట్టులాంటి మనస్తత్వం. పాపం...పుణ్యం... ప్రపంచ మార్గం తెలియని తత్వం... ప్రకృతితో మమేకం. నిలువెత్తు అమాయకత్వం. ఐకమత్యమే బలంగా సాగే పయనం... విశిష్ట సంప్రదాయాల సమాహారం... విభిన్న కళల వినూత్న ప్రపంచం... అక్కున చేర్చుకొని అనాదిగా ఆదరిస్తున్న అడవి తల్లిపై ఎనలేని మమకారం... అచ్చమైన పల్లెటూళ్లకు ఆలవాలం... ఇదీ ఆదివాసీల జీవన చిత్రం.



మధ్య పేజీల్లో

నేడు ఆదివాసీల దినోత్సవం



మనసులు మకరందం
మనుషులు బంగారం

సంప్రదాయాల పరిరక్షణకే...

ఐటీడీఏ పీవో లక్ష్మీశ

(పార్వతీపురం)

సంప్రదాయాల పరిరక్షణకే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో ఆయన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. పూర్వం నుంచి వస్తున్న గిరిజన సాంప్రదాయాలు కనుమరుగవ్వకుండా ఉండేందుకే ఇలాంటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. ఐటీడీఏ పరిధిలోని ఎనిమిది సబ్‌ప్లాన్ మండలాల - మిగతా 14లో







స్వచ్ఛత వైపు..
మరో అడుగు

గ్రామాల్లో పారిశుధ్య సమస్యలకు చెక్ పెట్టే ప్రణాళిక

అధికారులకు పల్లెల దత్తత 14లో

వారానికి ఒకటి లేదా రెండు గ్రామాల బాధ్యతలు

గ్రామీణ ప్రాంతాలు స్వచ్ఛంగా తయారు కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మరో ప్రణాళికతో ముందుకొచ్చింది. పల్లెల్లో పారిశుధ్య లోపం తలెత్తకుండా ఉండేలా అధికారులకు బాధ్యతలు అప్పగిస్తోంది. ఆయా గ్రామాల్లో పరిసరాలు ఎలా ఉంటున్నాయి? ఎక్కడెక్కడ అపరిశుభ్రం తలెత్తుతోంది? ఎవరెవరు బాధ్యులు? చెత్తను ఎక్కడికి తరలిస్తే మేలు? తదితర అంశాలపై అధికారులే నిరంతరం నిఘా పెట్టి సరిదిద్దే చర్యలకు శ్రీకారం చుడతారు. వారానికి రెండు గ్రామాలను ఎంపిక చేసుకుని పరిశుభ్రంగా తయారుచేస్తారు.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

పందెం రాయుళ్లపై నిఘా

నంద్యాల ఎన్నికల నేపథ్యంలో బెట్టింగ్‌కు అవకాశం 14లో

కన్నపేగుకు ఇంత శిక్షా?

బిడ్డ కాలిలో చిన్న ముల్లు గుచ్చుకుంటే తల్లడిల్లిపోతుంది తల్లి మనసు. పిల్లలు ఎంత తప్పు చేసినా కడుపులో పెట్టుకొని దాచుకుంటుంది మాతృమూర్తి. కానీ ఆమె మాత్రం ఏ తల్లీ చేయని విధంగా కన్నబిడ్డ పట్ల కర్కశంగా వ్యవహరించింది. విచక్షణ కోల్పోయి...దారుణంగా శిక్షించింది. చిన్నపాటి తప్పునకు కఠినంగా దండించింది. అట్ల కర్రను కాల్చి ఒళ్లంతా వాతలు పెట్టింది. విజయనగరం పట్టణం బూడి వీధిలో మంగళవారం చోటుచేసుకున్న ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టించింది.

పసిబుగ్గలపై వాతలు పెట్టిన తల్లి

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలుడు

విజయనగరం(ఆంధ్రజ్యోతి):

ప్రేమతో దగ్గరకు తీసుకుని హత్తుకోవాల్సిన కుమారుడి బుగ్గలపై వాతలుపెట్టిందా తల్లి. చేతిపైన కర్కశంగా గాయపరిచింది. నొప్పులకు తాళలేక ఆ బాలుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తల్లిపై ఫిర్యాదు చేశాడు. విజయనగరం టూ టౌన్ సీఐ నరసింహమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం పట్టణం బూడివీధికి చెందిన సీత, మురళీ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు గణపతి(9), చిన్న కుమారుడు శరత్‌కుమార్ ఉన్నారు. రెండేళ్లుగా భార్య భర్తలకు పొసగడం - మిగతా 14లో



గాయపడిన గణపతి

ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహనకు శ్రీకారం చుట్టిన ప్రసాద్

ఊరూరా తిరుగుతూ ప్రజలతో మమేకం

సైకిలే వాహనం

అతనొక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న చిరుద్యోగి. కొత్తవలస పీహెచ్‌సీ పరిధిలో ప్రజలకు సుమారు 15 ఏళ్లుగా వైద్య సహాయకుడిగా సేవలందిస్తున్నారు. ప్రజలకు ఇంకా ఏదో చేయాలన్న తలంపుతో ఉన్న ఆయనకు కొద్దిరోజుల కిందట తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీలో 16 మంది గిరిజనులు జ్వరంతో మృతిచెందడం ఆవేదన కలిగించింది. ఆరోగ్యంపై అవగాహన లేక పోవడమే ఈ పరిస్థితికి కారణమని తలచి తమ వంతుగా ప్రజల్లో అవగాహనకు శ్రీకారం చుట్టారు. సైకిల్‌నే వాహనంగా చేసుకుని కొద్దిరోజులుగా ఊరూరా తిరుగుతూ ఆరోగ్యంపై ప్రచారం చేస్తున్న ఆయన పేరు జేవీ ప్రసాద్.



సైకిల్‌పై తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మార్పు కోసం సైకిల్ యాత్ర



మైక్‌లో మాట్లాడుతున్న ప్రసాద్

(కొత్తవలస రూరల్)

ప్రజల్లో నిరంతరం ఉండే ప్రసాద్ దాదాపు 15 ఏళ్లుగా కొత్తవలస పీహెచ్‌సీలో వైద్య సహాయకుడిగా ఉంటూ అందరి తలలో నాలుకగా మసలుతున్నాడు. వైద్యం కోసం ఎవరొచ్చినా ఆప్యాయంగా పలకరించి సేవలు చేస్తుంటాడు. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తుంటాడు. కార్పొరేట్ వైద్యం పొందలేని నిరుపేదలు పూర్తి అవగాహన లేక, ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో సదుపాయాలను సద్వినియోగం చేసుకోలేక మృత్యువాత పడుతున్న సంఘటనలు ప్రసాద్‌ను కదిలించాయి. ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో గిరిజన గ్రామమైన చాపరాయిగూడెంలో 16మంది అమాయక గిరిజనులు మృతిచెందడం తనలో ఆవేదన రగిలించింది. తాను పనిచేస్తున్న పరిధిలో నివశిస్తున్న కొద్దిమందిలోనైనా ప్రచారంతో చైతన్య పరచాలని సంకల్పించారు. వెంటనే సైకిల్ చేతపట్టి గ్రామాల్లో మైక్‌తో తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలు, పథకాలను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. 104 సంచార వైద్యం, 108 అత్యవసర సేవలు, 102 తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉపయోగం, ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జననీసురక్ష, కుటుంబ నియంత్రణ, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న అన్నామృతం, ఎన్‌టీఆర్ వైద్యసేవల ద్వారా పొందాల్సిన సేవలను గూర్చి దెందేరు, సంతపాలెం, గులివిందాడ, గనిశెట్టిపాలెం, రామచంద్రపురం, రాజపాత్రునిపాలెం, చీపురువలస గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రసాద్ సైకిల్‌యాత్రను విజయపథంలో కొనసాగిస్తున్నారు.

ఆలోచింపజేస్తున్న ప్రచారం

సైకిల్‌పై ప్రతీరోజూ సుమారు 20కిలోమీటర్ల పరిధిలో ఊరూరు తిరుగుతూ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం పలువురిని ఆలోచింపజేస్తోంది. సీజనల్‌వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యం, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం వంటి అంశాలపై క్షుణ్ణంగా ప్రసాద్ గ్రామీణులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు విరివిగా నాటాలంటూ ప్రతిజ్ఞచేయిస్తున్నారు. ఇంటి ఆవరణలోని మరుగుదొడ్లను వినియోగించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తపడాలంటూ సూచనలు చేస్తున్నారు. దీంతో ప్రజల్లో ఆరోగ్యంపై పూర్తి అవగాహనతో పాటూ పరిశుభ్రతకు కావాల్సిన సూత్రాలను తెలుసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది.

మార్పుకోసమే

ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలపై గ్రామాల్లో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి వారిలో మార్పును తీసుకురావాలన్న ఆశతోనే సైకిల్‌పై అవగాహన కల్పిస్తున్నాను. కొందరు అవగాహన లోపంతో ప్రయివేటు వైద్యం కోసం పరుగులు తీసి లక్షల్లో డబ్బును వృథా చేసుకుంటున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తున్నా...

- జేవి.ప్రసాద్, వైద్యసహాయకుడు, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పైడితల్లమ్మ దర్శనానికి వెళ్తున్న భక్తులు

తెరుచుకున్న దేవాలయాలు

(గరుగుబిల్లి, విజయనగరం)

చంద్ర గ్రహణం కారణంగా సోమవారం సాయంత్రం మూతపడిన దేవాలయాలు మంగళవారం తెరుచుకున్నాయి. గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి వెంకటేశ్వర, కోదండరామస్వామి ఆలయాల్లో మహా సంప్రోక్షణ పూజల అనంతరం స్వామి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించారు. విజయనగరం పైడితల్లమ్మ ఆలయం కూడా మంగళవారం ఉదయం తెరుచుకుంది.



తోటపల్లి వేంకటేశుడిని దర్శించుకుంటున్న భక్తులు

డ్రమ్ సీడర్‌తో బహుళ ప్రయోజనాలు



- **కూలీల ఖర్చు ఆదా...**
- **తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు**

(కొమరాడ)

డ్రమ్‌సీడర్‌తో విత్తుకోవడం ద్వారా వరి సాగులో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కూలీల ఖర్చు ఆదా అవుతుంది. సమయంతో పాటు పెట్టుబడి కూడా తగ్గుతుంది. వరి సాగుకు శ్రీకారం చుట్టిన నాటి నుంచి నారుమడి తయారీ, నాట్లు వేయడం, కలుపు తీత, ఎరువులు వేయడం, పురుగు మందుల పిచికారీ, వరికోత, వరి కుప్పలు వేయడం, నూర్చడం, గాలి పట్టడం, బస్తాల్లోకి ధాన్యం పట్టడం వంటి పనులన్నీ కూలీల చేతే చేయించాలి. దీంతో పెట్టుబడిలో మూడో వంతు కూలి చెల్లింపులకే పోతోంది. ఈ ఖర్చును కొంతవరకు తగ్గించుకోవడానికి డ్రమ్ సీడర్ వినియోగించుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అంతేకాక ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు నాట్లు సకాలంలో వేయలేకపోయారు. దీనివల్ల నారుమడులు ముదిరిపోయాయి. వర్షాలు కురిస్తే డ్రమ్ సీడర్ ద్వారా పొలంలో నేరుగా విత్తనాలు వేసుకోవచ్చు. ఒక్కసారి రైతులంతా దమ్ములు చేసి నాట్లు వేయాలనుకున్న డ్రమ్ సీడర్, రైతులకు ఎంతగానో దోహదపడుతుంది. ఇందుకు సంబంధించి వ్యవసాయాధికారిణి విజయభారతి తెలిపిన వివరాలిలా...

- డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలు వేసుకోవడానికి చౌడు నేలలు తప్ప మిగిలిన నేలలు అనుకూలం.
- ఏ రకం వరివిత్తనాలైనా ఈ పద్ధతిలో వేసుకోవచ్చు.
- ఎకరాకు 13-15 కిలోల వరి విత్తనం అవసరం.
- 15కిలోల విత్తనాలకు 15 గ్రాముల బావిస్టన్ పొడిని కలిపి 15 లీటర్ల నీటిలో 24 గంటలపాటు నాన బెట్టాలి.
- మరుసటి రోజు నీటిలో విత్తనాలు తీసి గోనె సంచిలో పోసి మూతి కట్టి మరో 24 గంటలు ఉంచాలి. తర్వాత విత్తనాలు మొలకలు వస్తాయి. ఆ రోజే పొలంలో డ్రమ్‌సీడర్ ద్వారా విత్తుకోవాలి.
- మొలకలు వచ్చినా విత్తనాలను డ్రమ్‌సీడర్‌తో లాగితే ఎనిమిది వరుసల్లో వరుసకు వరుసకు మధ్య 20 సెంటీమీటర్ల దూరంలో గింజలు పడతాయి. కుదుళ్ల మధ్య ఐదు సెంటిమీటర్ల దూరం ఉంటుంది. ఒక్కొక్క కుదురుకు 3-5 గింజలు పడతాయి. ఈ పద్ధతిలో ఎకరా విత్తడానికి రెండు గంటల సమయం పడుతుంది. ఇద్దరు కూలీలు సరిపోతారు. ఒకరు డ్రమ్‌సీడర్ లాగడానికి, మరొకరు డ్రమ్ సీడర్‌లోకి విత్తనాలు నింపడానికి, ఒక్క రోజులో నాలుగు ఎకరాల వరకు ఈ విధానం ద్వారా విత్తుకోవచ్చు.



- నేరుగా విత్తనం వేయడం వల్ల వరితోపాటు కలుపు కూడా మొలకెత్తుతుంది. విత్తిన 30-45 రోజుల వరకు కలుపు సమస్య లేకుండా చూసుకోవాలి. విత్తిన 3-5 రోజుల మధ్య ఎకరాకు ఆక్సాడం మార్టిన్ 35 గ్రాములు లేదా బ్యుటాక్లోర్ 500 మిల్లీలీటర్లు మందును 20 కిలోల పొడి ఇసుకలో కలిపి చల్లాలి. విత్తిన 20-25 రోజుల్లో కోనో వీడర్‌ను నడపాలి. దీనివల్ల కలుపు మొక్కలు భూమిలోకి తిరగబడిపోతాయి.
- విత్తనం వేసినప్పటి నుంచి పొట్ట దశ వరకు పొలంలో నీరు నిల్వ ఉంచకుండా కేవలం తడిగా ఉండేటట్టు చూసుకోవాలి. వేర్లు ఆరోగ్యవంతంగా పెరిగి మొక్కలు ఎక్కువగా పిలకలు వేస్తాయి. పైరు పొట్ట దశ నుంచి పంట కోసేందుకు నేలను బట్టి వారం, పది రోజుల ముందు వరకు పొలంలో రెండు సెంటీ మీటర్ల మేర నీరు ఉండేటట్టు చూసుకోవాలి.
- డ్రమ్ సీడర్‌తో విత్తనాలు వేసిన పొలంలో పంట వారం పది రోజుల ముందే కోతకు వస్తుంది. అంతేకాకుండా 30 శాతం వరకు పంట దిగుబడి పెరుగుతోంది.

జ్వరంతో విద్యార్థిని మృతి

మెంటాడ: మండలంలో లోతుగెడ్డ గ్రామానికి చెందిన అగతాన నీలిమ (11) జ్వరంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నీలిమ నెల్లిమర్ల సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 6వ తరగతి చదువుతుంది. పది రోజుల క్రితం జ్వరం వచ్చింది. హాస్టల్ సిబ్బంది జ్వరానికి మందులు వాడారు. ఈనెల 4న నీలిమ పుట్టిన రోజు కావడంతో తల్లి సాయమ్మ కేక్ తీసుకుని హాస్టల్‌కు వెళ్ళింది. కేక్ ఇవ్వడానికి హాస్టల్‌లోనికి వెళుతుండగా సిబ్బంది ఆమెను ఆపి కేక్ నీలిమకు అందజేస్తామని మీరు వెళ్ళి పోవచ్చని చెప్పారు. దీంతో తల్లి సాయమ్మ ఇంతదూరం వచ్చి కూతురును చూడకుండా వెళ్ళనని సాయంత్రం వరకు వేచి ఉంది. సాయంత్రం కుమార్తెను కలిసిన తరువాత కుమార్తె పరిస్థితిని చూసి ఇంటికి తీసుకువచ్చింది. 7న గజపతినగరం సీహెచ్‌సీకి నీలిమను తీసుకు వెళ్ళింది. అక్కడ వైద్యులు పరీక్షించిన తరువాత అదేరోజు విజయనగరం ఎంఆర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున నీలిమ మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు శ్రీను, సాయమ్మ రోదిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. కాగా నీలిమ మొదటి నుంచి జన్యుపరమైన లోపం కారణంగా రక్తహీనత సంబంధిత వ్యాధితో బాధపడు తుందని మెంటాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, వసతిగృహ సంక్షేమాధికారి తెలిపారు.



మృతిచెందిన నీలిమ

పనులు ముగించుకుని వస్తూ.. అనంతలోకాలకు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పోలిపల్లి(భోగాపురం): మండలం పోలిపల్లి సమీప జాతీయరహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన దువ్వవరపుశేఖర్(22) గత కొంతకాలంగా తన కుటుంబ సభ్యులతో విశాఖపట్నంలో గృహ నిర్మాణాలు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. అయితే పనులు నిమిత్తం విశాఖపట్నం నుంచి ఆమదాలవలస స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్లి అక్కడ పనులు ముగించుకుని తిరిగి విశాఖకు బయలుదేరాడు. అయితే మార్గమధ్యలో పోలిపల్లి గ్రామీ సమీప జాతీయరహ దారిపైకి వచ్చేసరికి ప్రమాదవశాత్తు కల్వర్డును బైక్ ఢీకొనడంతో శేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకొన్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. ఎస్.ఐ. యు.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

● రూ. 29,340 స్వాధీనం

విజయనగరం క్రైం : విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోరుకొండ గ్రామం శివారులో, జేఎన్‌టీయూ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై మంగళవారం సాయంత్రం ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో కోరుకొండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.25,500, జేఎన్‌టీయూ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ 3,840 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ రూరల్ పరిధిలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే 9440904732 నెంబరుకు సమాచారం అందించాలని అన్నారు. అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు.

డ్రైవర్ సస్పెన్షన్ అన్యాయం



ధర్నా చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

శృంగవరపుకోట : ఎస్.కోట డిపోకు చెందిన డ్రైవర్ ఎం.బి.రాజు సస్పెన్షన్ ఆన్యాయమని ఎంప్లాయీస్ యూనియన్ ఎస్.కోట అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు, కార్యదర్శి బి.ఆర్.నాయుడు తెలిపారు. డ్రైవర్ సస్పెన్షన్‌ను నిరసిస్తూ వందమంది కార్మికులతో మంగళవారం ఎస్.కోట ఆర్టీసీ డిపో వద్ద దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మంగళవారం ఉదయం ఎస్.కోట నుంచి ధర్మవరం మీదుగా విజయనగరం వెళ్తున్న బస్సులో 90మంది ప్రయాణికులు వున్నారన్నారు. అయితే విజయనగరం కేంద్ర ఆసుపత్రి మలుపు వద్ద డ్రైవర్ బస్సును తిప్పుతున్నప్పుడు ఒక ప్రయాణికురాలు అప్రమత్తంగా లేకపోవడంతో పడిపోయిందని దీనికి డ్రైవర్‌ను బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఘటనపై డీఎం బస్సు డ్రైవర్‌ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. వెంటనే డ్రైవర్ సస్పెన్షన్‌ను తొలగించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను గొంతుకోసి చంపిన మావోలు

● అవినీతికి పాల్పడినందుకే చంపామని లేఖ

● వాహనాలు కాల్చివేత



సర్పంచ్ మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య, బంధువులు

సాలూరు రూరల్: ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా నందపూర్ సమితిలో హతిబరి గ్రామపంచాయతీ సర్పంచ్ జగన్నాథ ఖోరను మంగళవారం తెల్లవారు జామున మావోయిస్టులు గొంతు కోసి చంపారు. ఈ సందర్భంగా వారు రెండు లేఖలను విడిచిపెట్టారు. ఒకటి గనుల తవ్వకానికి అడ్డుకోవడానికి పిలుపు, రెండో దానిలో సర్పంచ్‌ను హత్య చేయడానికి కారణాలను వివరించారు. వివరాలిలా ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత దాదాపు 60 మంది మావోయిస్టులు హతిబరి గ్రామానికి వచ్చారు. సర్పంచ్ ఇంటికెళ్లి ఇంటిలో నిద్రిస్తున్న ఆయన్ను గ్రామం బయటకు తీసుకెళ్లారు. అనంతరం ఆయన్ను హత్య చేసి మృతదేహం సమీపంలో లేఖలు విడిపెట్టారు. సర్పంచ్‌గా మూడుసార్లు అక్రమాలు చేసి, డబ్బులు పంపిణీ చేసి జగన్నాథ్ ఖోరా గెలిచారన్నారు. అనంతరం భారీగా అవినీతికి పాల్పడుతున్నారని కాంట్రాక్ట్ పనులను పైకం ఇచ్చిన వారికే ఇస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాక పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నారన్నారు. ప్రజలపై దౌర్జన్యాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అతని అరాచకాలపై ప్రజలను విచారించగా అంతా చంపేయాలని తీర్పునిచ్చారని, అందుకు హతమార్చినట్లు లేఖలో పేర్కొన్నారు. మరో లేఖలో గనుల తవ్వకాన్ని అడ్డుకోవడానికి ప్రజలంతా తమతో కలసి ఉద్యమ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కాగా సర్పంచ్‌ను చంపిన అనంతరం అక్కడు న్న సర్పంచ్‌కు సంబంధించిన కారు, ట్రాక్టర్, జీపు, ద్విచక్ర వాహనాలను కాల్చి వేశారు.



మావోలు దగ్ధం చేసిన వాహనాలు

మహిళా కండక్టర్‌పై దాడి

గరివిడి: మహిళా కండక్టర్‌పై మతి స్థిమితం లేని ప్రయాణికుడు దాడి చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. చీపురుపల్లి జేబీఆర్ కళాశాల సమీపంలో అంగవైకల్యం గల ఒక ప్రయాణికుడు రాజాం నుంచి విజయనగరం వెళుతున్న ఆర్టీసీ బస్‌ను ఆపాడు. బస్ ఎక్కిన ఆ వ్యక్తిని మహిళా కండక్టర్ ఎంతవరకు వెళతారని అడుగగా ఆ వ్యక్తి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. డ్రైవర్ గరివిడిలో పోలీస్ స్టేషన్‌లో బస్‌ను నిలిపివేసి దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. మతిస్థిమితం లేని వ్యక్తి కావడంతో కేసు పెట్టలేదని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. ప్రయాణికుడు జి.సిగడాం మండలానికి చెందిన ఆయనపేరు రాజు అని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

మొరకముడిదాం : మండలంలోని మొరకముడిదాం గ్రామానికి చెందిన మోసరి పైడయ్య (55) మంగళవారం పురుగు మందు తాగి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఉత్తరావల్లి గ్రామానికి చెందిన ఎం.పైడయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య పరిస్థితి తీవ్ర ఇబ్బందికరంగా మారడంతో విరక్తి చెంది పురుగులు మందు తాగాడు. దీనిని గమనించిన కుటుంబీకులు హుటాహుటిన బాడంగి సీహెచ్‌సీకి తరలించగా చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో విజయనగరం ఎంఆర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రికి వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయనగరం ఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని బుదరాయవలస ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

సాలూరు మాజీ ఎంపీపీ మృతి

సాలూరు రూరల్: మండల మాజీ ఎంపీపీ అంబటి విన్సెంట్ (85) మంగళవారం మెట్టవలసలో తన స్వగృహంలో మృతి చెందారు. గత కొంతకాలంగా తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నారు. ఆయన తొలుత ఉపాధ్యాయునిగా పనిచేశారు. గిరిజన హక్కుల కోసం తుది శ్వాస వరకు పోరాడారు. ఆయన మరణవార్త తెలియడంతో సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొరతో సహా పింఛన్‌దారుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సువ్వాడ రమణ, తోణాం సర్పంచ్ మువ్వల ఆదియ్య, దండి శ్రీనివాసరావు, బోయిన ప్రసాద్ తదితరులు మెట్టవలసకు తరలి వచ్చి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ అంబటి విన్సెంట్ మరో మన్యం వీరుడని సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర అన్నారు. ఆయన మృతి గిరిజనులకు తీరని లోటన్నారు.



మాజీ ఎంపీపీ విన్సెంట్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజన్నదొర

గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ

కొత్తవలస: కొత్తవలస ప్రియదర్శిని గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సివిల్ సప్లైస్ డీటీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బహిరంగ విచారణ జరిగింది. మండల సర్వసభ్య సమావేశంలో గ్యాస్ ఏజెన్సీ యజమాని అక్రమాలకు పాల్పడుతున్నాడని, ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకంటే అదనంగా గ్యాస్ కనెక్షన్‌ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు సభ్యులు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై విచారణ చేయాలని తహసీల్దార్ కె.శ్రీని వాసరావు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం నిర్వహిం చిన విచారణకు పెద్దగా బాధితులు ఎవరూ హాజరు కాలేదు. కేవలం ఆరుగురు మాత్రమే వచ్చి స్టేట్‌మెంట్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. వీరిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం నివేదికను తయారు చేసి పంపిస్తామని సీఎస్ డీటీ తెలిపారు.

● **గ్రామస్థాయిలో విచారణ చేయండి**

తహసీల్దార్ నిర్వహించిన బహిరంగ విచారణ సరైనది కాదని గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై ఫిర్యాదు చేసిన కొత్తవలస ఎంపీటీసీ మేలాస్త్రి అప్పారావు అన్నారు. ఏ గ్రామం నుంచి ఫిర్యాదులు వచ్చాయో ఆ గ్రామంలో విచారణ చేయాలి తప్ప మండల పరిషత్ కార్యాలయంలో విచారణకు రమ్మంటే ఎవరు వస్తారని ఆయన ప్రశ్నించారు. ఒక్కరోజు పనికి వెళ్లక పోతే 300 రూపాయలు కూలీని నష్టపోతారని, గ్రామస్థాయి లోనే విచారణ చేయాలని కోరారు.

ఆలయాల సంప్రోక్షణ

పార్వతీపురం టౌన్: పట్టణంలోని ఆలయాలను అర్చకులు సంప్రోక్షణ చేశారు. సోమవారం రాత్రి 10.50 నిమిషాల నుంచి 1.20 గంటల వరకు చంద్ర గ్రహణంతో పట్టణంలోని ఆలయాలను మూసివేశారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆయా ఆలయాల అర్చకులు వేదమంత్రాల మధ్య ఆలయాలను నీటితో కడిగి, పసుపు, చందన, క్షీరాలతో విగ్రహాలకు శుద్ధి చేశారు. దేవతా విగ్రహాలకు సంప్రోక్షణం చేసి పూజలు ప్రారంభించారు.


సంప్రోక్షణ చేస్తున్న అర్చకులు

'మున్సి' పాలకవర్గంలో లుకలుకలు

చైర్‌పర్సన్ వర్సెస్ అధికార పార్టీ కౌన్సిలర్లు

పార్వతీపురం మున్సిపాలిటీలో అధికార పార్టీ రాజకీయాలు రసకందాయంగా మారాయి. కొంతకాలంగా చైర్‌పర్సన్ తీరుకు నిరసనగా కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లు ఎడమొగం పెడమొగంగా ఉంటున్నట్టు పట్టణంలో హాట్ టాపిక్. అయితే ఈ విషయం కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లు కొట్టి పారేయలేదు. సరికదా వాస్తవమేనని విలేఖరుల సమావేశంలో చెప్పడం కొసమెరుపు..


మున్సిపల్ కార్యాలయం బయట కూర్చున్న అధికార పార్టీ కౌన్సిల్ సభ్యులు

(పార్వతీపురం టౌన్)

మూడు సంవత్సరాలగా అధికార పార్టీకి చెందిన కొంతమంది మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఒక్కసారిగా చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవికి దూరంగా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉండడంపై పట్టణంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారుతుంది. నిన్న, మొన్నటి వరకు చైర్‌పర్సన్ వెన్నంటే ఉన్న బార్నాల సీతారాంతో పాటు మరికొంత మంది కౌన్సిలర్లు కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు రావడం లేదు. అలాగే మున్సిపల్ కార్యాలయం బయటే అధికార పార్టీ పాలకవర్గ సభ్యులు సమావేశాలు పెడుతున్నారు. దీనికి కారణాలేమిటనేది బేతాళ ప్రశ్నగా మిగులుతుంది.

అజెండాలోని అంశాలా...!

మున్సిపల్ కార్యాలయంలో గత నెల 25వ తేదీ సాధారణ సమావేశంలో చర్చించిన అజెండాలోని కొన్ని అంశాలపై ప్రతిపక్ష వైసీపీ పాలకవర్గ సభ్యుల కంటే అధికార పార్టీ సభ్యులే బహిరంగంగానే విమర్శించారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాల అధికారుల తీరుపై నిలదీశారు. బెలగాం గెడ్డవీధి నుంచి రాయగడ రహదారి వరకు ప్రధాన రహదారిలో డివైడర్ల ఎత్తు, మొక్కలు నాటడానికి సాధారణ నిధులు రూ. 1.40 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ఇంజనీరింగ్ అధికారులు ప్రకటించారు. దీనికి మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, మరికొంతమంది కౌన్సిలర్లు బహిరంగంగా కాకపోయినా అంతర్గతంగా వ్యతిరేకించారు. పాలకవర్గ సభ్యుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా సాధారణ నిధులు కేటాయించడం ఏమిటని కొంతమంది సీనియర్ పాలకవర్గ సభ్యులు ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. ఇక్కడి నుంచే చైర్‌పర్సన్, అధికార పార్టీ పాలకవర్గ సభ్యుల మధ్య విభేదాలు తలెత్తినట్టు సమాచారం. కొన్ని నెలలగా చైర్‌పర్సన్ శ్రీదేవి ఒకరిద్దరు కౌన్సిలర్లు, నాయకులను వెంటబెట్టుకొని పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లడం అధికార పార్టీ సభ్యులకు మింగుడు పడడం లేదు.

హ్యాపీ సండే ఆహ్వానంలోనూ అవమానమే

హ్యాపీ సండే కార్యక్రమానికి కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు కనీసం ఆహ్వాన పత్రం పంపించకుండా, కార్యాలయంలోని ఓ దిగువ స్థాయి సిబ్బందితో ఫోన్ ద్వారా ఆహ్వానించడంపై అధికార పార్టీ పాలకవర్గ సభ్యులు ఆగ్రహంగా ఉన్నారు. కౌన్సిల్ సభ్యులను అవమానిస్తున్న అధికారులను కనీసం చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రశ్నించకపోవడం విచారకరమని పాలకవర్గ సభ్యులు నిట్టూర్పు విడిచారు. మేమంతా ఎన్నుకుంటేనే ద్వారపురెడ్డి శ్రీదేవి చైర్‌పర్సన్ అయ్యారు. లేకపోతే అవుతారా అని వారు ప్రశ్నిస్తున్నారు.

పాలకవర్గ సభ్యుల్లో అసంతృప్తి

పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మమ్మల్ని పక్కన పెట్టడం బాధాకరమని సీనియర్, జూనియర్ పాలకవర్గ సభ్యులు విలేఖరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు దక్కాల్సిన గౌరవం దక్కకపోవడం వల్లే మా వైఖరిలో మార్పు వచ్చిందని టీడీపీ సీనియర్ నాయకుడు ఒకరన్నారు.

ఇదిలా ఉండగా సోమవారం పట్టణంలోని సంకవీధిలోని సంస్కృత ఉన్నత పాఠశాల ఆవరణలో సంస్కృతం భాషా దినోత్సవానికి వైస్‌చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ హాజరైనప్పటికీ ఎమ్మెల్యే చిరంజీవులు, చైర్‌పర్సన్ శ్రీదేవిలతో సభ వేదికపై ఉండేందుకు కొంత ఇబ్బంది పడడం పలువురు దృష్టి పడింది. చైర్‌పర్సన్ శ్రీదేవిపై, అధికార పార్టీ పాలకసభ్యుల ఎడమొగం పెడమొగంపై పట్టణంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

ఆటా పాటల్లో విద్యార్థులు

పార్వతీపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్న వివిధ క్రీడలతో విద్యా సంస్థలు సందడిగా ఉన్నాయి. మంగళవారం బెలగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, వాలీబాల్, కోకో, కబడ్డీ, షటిల్, తదితర క్రీడా పోటీల్లో నువ్వానేనా అన్నట్టుగా పోటీ పడ్డారు. అలాగే అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్‌జంప్, హైజంప్, తదితర వ్యక్తిగత క్రీడాపోటీల్లో విద్యార్థులు పాల్గొని సత్తాచాటారు. ఓవైపు చిరుజల్లు పడుతూ ఉంటే విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.


వాలీబాల్ ఆటలో తలపడుతున్న విద్యార్థులు

పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేయండి

● ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం: నియోజకవర్గంలో పార్టీ పటిష్టతే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, బొబ్బిలి మున్సిపల్ మాజీ చైర్మన్ బేబీనాయన కోరారు. మంగళవారం సాయంత్రం టీడీపీ కార్యాలయంలో పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాలు, పార్వతీపురం పట్టణ టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ వచ్చేఎన్నికల్లో భారీ మెజారిటీ పార్టీ సాధించే విధంగా కృషి చేయవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న నాయకులు

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించరా?

పార్వతీపురం టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయిల మొత్తాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీరామ్మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో జనవరి నెల నుంచి 34 మండలాల్లో రూ. 41.77 కోట్లు బకాయిలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఆందోళనలతో పాటు ఆర్డీవో, జిల్లా కలెక్టర్, ఉపాధి పీడీ, మంత్రులకు వినతులు అందించామన్నారు. అయినా ఒక్క ప్రజా ప్రతినిధి కూడా స్పందించలేదన్నారు. వ్యవసాయ పనులు లేక వేతనదారులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఉపాధి వేతనదారులకు 15 రోజులు మించకుండా చెల్లించాల్సి ఉందన్నారు. కానీ 7 నెలలు దాటుతున్నా డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి కూలీ డబ్బులు ఎగనామం పెట్టడం సరికాదన్నారు. డబ్బులు చెల్లించకపోతే భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఎట్టకేలకు కురిసింది వాన

పార్వతీపురం టౌన్: గత మూడు రోజులగా ఊరిస్తున్న వర్షం మంగళవారం పట్టణ ప్రజలకు కనికరించింది. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఒక మోస్తరు వర్షం కురిసింది. వేసవిని తలపించే విధంగా ఆగస్టులో ఎండలు తీవ్రతంగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆగస్టులో భారీ వర్షాలు కురవాల్సి ఉన్నప్పటికీ ఒక మోస్తరు వర్షాలు కురుస్తుండటంతో ఒకవైపు రైతులు, మరోవైపు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో వర్షాలు ముఖం చాటేస్తుండటంతో బావులు, బోరుల్లో నీరు రావడం లేదు. దీంతో పట్టణంలోని ప్రజలు తాగునీటి కుళాయిల సరఫరాపైనే ఆధారపడుతున్నారు.


పార్వతీపురం పట్టణంలో కురుస్తున్న వర్షం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుక్ చేసుకున్న కురుపాం మండలం, గరుగుబిల్లి మండలం, పార్వతీపురం మండలం గోపాలపురం పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయడ లచిన వారు 9666023456 నెంబర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

ఒక్క టీకాతో రెండు రోగాలకు చెక్

పార్వతీపురం టౌన్: ఒక్క టీకాతో తట్టు, పొంగువ్యాధులకు చెక్ చెప్పవచ్చని 19వ వార్డు కౌన్సిలర్ మంచిపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆ వార్డులోపిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లల వరకు తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేస్తున్నట్టు చెప్పారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ --------	ఫిదా
పద్మశ్రీ ----------------------	నక్షత్రం
సౌందర్య ------------	గౌతమ్‌నంద

చైనా వస్తువులను సాగనంపుదాం


కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పార్వతీపురం టౌన్: భారతదేశంలో అమ్ముతున్న చైనా వస్తువులను వ్యతిరేకించాలని విజయనగరం, శ్రీకాకుళం జిల్లా బీజేపీ ప్రచార నాయకులు సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని కంగిటివీధి డేనియల్ జిమ్ యువకులకు చైనా వస్తువుల కొనుగోలుతో మన దేశానికి కలిగే నష్టాన్ని వివరించారు. చైనాతో మన దేశానికి వాణిజ్య పరంగా 44 శాతం లోటు కనబడు తుందన్నారు. ఇప్పటికే మన ప్రభుత్వం చైనా టపాకాయలు, విగ్రహాలు, బొమ్మల అమ్మకాలను నిషేధించిందన్నారు. కానీ మనం పిన్ టుపెన్ వరకు దిగుమతి చేసుకోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో డేనియల్ మజిల్ జిమ్ నిర్వాహకుడు కోల శ్రీకాంత్, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ డీలర్ పి.సాయికిరణ్, డాక్టర్ ప్రతాప్, పార్వతీపురం క్లబ్ సభ్యులు బోటు రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పార్వతీపురం: ప్రజల సంక్షేమమే లక్ష్యమని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం బందలుప్పి, జమదాల గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు ఐటీడీఏ ద్వారా మంజూరైన నిధులతో చేపడుతున్న రహదారి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి పక్కా రహదారి ఉండాలన్న లక్ష్యంతో రహదారులు నిర్మిస్తున్నట్టు చెప్పారు. తాగునీరు, సాగునీరు సమస్యలను పరిష్కరిస్తూ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఇదిలాఉండగా పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పింఛన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. జమదాల గ్రామంలో ఇటీవల జ్వరంతో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, రెడ్డి శ్రీకుమార్ పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చిరంజీవులు

వాలీబాల్ క్రీడాకారుడికి అభినందన

పార్వతీపురం: రాష్ట్రస్థాయిలో నెల్లూరులో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన మినీ బాలుర వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన ఎ.హేమంత్‌ను ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అభినందించారు. మంగళవారం పీవో కార్యాలయంలో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం ఐటీడీఏ ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ నారాయణుడు, ఏటీడబ్ల్యూవో మారుతీభాయి, పీఈటీ ఎం.వాసుదేవరావునాయుడు పాల్గొన్నారు.


హేమంత్‌ను అభినందిస్తున్న పీవో

ఉత్సాహంగా ముందుకు నడవండి

అధికారులకు ఐటీడీఏ పీవో ఆదేశం

పార్వతీపురం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చెయ్యాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఏ అధికారికి ఏ బాధ్యత అప్పగించింది స్పష్టంగా చెప్పారు. ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా గిరిజనుల మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజాప్రతినిధులు, గిరిజనులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పీవో ఆదేశించారు. ఈ సందర్భంగా భోజనం, తాగునీటి సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కుమార్, ఏపీవో ప్రభాకరరావు, డీడీ నారాయణుడు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, సీఐ రాంబాబు, వెలుగు ఏపీడీ సావిత్రి పాల్గొన్నారు.


ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఐటీడీఏ పీవో లక్ష్మీశ

ఏర్పాట్లు పరిశీలించిన పీవో లక్ష్మీశ

ఆదివాసీ దినోత్సవం ఏర్పాట్లుపై పీవో డాక్టర్ లక్ష్మీశ పర్యవేక్షించారు. స్థానిక సురేష్ పాఠశాల ప్రాంతంలో సాయి సౌద ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, తదితర అంశాలపై కొన్ని సూచనలను చేశారు.

ఈ కార్యక్రమం విజ యవంతంగా నిర్వహిం చవలసిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పీవో స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని హితవు పలికారు.

అడవి తల్లి విగ్రహానికి వందనం

అడవి తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. గిరిజనాభ్యుదయ సంఘం నాయకులు ఆరిక సింహాచలం ఆహ్వానం మేరకు పీవో డాక్టర్ లక్ష్మీశ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు థింసా నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనాభ్యుదయ సంఘం నాయకు, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.


అడవి తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న పీవో లక్ష్మీశ

ఆదివాసీ దినోత్సవం వైసీపీ బహిష్కరణ

కురుపాం: ప్రభుత్వం ఐటీడీఏ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వైసీపీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, రాజన్నదొరలు బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం గిరిజనాభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, ఇటీవల స్వయంగా ముఖ్యమంత్రి గిరిజనుల జీవన విధానం, మానసిక స్థితిగతులపై చిన్న చూపుతోమాట్లాడటం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని గిరిజన ప్రజాప్రతినిధులుగా ఆదివాసీ దినోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్భాటం కోసం చేసే ఇటువంటి దినోత్సవాలు గిరిజనులకు తెసని అన్నారు. గిరిజనులపై ఏమాత్రం అభిమానం ఉన్నా ముఖ్యమంత్రి గిరిజన ప్రాంతాల్లో ఎత్తివేసిన పాఠశాలలు తెరవాలని హితవుపలికారు. గిరిజనులపై ముఖ్యమంత్రికి ఏమాత్రం ఆదరణ లేదని ఆమె అన్నారు.

శిథిల స్థితిలో జడ్పీ పాఠశాల

● కలెక్టర్ దృష్టికి : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం: అత్యంత దయనీయ స్థితిలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మంగళవారం పాఠశాలను సందర్శించి దుర్భరంగా శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటశాలలను పరిశీలించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని పాఠశాల నిరాధారణకు గురికావడం దురదృష్టకరమన్నారు. గత్యంతరం లేని స్థితిలో శిథిల రేకుల షెడ్డుల్లోనే తరగతులు నిర్వహిస్తున్న విషయం బాధ కలిగించిందన్నారు. పాఠశాల దుస్థితి కలెక్టర్ వివేక్‌యాదవ్ దృష్టికి తీసుకుని వెళ్లి శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్ఎంసీ చైర్మన్ గతంలో కలెక్టర్, పీవోఎస్ఎస్ఏ, శాసనమండలి సభ్యులు, జడ్పీ చైర్‌పర్సన్‌ల దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇటీవల మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు దృష్టికి కూడా పాఠశాల సమస్య వెళ్లినట్టు తెలిపారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సహకారం అందుతుందని, కానీ ప్రభుత్వం మాత్రం చలించడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టి పద్మావతి, వైసీపీ నాయకులు పరీక్షిత్‌రాజు, శెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


శిథిలమైన తరగతి గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

ప్రభుత్వ నిబంధనలు అమలయ్యేనా..!

పార్వతీపురం: ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం గాడి తప్పుతోంది. ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఇసుక విదానం అమలుపై ప్రత్యేక దృష్టి అధికారులతో కమిటీలను నియమించింది. పార్వతీపురం, విజయనగరం డివిజన్‌ల పరిధిలో 45 రీచ్‌లను గుర్తించింది. ఆయా రీచ్‌ల నుంచి నిబంధనల ప్రకారం ఇసుకను తరలించాలని, దీనిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలను జారీ చేసింది. అయినప్పటికీ కొంతమంది కాసుల సంపాదనే లక్ష్యంగా ఇసుకను రీచ్‌ల నుంచి తరలించి అక్రమంగా నిల్వ చేసుకుని వినియోగదారులకు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిర్మాణాలకు కూడా ట్రాక్టర్ యజమానులు ఇసుకను అధిక ధరలకు గుత్తేదారులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఆర్డీవో సుదర్శనదొర రామభద్రపురం మండలంలో అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇసుకను గృహ నిర్మాణ లబ్ధిదారులకు అక్కడ నుంచి అందించే విధంగా చర్యలు తీసుకున్నారు.

రేపు రుణాలకు ఎంపిక

కురుపాం: స్వయం ఉపాధి రుణాలకు సంబంధించి గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్టు ఎంపీడీవో జి.పైడితల్లి తెలిపారు. మంగళవారం ఆమె విలేఖరుతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్, ఐటీడీఏ, బీసీ కార్పొరేషన్‌లలో దరఖాస్తులు చేసుకున్న వారు ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలతో గురువారం ఉదయం 9 గంటల నుంచి ఎంపికకు తప్పక పట్టుకొని హాజరు కావాలని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

నేడు రుణమేళా

బలిజిపేట: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలకు బుధవారం, గురువారాల్లో రుణమేళ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పి.శ్రీరామ్మూర్తి తెలిపారు. కాపు కార్యాచరణ ప్రణాళిక కింద మండలంలో 20 యూనిట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందులో రూ. 40 లక్షలు రుణం కాగా, రూ. 20 లక్షలు సబ్సిడీ, రూ. 20 లక్షలు బ్యాంకు ద్వారా రుణ సాయం అందించనున్నట్టు తెలిపారు. బీసీ కార్యాచరణ ప్రణాళిక , బీసీ అభ్యుదయ యోజన పథకం కింద 169 యూనిట్లు మంజూరు అయ్యాయి. రూ. 3.38 కోట్లు రుణం కాగా ఇందులో 50 శాతం రాయితీ కింద రూ. 1.69 కోట్లు, బ్యాంకు రుణం రూ. 1.69 కోట్లు ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ట్రైకార్ కార్యాచరణ ప్రణాళిక కింద 4 యూనిట్లు మంజూరు అయ్యాయని ఈ మొత్తం రూ. 4.27 లక్షలు అని తెలిపారు. ఎస్సీ రుణ ప్రణాళిక కింద 63 యూనిట్లు మంజూరు అయ్యాయని ఇందులో సబ్సిడీ రూ. 54.57 లక్షలు, రూ. 76.70 లక్షలు బ్యాంకు రుణమన్నారు. బీసీ వారికి బుధవారం ఎస్సీ, ఎస్టీ వారికి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రుణమేళకు హాజరు కావాలన్నారు. కులధ్రువీకరణ పత్రం, రేషన్, ఆధార్‌కార్డు, ఆన్‌లైన్ దరఖాస్తులతో హాజరు కావాలని తెలిపారు.

అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే చర్యలు

● ఆర్డీవో సుదర్శనదొర హెచ్చరిక

పార్వతీపురం: ఇసుక అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో బి.సుదర్శనదొర చెప్పారు. మంగళవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కలెక్టర్ వివేక్‌యాదవ్ చైర్మన్‌గా జిల్లాస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గ్రామస్థాయిలో వీఆర్‌వో, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఏ, మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎల్‌పీవో, ఏడీ మైన్స్ ప్రతినిధి, డీఎస్పీ ఆధ్వర్యంలో ఇసుక విధానం అమలుపై కమిటీలను వేసినట్టు చెప్పారు. ఐదు కిలోమీటర్లలోపు ఇసుక రీచ్‌ల నుంచి తరలించేందుకు ట్రాక్టర్‌కు రూ. 840 ప్రజలు చెల్లించాలని సూచించారు. 10 కిలో మీటర్లకు రూ. 1050 ట్రాక్టర్‌కు చెల్లించాలన్నారు. 10 కిలో మీటర్లు దాటిన తరువాత ప్రతీ కిలో మీటరుకు రూ. 38 అదనంగా ట్రాక్టర్‌కు చెల్లించాలని చెప్పారు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు ప్రజల నుంచి అధికంగా వసూలు చేస్తున్నట్టు దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది రీచ్‌ల నుంచి ఇసుకను తరలిస్తూ అక్రమంగా నిల్వ చేస్తూ వినియోగదారుల నుంచి అధిక సొమ్మును వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు.

పార్వతీపురం డివిజన్ పరిధిలో కొమరాడ మండలంలో 10, బలిజిపేట మండలంలో 2, సీతానగరం మండలంలో 2, రామభద్రపురం మండలంలో 2, జియ్యమ్మవలస మండలంలో 1, సాలూరు మండలంలో 5, గరుగుబిల్లిలో 3, తెర్లాంలో 2 ఇసుక రీచ్‌లను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినట్టు చెప్పారు. ఆయా రీచ్‌ల నుంచిమాత్రమే ఇసుకను తీసుకుని వెళ్లాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇసుకను వినియోగించుకోవాలని కోరారు.

వరుస నాట్లతో అధిక దిగుబడి

సీతానగరం: వరి సాగులో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరుసగా వరి నాట్లు వేయడంతో పిలకలు ఎక్కువగా వస్తాయన్నారు. గాలి వెలుతురు తగిలి పంట దిగు బడి పెరుగుతుందన్నారు. నాట్లు వేసిన తరువాత కాలి బాటలు వేసుకోవాలన్నారు. ద్రవ రూప జీవన ఎరువులను పశువుల గెత్తం లేదా రసాయన ఎరువులతో కలిపి జల్లుకోవచ్చన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద పొలం గట్లపై నాటేందుకు రైతుకు ఉచితంగా కంది మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.


వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

ఒడిశా

ఆలయాల సంప్రోక్షణ

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోని జగన్నాథ తదితర ఆలయాలు మంగళవారం వేకువజామున సంప్రోక్షణచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చంద్రగ్రహణం పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం నుంచి ఆలయాలను మూసివేశారు. సోమవారం రాత్రి 10.40 గంటల నుంచి 12.40 గంట వరకూ గ్రహణం సంభవించింది. పొడుగు, పాతవెంకటేశ్వరాలయం, రామమందిరం, శివాలయాలు సంప్రోక్షణ అనంతరం పూజలు నిర్వహించారు.

సంఘ సేవకురాలి మృతికి సంతాపం

పర్లాకిమిడి:ప్రముఖ సంఘ సేవకురాలు వైశ్యరాజు అన్నపూర్ణమ్మ (86) మంగళవారం మృతిచెందారు. ఆమె రోటరీ మహిళా విభాగం సేవకురాలు గతంలో సేవలందించారు.ఆమె పెద్దకుమారుడు వీఎస్ఎన్.రాజు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా,రెండోకుమారుడులోకనాథరాజు జిల్లా అదనపు వైద్యాధికారిగా ఉన్నారు. ఆమె మృతిపై పలువురు సంతాపం తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పర్లాకిమిడి:పర్లాకిమిడి రాజవీధిలో గల మూడురోడ్ల జంక్షన్ నుంచి డోలో చెరువు వరకూ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ అధికారులు మంగళవారం భూమి పూజ చేశారు. కాంగ్రెస్ నాయకుడు రామస్వామి, బీజేడీ నాయకుడు కృష్ణపనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పూర్తయితే డోలో చెరువు నుంచి రాజవీధి వైపు వెళ్లే వాహనచోదకుల అవస్థలు తీరనున్నాయి.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న, గ్యాస్ బిమ్మలతో ధర్నాచేస్తున్న బీజేడీ నాయకులు

వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై నిరసన

కలెక్టరేట్ వద్ద బీజేడీ నిరసన

పర్లాకిమిడి:కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయాలని నిర్ణయించడం సరికాదని బీజేడీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం పర్లాకిమిడిలోని కలెక్టరేట్ వద్ద బీజేడీ మహిళా నాయకులు కేంద్రంలో మోడి ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసేందుకుచేసిన ప్రకటనకు నిరసనగా ధర్నా నిర్వహించారు. తొలుత పర్లాకిమిడి పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన ఎమ్మెల్యే బసంతిమల్లిక్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజల నెత్తిన భారం మోపిందని ఆరోపించారు. వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి సిలిండర్‌పై ప్రతినెలా రూ.నాలుగు పెంచేందుకు తీసుకున్న నిర్ణయంతో సామాన్యులకు భారమవుతుందని తెలిపారు. ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం జిల్లా అధికారులకు బీజేడీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్ , నాయకులు కృష్ణ, జమేదార్‌పట్నాయక్, బబులపట్నాయక్,బప్పి, గుసాని సమితి అధ్యక్షురాలు చాపర తారకేశ్వరి, సమితులకు చెందిన అధ్యక్షులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించండి

పర్లాకిమిడి: గ్రామానికి ఆనుకొని ప్రభుత్వం రోడ్డుపక్కనే ఏర్పాటుచేసిన మద్యం దుకాణం తొలగించాలని కొరసండ గ్రామస్థులు కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. దుకాణం ఏర్పాటు చేయడం వల్ల మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. మద్యం దుకాణం తొలగించాలని సర్పంచ్ మోహనరావు ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.



కలెక్టరేట్‌లో ధర్నాచేస్తున్న కొరసండ గ్రామస్థులు

అల్లాడలో కలెక్టర్ వినతులు స్వీకరణ

పర్లాకిమిడి:గజపతి జిల్లా కాశీనగర్ సమితి అల్లాడలో కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా లిడన్‌గుడ, తాబేలుగూడ, గోదర గ్రామస్థులు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో బీడీవో మనోరంజన్‌సాహుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

మోహన సమితిలో బంద్ ప్రశాంతం



ర్యాలీ నిర్వహిస్తున్న నవనిర్మాణ మంచ్ నాయకులు

పర్లాకిమిడి:తమ గ్రామాల్లో విద్యుత్ సరఫరా కల్పించాలని, రోడ్డు పనులు నిర్వహించాలని, విద్యా తదితర మౌలిక వసతులు కల్పించాలని మోహన సమితి కేంద్రంలో నవనిర్మాణ సమితి మంగళవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. సమితికి చెందిన అన్ని గ్రామాల ప్రజలు బంద్‌లో పాల్గొన్నారని నవనిర్మాణ సమితి సభ్యులు ఎన్.సహని తెలిపారు. సమితిలో సౌకర్యాలు మెరుగుపరచకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

'అంగన్‌వాడీ' నిర్మాణాలు వేగవంతం

● 154 భవనాలు పూర్తి.. 168 భవనాలు నిర్మించాలి ● కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం అనుసంధానంతో వివిధ ఇంజనీరింగ్ ఏజెన్సీల ద్వారా చేపడుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, హౌసింగ్, ఎస్ఎస్ఏ, గిరిజన సంక్షేమం, ఇతర వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. జిల్లాలోని చేపడుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల ప్రగతిపై కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయన మంగళవారం సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాకు మంజూరైన 596 అంగన్‌వాడీ భవనాలు రూ.4,470 లక్షలతో నిర్మించవలసి ఉండగా, ఇప్పటివరకు 154 భవనాలు రూ.1,260 లక్షలతో పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన 274 అంగన్‌వాడీ భవనాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇంకా గ్రౌండ్ కాని 168 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ డివిజన్‌కు 22, పార్వతీపురం డివిజన్‌కు 26, హౌసింగ్ 52, సర్వశిక్ష అభియాన్‌కు 24, గిరిజన సంక్షేమం ఐటీడీఏకు 23, ఏపీఈ డబ్ల్యూఐడీసీకి 17, ఏపీఎస్ఐడీసీకి 4 అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయితీలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఇబ్బందులు ఏమైనా ఉంటే జడ్పీ సీఈవో డీపీవో, సీడీపీవో స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. భవన నిర్మాణాలకు స్థల సమస్య ఉంటే ఆర్డీవో రెవెన్యూ పరిధిలో పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పనులు వేగవంతానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలో చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల ప్రగతిపై సీడీపీవోలను కలెక్టర్ ఆరా తీశారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసమూర్తి, డ్వామా పీడీ రామచంద్రరావు, హౌసింగ్ పీడీ రమణమూర్తి, పంచాయతీరాజ్ ఈఈ శాస్త్రి, సర్వశిక్ష అభియాన్, గిరిజన సంక్షేమం ఐటీడీఏ, ఏపీడబ్ల్యూఐడీసీ, ఏపీఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

వేద పరిశ్రమపై కమిటీని నియమించండి

పూసపాటిరేగ: మండలంలోని నడిపల్లి గ్రామంలోగల వేద బయోఫ్యూయల్ పరిశ్రమపై కమిటీని వేయాలని టీడీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ యాజమాన్యం నడుచుకుంటుందన్నారు. స్థానికులకు తక్కువ వేతనాలు చెల్లించి అన్యాయం చేస్తోందన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను చెల్లించకుండా దొంగదారిన కొంత ఉత్పత్తిని తరలిస్తున్నారు.. అదే విధంగా పరిశ్రమ వ్యర్థాలను పక్కనే ఉన్న పొలాల్లో విడిచి పెడుతుందన్నారు. ఈవిషయమై త్వరగా అధికారులు స్పందించకుంటే స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఈవిషయమై గతంలో మాజీ మంత్రి మృణాళిని, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని నియమించి వాస్తవాలు పరిశీలించి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు మైల పల్లితాత, టీడీపీ నాయకుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల కేసుల్లో జిల్లా ప్రథమం

విజయనగరం-(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బెల్టు షాపులపై ఏకబిగిన పెద్దఎత్తున దాడులు నిర్వహిస్తున్నారు. బెల్టు షాపులకు మద్యాన్ని విక్రయిస్తున్న లైసెన్స్ పొందిన షాపులపైనా కేసులు నమోదు చేస్తున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో 30 కేసులు నమోదు కాగా ఇందులో ఒక్క విజయనగరంలోనే 13 కేసులు నమోదు కావటం గమనార్హం. ఇందులో బొబ్బిలి, బలిజిపేట, కురుపాం, నీలకంఠాపురం, మక్కువ, పార్వతీపురం, బాడంగి, నెల్లిమర్ల, మెంటాడ, ఆండ్ర, ఎల్విన్‌పేట ప్రాంతాల్లోని షాపులపై కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ పదేపదే ఆదేశాలను ధిక్కరించాక వీటిపై(రిపీట్) కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి నివేదికను కలెక్టర్‌కు, ఎక్సైజ్ డైరెక్టర్‌కు ఎస్పీ పాలరాజు అందించారు. సంబంధిత షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలని నివేదికలో పేర్కొన్నారు.

రామవరంలో మద్యం సీసాల పట్టివేత..

విజయనగరం క్రైం: జిల్లాలోని గంట్యాడ మండలం రామవరం వద్ద ఎక్సైజ్ ఈఎస్‌టీఎఫ్ ఇన్‌చార్జి సీఐ రాజగోపాలరావు, ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం నిర్వహించిన తనిఖీల్లో 50మద్యం సీసాలు, మోపెడ్ వాహనంపై తీసుకువెళ్తుండగా పట్టుకున్నట్టు ఈఎస్‌టీఎఫ్ ఇన్‌చార్జి సీఐ రాజగోపాలరావు తెలిపారు. బెల్టుషాపు నిర్వాహకుడు శిరిపురపు కృష్ణ నరవ మద్యం దుకాణం నుంచి 50 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిర్వాహకుడిని ఎస్‌కోట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

సీఎం హెలీపాడ్ నిర్మాణానికి మల్లగుల్లాలు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం విశాఖజిల్లా అరకు పర్యాటక ప్రాంతానికి వస్తున్నారు. అయితే నేరుగా హెలీకాప్టర్‌పై వేళ్లకుండ శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గాన వేళ్లే అవకాశం ఉండడంతో అధికారులు కొత్తవలస, లక్కవరపుకోట, శృంగవరపుకోట మండలాల పరిధిలో హెలీపాడ్ నిర్మించేందుకు స్థలాల పరిశీలన చేస్తున్నారు. విశాఖపట్టణం నుంచి అరకు ఏజెన్సీ ప్రాంతానికి వేళ్లేందుకు విజయనగరం జిల్లాలో దాదాపు 35 కిలోమీటర్లు ప్రయాణించాలి. శృంగవరపుకోట మండలం బొడ్డవర విశాఖజిల్లా గిరిజన ప్రాంతానికి సరిహద్దుగా ఉంది. అయితే బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో జరుగు ఉత్సవాలకు సీఎం హాజరుకానున్నారు. వాతావరణం అనుకూలించకపోతే హెలీపాడ్‌లో విజయనగరం జిల్లా పరిధిలో దిగి రోడ్డు మార్గాన వేళ్లేందుకు ఏర్పాట్లు చేసే పనిలో అధికారులు ఉన్నారు. అయితే ఎక్కడ హెలీపాడ్ నిర్మాం చాలన్న నిర్ణయం ఇంకా తీసుకోలేదని ఆర్డీవో శ్రీనివాస మూర్తి తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి ఇంకా ఏవిధమైన ఆదేశాలు రాలేదన్నారు. స్థలాలను పరిశీలించాలని తహసీల్దార్‌లకు సూచించామన్నారు. అధికారుల ఆదేశాల కోసం ఈ మూడు మండలాల తహసీల్దార్లు మంగళవారం రాత్రి వరకు ఎదురు చూశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, హాజరైన అధికారులు

బెల్ట్ షాపులు నిర్మూలించండి

● నిర్వాహకులపై బైండోవర్ కేసులు
● మద్యం అక్రమ సరఫరాదారులపై పీడీ యాక్టు
● ఇప్పటివరకు 228 కేసుల నమోదు ..314 మంది అరెస్ట్
● కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మద్యం అక్రమంగా సరఫరా చేస్తున్న వారిపై, బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. మంగళవారం ఆయన..కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ పాలరాజుతో కలిసి ఎక్సైజ్, పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 228 బెల్ట్‌షాపులపై కేసులు నమోదు చేసి, 314 మందిని అరెస్ట్ చేశారని తెలిపారు. బెల్ట్‌షాపుల నిర్మూలనకు విస్తృతంగా దాడులు నిర్వహించాలని ఆదేశించారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే వైన్ షాపుల లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. బెల్ట్‌షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. చట్టం ప్రకారం బెల్ట్ షాపుల నిర్వాహకులకు 6 నెలల కఠిన కారాగార శిక్ష పడుతుందని చెప్పారు. బెల్ట్ షాపులకు తరచూ మద్యం సరఫరా చేసేవారిపై పీడీయాక్టు ప్రయోగించి రౌడీషీట్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బెల్ట్‌షాపుల నిర్మూలనకు గ్రామాల్లో సభలను నిర్వహించాలన్నారు. మద్యం అక్రమ సరఫరా, బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారి సమాచారం 100, 1100, 08922 - 274865కు ప్రజలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్, ఇంటెలిజెన్స్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేసి బెల్ట్‌షాపులను పూర్తిగా నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ల వారీగా కేసులను పరిశీలించి.. తగు సూచనలు చేశారు. మందుబాబులతో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ ఏవీ రమణ, ఎక్సైజ్ ఉప కమిషనర్ ఎస్‌వీవీఎన్ బాబ్జీరావు, ఎక్సైజ్ ఎస్పీ శంభుప్రసాద్, ఎక్సైజ్ డీఎస్పీలు, సీఐలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి ఆనంద్‌బాబు

మూసేసిన వసతిగృహాల్లో..
స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు

● సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

లక్కవరపుకోట : రాష్ట్రవ్యాప్తంగా మూసేసిన వసతిగృహాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు తెలిపారు. మంగళవారం అరకు వెళ్తున్న ఆయన.. మార్గమధ్యంలో గల ఎల్.కోటలోని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న వివిధ వసతిగృహాలను గురుకుల పాఠశాలలుగా మారుస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 80 గిరిజన వసతిగృహాలను గురుకులాలుగా మార్చామని తెలిపారు. ముఖ్యమంత్రి పారదర్శకత, అవినీతి రహిత పాలన అందిస్తున్నారని చెప్పారు. జగన్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే హక్కు లేదన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు ఉన్నారు.

50శాతం రాయితీపై సోలార్ కనెక్షన్

లక్కవరపుకోట : గ్రామాల్లోని రక్షిత నీటి పథకాలకు 50 శాతం రాయితీపై సోలార్ కనెక్షన్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని నెడ్‌క్యాప్ బీఎం ఐ.సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన లక్కవరపుకోటలో విలేఖరులతో మాట్లాడారు.

పర్యావరణ పరిరక్షణకు సోలార్ పవర్ దోహదం చేస్తుందన్నారు. ఈ పథకం వ్యయం ఆరు లక్షలు కాగా, పంచాయతీ రూ.3లక్షలు ఇస్తే, మిగిలిన మొత్తం ఎంపీ నిధుల నుంచి కేటాయిస్తారన్నా రు. ఇప్పటికే జిల్లాలో జమ్మునారాయణపురం, గొల్లపేట ప్రాంతాల్లో ఈ పథకం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు 5హెచ్‌పీ మోటార్‌తో కలిపి రూ.55 వేలకే సో లార్ కనెక్షన్ అందిస్తున్నామన్నారు.

జనాభా ప్రాతిపదికన
చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య

సాలూరు : చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సాలూరులోని దాసరి వీధి సీతారామ కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి బీసీ సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన శంకరయ్య మాట్లాడుతూ అసెంబ్లీ మొదటి సమావేశంలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌కు ఆమోదం తెలిపారన్నారు. కానీ అది చట్టంగా కార్యరూపం దాల్చలేదన్నారు. బీసీలపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీసీలకు ఇండస్ట్రియల్ పాలసీ, రూ.30వేల కోట్లతో సబ్‌ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందిన ఓసీలను బీసీల్లో చేర్చరాదని కోరారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. అత్యంత వెనుకబడిన బీసీలను ఎస్టీలో చేర్చాలన్నారు. తీర ప్రాంత మత్స్యకారులకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు. రాజధాని అమరావతిలో బీసీ పారిశ్రామికవేత్తలకు వెయ్యి ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ పూర్తిచేసిన ప్రతి పేద విద్యార్థికి నిరుద్యోగ భృతి రూ.2వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ముల్లి రమణబాబు మాట్లాడుతూ బీసీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీసీల సంక్షేమానికి రూ.10వేల కోట్లు కేటాయించామని ప్రకటించిన ప్రభుత్వం.. కనీసం వెయ్యి కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. ఇతర కులాలను బీసీల్లో చేర్చి రిజర్వేషన్‌కు తూట్లు పొడుస్తోందన్నారు. సమావేశంలో కె.లక్ష్మణరావు, జి.శివప్రసాద్, బి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకరయ్య

విద్యాభివృద్ధికి ఆల

● ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు
● రామభద్రపురం పాఠశాలలో కార్యక్రమం ప్రారంభం



సభలో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు

రామభద్రపురం : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు అన్నారు. దీనిలో భాగంగానే ఆనందలహరి (ఆల) అభ్యాసన కార్యక్రమం పాఠశాలల్లో ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమానికి రామభద్రపురంలోని ఎగువ హరిజన వీధి పాఠశాల ఎంపికైందని తెలిపారు. మంగళవారం ఆయన ఈ పాఠశాలలో 'ఆల' కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పీవో మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధన, పాఠ్య ప్రణాళికల పూర్తి, పరీక్షల సమగ్ర మూల్యాంకనం నిర్వహిస్తారన్నారు. మొదటివిడతగా 1, 2 తరగతులతో ప్రారంభించి .. 3, 4, 5 తరగతులకు విస్తరిస్తారన్నారు. ముఖ్య అతిథి ఎంపీపీ అప్పికొండ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు సౌకర్యాల కల్పనలో ముందంజలో ఉందన్నారు. ఎంఈవో తిరుమలప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకానికి ఈ పాఠశాల ఎంపిక కావడం విద్యార్థుల అదృష్టమన్నారు. రాష్ట్రంలో 72 శాతం పైగా పాఠశాలల్లో మల్టీగ్రేడ్, మల్టీలెవెల్ తరగతులు నడుస్తున్నాయన్నారు. 2020లోగా అభ్యాసన ఫలితాల సాధనలో మూడు రాష్ట్రాల్లో ఉండాలన్నదే ఆల లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ కనిమెరక అప్పారావు, ఎస్ఎంసీ చైర్మన్ మజ్జి భారతి, వార్డు మెంబర్‌లు, పాఠశాల హెచ్‌ఎం ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో పక్కాగా ఆంగ్ల బోధన



పీఆర్‌టీలకు సూచనలు ఇస్తున్న శ్రీనివాసరావు

భూసాయవలస (రామభద్రపురం): కస్తూర్బా విద్యాలయాల్లో ఆంగ్ల బోధన పక్కాగా నిర్వహణకు ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు ఆదేశించారు. మంగళవారం భూసాయవలస కస్తూర్బా విద్యాలయంలో జిల్లాలోని 33 కేజీబీవీల ఇంగ్లీషు పీఆర్‌టీలతో ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పీవో మాట్లాడుతూ ఆంగ్ల భాషను విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. అనంతరం రిసోర్స్‌పర్సన్లు పీఆర్‌టీలకు ఆంగ్ల బోధనలో మెళకువలపై అవగాహన కల్పించారు. అభ్యాసన ప్రక్రియలు, అసైన్‌మెంట్, వర్క్‌బుక్‌ను విద్యార్థులతో రాయించాలని సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను ఏ-గ్రేడ్‌లో నిలిపేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌లు కాళిదాసు, గిరిజన గురుకుల పాఠశాల టీజీటీ సింహాచలంనాయుడు, ఏపీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ (పార్వతీపురం) పీజీటీ శ్రీనివాసరావు, కేజీబీవీ ప్రత్యేకాధికారి పి.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మైదాన ప్రాంతాలకు దూరంగా... కొండలపై జీవనం సాగించే గిరిజనుల జీవనం విభిన్నమైంది. వారి చూపుల్లో అమాయకత్వం, వారి మాటల్లో నిజాయితీ ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటారు. వీరి ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఆసక్తి కలిగిస్తుంది. కట్టూ, బొట్టూ వింతగొలుపుతాయి. అయితే వీరు కూడా ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగుస్తున్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం వల్ల గిరిజనులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం వీరి అభివృద్ధి కోసం ఏటా కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నా ఆశించిన ఫలితం రావడం లేదు. దీంతో గిరిజనుల బతుకుల్లో మార్పు రావడం లేదు. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భగా 'ఆంధ్రజ్యోతి' కథనం...



మనసులు మకరందం..

నిర్లక్ష్యానికి గురవుతున్న ఆదివాసీ దినోత్సవం

ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి ఆదివాసీ దినోత్సవ నిర్వహణ ఒక ఉదాహరణ. ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఆదివాసీ దినోత్సవ నిర్వహణకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించడం లేదు. తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటోంది. ప్రస్తుత ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆదివాసీ దినోత్సవంపై ప్రత్యేక దృష్టి సారించారు. గిరిజన సంఘాలతో సమావేశాలు ఏర్పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఎనిమిది మండలాల నుంచి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి గిరిజనులను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

నేడు ఘనంగా ఆదివాసీ దినోత్సవం



విజయనగరం (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈనెల 9న బుధవారం పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ వివేక్‌యాదవ్, ఐటీడీఏ పీవో లక్ష్మీశ్రీ తెలిపారు. స్థానిక నర్సిపురం రోడ్డులోని సాయిసౌధ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9.30 నుంచి సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం గిరిజన సంస్కృతి, ఆచారాలు, కళలపై గోష్ఠి - చర్చ చేపట్టనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారన్నారు. గిరిజనులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

● ఆకట్టుకునే గిరిజన సంప్రదాయాలు ● అడవి తల్లే వారి పెద్దదిక్కు ● అటవీ ఉత్పత్తులే ప్రధాన వనరు
● కానరాని మౌలిక సదుపాయాలు ● నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

మనుషులు బంగారం


(పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం/జియ్యమ్మవలస)



కొండలు.. కోనలపైన గూడెలు ఏర్పాటు చేసుకొని అనేక మంది ఆదివాసీలు నేటికీ జీవనం సాగిస్తున్నారు.. అడవి తల్లే వారి బతుకుతెరువు.. అటవీ ఫలసాయాల సేకరణ, పోడు వ్యవసాయం వీరి ప్రధాన జీవనాధారం. గిరిపుత్రుల జీవన శైలి కూడా విభిన్నం. అడవి బిడ్డలకు సాయం తప్ప మోసగించడం వారికి తెలియదు. అమాయకత్వంలో మానవత్వం దాగి ఉందని చెప్పడానికి వారి మాటలు, వ్యవహార శైలే అందుకు నిదర్శనం.. సమైక్య జీవనం.. వారి సొంతం. అడవి బిడ్డలుగా పుట్టి.. ప్రకృతిలో ఒడిలో పెరుగుతున్న వీరు.. నేటి కంప్యూటర్ యుగంలో కూడా అత్యధికంగా అటవీ ఉత్పత్తులనే జీవనాధారంగా చేసుకుంటూ బతుకుతున్నారు.. పూర్వం నుంచి వస్తున్న ఆచారాలకు పెద్దపీట వేస్తూ కనుమరుగవుతున్న సంప్రదాయాలను గుర్తు చేస్తున్నారు. జిల్లాల్లో సవర, జాతాపు, గదబ తెగలకు చెందిన గిరిజనులు నివసిస్తున్నారు. వీరు ఆగమ, కంది కొత్తల, పిల్లి, విత్తనాలు పండగలతో పాటు వీరి ఆహారపు అలవాట్లు, థింసా నృత్యం చూడముచ్చటగా ఉంటాయి. ఇవన్నీ చూడాలంటే తూర్పు కొండల్లోకి వెళ్లాల్సిందే.

సీజనల్ పండుగలకు పెద్దపీట..

ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆచరిస్తున్న సీజనల్ పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. గిరిజనోత్పత్తులు లభ్యమయ్యే సీజన్లకు అనుగుణంగా ఈ పండగలు చేస్తుంటారు. పంటలు చక్కగా పండాలంటూ జాకర్ల, అమ్మతల్లుల పూజలు నిర్వహిస్తారు. కందులు, ఉలవలు, సామలు, ఊదలు, కొర్రలు, గంటెలు, జినుములు, ఉలిసీలు, అనపలు పంటలు చేతికందినప్పుడు కంది కొత్తల పండగ జరుపుకుంటారు.



కొనసాగుతున్న వస్త్రధారణ...

గిరిజనుల వస్త్రధారణ, అలంకరణ విషయంలోకి వస్తే పూర్వం నుంచి వస్తున్న సంప్రదాయం నేటికి కొనసాగుతుంది. లుంగీ గుడ్డతో ఒళ్లంతా కప్పుకునే విధంగా అడ్డుగుండారు కడతారు. అలాగే ముక్కు, చెవులు, జుత్తుకు అలంకరణ వస్తువులు కూడా భిన్నత్వం ఉంటుంది. వీరి అలంకరణ ప్రత్యేకంగా ఉంటుంది. గిరిజనులకు వారపు సంతలే సూపర్ మార్కెట్లు. వస్త్రాలు, అలంకరణ వస్తువులు, నిత్యవసర సరుకులు ఇక్కడ కొనుగోలు చేస్తారు. దీనిని గుర్తించి జీసీసీ డీఆర్ డిపోలను గిరిజన వారపు సంతల్లో ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచింది. ఇక్కడ అందించే నిత్యావసర వస్తువులే గిరిజనులకు ఉపాధి.

ఆహారపు అలవాట్లు

ఆదివాసీలు తృణ ధాన్యాలను ఆహారంగా తీసుకుంటారు. చోడి పిండి అంబలి, కొర్రల జావ, గంటె అన్నం, జొన్న అన్నం తింటారు. అందుకే వీరు ఆరోగ్యవంతం ఉంటారు. పోడు వ్యవసాయం చేస్తూ తృణ ధాన్యాలు పండిస్తారు. మైదాన ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గిరిజనలు మాత్రం వరిని ఆహారంగా తీసుకుంటున్నారు. గిరిశిఖరాన నివసిస్తున్న వారు మాత్రం ఇప్పటికీ తృణ ధాన్యాలనే ఆహారంగా తీసుకుంటున్నారు.



డప్పు.. సన్నాయి వీరి ప్రత్యేకత..

ఆదిమానవుడు గిరిజన వాయిద్యాలకు నాంది పలికాడని చరిత్ర చెబుతోంది. ఆది మానవులు వినియోగించే వివిధ వాయిద్య పరికరాలు నేటికి గిరిజన గ్రామాల్లో దర్శనమిస్తుంటాయి. వీరు ఆచారాలకు అనుగుణంగా పండగలు నిర్వహిస్తుంటారు. ఇటుక, కందికత్తుల పండుగ వంటి సందర్భాల్లో వాయించే తుడుము, డప్పు, సన్నాయి వాయిద్యాలు వాగించడంలో వీరు ప్రత్యేక నిపుణులు. అడవిలో లభ్యమయ్యే ముడి పరికరాలతో ఈ పరికరాలను తయారుచేస్తుంటారు. వీటి ఆధారంగానే అధునాతన ఎలక్ట్రానిక్ వాయిద్య పరికరాలు రూపుదిద్దుకున్నాయని గిరిజనులు చెబుతున్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో..

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంఇ. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ సింహభాగం దళారుల పాలవుతోందన్నది బహిరంగ రహస్యం. ప్రభుత్వం మంజూరు చేసే నిధుల్లో 60 శాతం సద్వినియోగమైనా ఇప్పటికే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి బాటలో ఉండేవి. అడవి బిడ్డల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అభివృద్ధి నిధులను మింగేస్తున్నారు. ఐటీడీఏలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సరైన రహదారులు, మౌలిక సదుపాయాలకు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండడంతో పాటు.. ఆదివాసీల జీవన విధానంలో ఏ మాత్రం మార్పు కనిపించ లేదు. గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం వందలాది కోట్లు ఖర్చు చేసి ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటుచేసినా అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది.



బద్దె పరుగులు.. భలే రుచి

గిరిజనులు ఎక్కువగా ఇష్టపడే వంటకం బద్దెపరుగులు. ఈ పురుగులు ఈత, జీలుగు, కొబ్బరి, తాటి చెట్ల మొదళ్లలో ఉంటాయి. ఆ చెట్టును తొలిచి తీస్తారు. సేకరించిన బద్దె పురుగులను కడిగి ఉడకబెడతారు. అనంతరం వాటి తలలు తీసి నూనెలో ఫ్రైచేసి వండుతారు. అన్నం, అల్కాహాలతో ఆరగిస్తారు. కొన్నిసార్లు ఈ కూర కోసం కొట్టుకొనే సందర్భాలు ఉన్నాయి.





విప్ప పువ్వుతో... ఇంపైన వంటకాలు

ఇప్ప పువ్వు.. ఇది మత్తు రసాయనాలు తయారు చేయడానికి కీలక పాత్ర పోషిస్తుందని చాలా మందికి తెలుసు. కానీ దీంతో అనేక రుచులు చూపిస్తామం టారు తూర్పు కొండల్లో గిరిజనులు. ఈ పువ్వులతో పిండి వంటకాలు, కూరలు వంటి రకరకాల వంటకాలు వండి తినడం వీరికి మహా ఇష్టం. ఇలా వీరు తయారు చేసి తింటున్న వంటకాలను చూస్తే ఎవరికైనా ఒళ్లు జలధరిస్తుంది.

పులి చీమ గుడ్లు.. భలే విందు

వేసవి కాలంలో ఎక్కువగా దొరికే ఆహారం ఇది. మామిడి, జీడి చెట్లపై పులి చీమలు (ఎర్రగా ఉంటాయి) ఎక్కువగా ఉంటాయి. అవి ఆకుల్లో గుళ్లు కట్టుకొని గుడ్లు పెడతాయి. వాటిని సేకరించి రకరకాల వంటకాలు చేసి గిరిజనులు ఇష్టంగా తింటారు. ఇందులో గోంగూర-గుడ్లు, టమోటా-గుడ్లు, గుడ్లు ఫ్రై, ఉల్లిపాయలు-గుడ్లు వంటి కూరలు వండి ఆరగిస్తారు.





జీలుగ అన్నం..

జీలుగు.. ఒక రకమైన మత్తు పదార్థం. జీలుగ దొరుకుతుందంటే కిలో మీటర్ల దూరమైనా నడిచి వెళ్లిపోతుంటారు. అవసరమైతే అక్కడే గంటల తరబడి తిష్ట వేసి కూర్చొంటారు. మందుబాబులకు అత్యంత ప్రియమైన వంటకం. జీలుగ కళ్లు చివరి దశలో లభిస్తుంది. అచ్చం నూకల జావలా ఉండే ఈ అన్నం ఎండు చేపతో అయితే ఆ రుచే వేరని కొందరు గిరిజనులు అంటుంటారు..



గిరిజనులు నిర్వహించే వారపు సంత

వివాహం.. వింతగానే..



గిరిజన ప్రాంతాల్లో వివాహ ఆచారం వింతను గొలుపుతుంటుంది. మైదాన ప్రాంతంలో వర కట్నం ఆచారం ఉంది. దీనికి భిన్నంగా పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తె కుటుంబానికి ఓలీ (కట్నం) ఇచ్చే ఆచారం ఉంది. కట్నకానుకలు స్వల్పమే అయినా ఇందులో కుల ఆచారానికి కొంత భాగం, వివాహ ఖర్చులకు కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తారు. అయితే మైదాన ప్రాంతానికి మమేకమవుతున్న గిరిజన గ్రామాల్లో ఈ ఆచారం రానురానూ తగ్గిందనే చెప్పవచ్చు. మారుమూల కొండ శిఖర గ్రామాల్లో ఇదే నానుడి కొనసాగుతుంది. వీరి వివాహాల్లో, పండగల్లో సారా ప్రధాన పాత్రగా సాగుతుంది. ఇప్పుడిప్పుడే గిరిజనుల్లో ప్రేమ వివాహాలు ఎక్కువయ్యాయి. అభివృద్ధి చెందిన గిరిజనులు హిందూ, క్రైస్తవ విధానంలో వివాహాలు చేసుకుంటున్నారు.

అధికారుల నిర్లక్ష్యం...

పనుల్లో డొల్ల తనం..

● రూ. కోట్ల నిధులు దుర్వినియోగం ● పడకేస్తున్న విజ్జీ స్టేడియం పనులు
● పాడవుతున్న వాకింగ్ ట్రాక్ ● పట్టించుకోని ప్రజాప్రతినిధులు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

విజ్జీ స్టేడియం.. ఉత్తరాంధ్ర జిల్లాలో తలమానికంగా తీర్చిదిద్దాలని కోట్ల రూపాయల నిధులు కుమ్మరిస్తున్నారు. అయినా అధికారుల నిర్లక్ష్యంతో పనుల్లో నాణ్యత కొరవడుతోంది. పట్టణానికి ఆనుకొని ఉన్న ఈ మైదానం సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉంది. పూసపాటి వంశీయులకు చెందిన ఈ భూమి లాండ్ సీలింగ్‌లో ప్రభుత్వం స్వాధానం చేసుకుంది. ఈ ప్రాంగణంలో వివిధ క్రీడా మైదానాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో జరిగే క్రీడలను ఈ ప్రాంగణంలో నిర్వహించేందుకు వీలుగా వివిధ కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా టెన్నిస్ కోర్టులను, క్రికెట్, వాలీబాల్, కోకో, స్కేటింగ్, వాకింగ్ ట్రాక్ ఇలా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు.



కొత్తగా నిర్మిస్తున్న స్కేటింగ్ రింక్ వద్ద విరిగిన గోడ

నాణ్యతకు తిలోదకాలు..

కోట్లు కుమ్మరించి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తోందని పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. రూ.12.76 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ అప్పుడే అక్కడక్కడా దెబ్బతింటోంది. కొత్తగా చేపడుతున్న పనుల్లో కల్వర్ట్‌లు ఉన్న చోట రోడ్డు పైనుంచి నీరు పారుతుండడంతో ట్రాక్ కోతకు గురవుతోంది. కల్వర్టల నిర్మాణంలో రివిట్‌మెంట్ మీదువరకు లేకపోవడంతో చిన్న పాటి వర్షాలకే దెబ్బతింటోంది. ఇది మరింత పెద్దదై వాకింగ్ ట్రేక్ వరకు విస్తరించే పరిస్థితి ఉంది. వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా చిన్న పాటి గోడలు కట్టారు. ఇందులో కూడా నాణ్యత లోపించినట్టు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అలాగే క్రికెట్ గ్రౌండ్‌కు ఆనుకొని నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌లో అయితే గోతులు ఏర్పడి అధ్వానంగా మారింది.

● రూ.1.77 కోట్ల వ్యయంతో స్కేటింగ్ రింక్ పనులు చేపడుతున్నారు. నిధులు పెద్ద మొత్తంలో విడుదల చేసినప్పటికీ పనుల్లో నాణ్యత లోపించడంతో కొన్ని చోట్ల నిర్మాణంలోనే ఇటుకలు రాలిపోతున్నాయి. గ్యాలరీ నిర్మాణంలోని దిగువ భాగం కోతకు గురవుతోంది. స్కేటింగ్ రింక్ ప్రధాన పనుల్లో బీటీ రోడ్డు కూడా ప్రస్తుత వర్షాలు కారణంగా కుంచించుస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ పనులపై నాణ్యతా విభాగం పరిశీలన చేయాల్సి ఉంది.

● చిన్నారులు స్కేటింగ్ నేర్చుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింక్ నిర్వహణ లేక శిధిలావస్థకు చేరుకుంది. ప్రధానంగా స్కేటింగ్ రింక్‌కు అనుకుని పచ్చిమొక్కలు మొలకెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రింగుచుట్టు ఉన్న గోడలు బీటలు వారుతున్నాయి. స్కేటింగ్ రింగ్ పగళ్లు రావడంతో చీమలు విస్తారంగా పుట్టలు పెడుతున్నాయి. దీంతో పలకల కింద గుల్ల ఏర్పడంతో ఊడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. చీమలు, చెదలు పుట్టలు పెట్టకుండా పెస్ట్ కంట్రోల్ పౌండర్లు కొట్టాల్సిన అధికారులు మిన్నకుంటున్నారు. దీంతో ఇవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

● విజ్జీ స్టేడియంలో రూ.30 లక్షలతో నిర్మించిన టెన్నిస్ కోర్టు ఆకర్షనీయంగా కన్పిస్తోంది. రెండు టెన్సీస్ కోర్టులను ఏర్పాటు చేశారు. పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూ.30 లక్షలు సమకూర్చటంతో సింతటిక్ టెన్నీస్ కోర్టును నిర్మించారు. అయితే ప్రేక్షకులు వీక్షించేందుకు గ్యాలరీ లేదు. దీనిని నిర్మించేందుకు చర్చలు చేపట్టనున్నారు.



స్కేటింగ్ ట్రాక్ వద్ద చీమల పుట్టలు



కోతకు గురవుతున్న కల్వర్టు



నిర్మాణదశలోనే ఇటుకలు ఊడిపోతున్న వాకింగ్ ట్రాక్ గోడ

చివరికి అందేనా?



- పూడుకుపోయిన సాగునీటి కాలువలు ● మొక్కుబడిగా పనులు
- ఆయకట్టుకు అందని సాగునీరు ● ఎండుతున్న పంటలు
- శ్రమదానంతో పెదంకాలం కాలువ అభివృద్ధి చేస్తున్న రైతులు

బలిజిపేట: కాలువల ద్వారా ఆయకట్టుకు సాగునీరు అంది పంటలు పండుతాయని ఆశిస్తున్న రైతన్నకు ఏటా కన్నీరే మిగులుతోంది. శివారు భూములకు నీరందక పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటి కాలువలు తుప్పలతో పూడుకుపోవడం, ఇరిగేషన్ అధికారులు మొక్కుబడిగా పనులు చేపడుతుండడంతో పంటలకు నీరందని పరిస్థితి. లక్షలు వృథాయే తప్ప లక్ష్యం నెరవేరడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నీటితీరువా వసూలుపై శ్రద్ధ కాలువల అభివృద్ధిపై లేదని రైతులు చెబుతున్నారు.

అందని సాగునీరు

బలిజిపేట మండలంలో 11గ్రామాలకు 5వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పెదంకలాం కాలువను గతంలో ప్రభుత్వం నిర్మించింది. ఈ కాలువ ద్వారా అరసాడ, పదమాయవలస, నారాయణపురం, బలిజిపేట, పలగర, చిలకలపల్లి, పెదపెంకి, తుమరాడ తదితర గ్రామాలకు సాగునీరు అందేది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కొన్నేళ్లు సక్రమంగానే ఆయకట్టుకు నీరందడంతో రైతులు పంటలు బాగానే పండించుకున్నారు. క్రమేపీ కాలువ పూడుకుపోయింది. తుప్పలు, డొంకలతో నిండిపోయి నీటి ప్రవాహసామర్థ్యం తగ్గిపోయింది. దీంతో కాలువ ద్వారా శివారు ప్రాంతాలకు నీరు అందని పరిస్థితి. ఈవిషయమై ఇరిగేషన్ అధికారుల దృష్టికి రైతులు తీసుకువెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ ఏడాది వరినారు వేసిన మొదలుకుని నేటికీ కాలువ ద్వారా సాగునీరు అందలేదని పలగర, చిలకలపల్లి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు పడక నాట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీటి తీరువాపైనే శ్రద్ధ

అధికారులు నీటి తీరువా కట్టించుకుంటున్నారే తప్ప సాగునీటి కాలువలు అభివృద్ధి చేయడం లేదని పలగరకు చెందిన సాకేటి అప్పలనాయుడు, మజ్జి ఏకాశి, వావిలపల్లి కృష్ణంనాయుడు, ఉత్తరావల్లి వెంకటరమణ, పొట్నూరు జనార్దనరావు, పాలవలస వెంకునాయుడులు తెలిపారు. కాలువ పూడుకుపోయి పంటలకు నీరందడం లేదని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో తాము శ్రమదానం చేసి తుప్పలు తొలగించామన్నారు. ఏటా లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన తూతూమంత్రంగా పనులు చేసి వదిలేస్తున్నారని చెప్పారు. ప్రతియేటా ఖరీఫ్ సీజన్‌లో ఇదే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



చెరువు నుంచి నీటిని తోడుతున్న దృశ్యం

రైతుల శ్రమదానం

పెదంకలాం కాలువ పూడుకుపోయిందని చర్యలు చేపట్టాలని రైతులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో రైతులు ఒక అడుగు ముందుకువేశారు. మంగళవారం పలగర గ్రామానికి చెందిన 50 మంది రైతులు శ్రమదానం చేశారు. పదమాయవలస నుంచి వెంగాపురం వరకు ఉన్న కాలువలో పూడికతో పాటు, తుప్పలు తొలగించారు. నీరు దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. కాలువలో పలువురు అక్రమంగా మదుములు ఏర్పాటు చేసి తమ పొలాలకు తరలిస్తుండగా, అటువంటి వాటిని రైతులు మూసివేశారు.



నీరు లేక ఎండిపోతున్న వరినారు

ఎండుతున్న వరినారు

గుర్ల:ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరినారు ఎండిపోతోంది. నారు కాపాడుకునేందుకు రైతులు ఆయిల్ ఇంజిన్లతో నీరు తోడి నారు తడుపుతున్నారు. గడిగెడ్డ రిజర్వాయర్ పరిధిలో కూడా ఉబాలు జరగలేదు. మండలంలో 3530 హెక్టార్లలో వరిసాగు చేస్తున్నారు. వర్షాలు పడకపోవడంతో గ్రామాల్లో వరినాట్లు పడలేదు. తోటపల్లి కాలువ నుంచి సాగునీరు వస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు. సరైన సాగునీటి వనరులు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. వరుణుడు కరుణిస్తేనే పంటలు పండేదని రైతులు అటున్నారు.

నీరందేలా చూస్తున్నాం

పెదంకలాం కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 25 కిలోమీటర్ల పొడవున ఉన్న కాలువకు కేవలం ఇద్దరు సిబ్బంది ఉండడంతో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతోంది.

- వేణుగోపాలనాయుడు, ఏఈ

రైతు సమస్యలపై నేడు ధర్నా

గంట్యాడ: రైతు సమస్యలపై బుధవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నామని ఏపీ రైతు సంఘ నాయకుడు బి.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. సాగునీటి కాలువల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ధర్నాకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని కోరారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న రాజా సిద్దార్థ

విజయనగరం టౌన్: గ్రామీణ వైద్యుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీడీ రాజా సిద్దార్థ చెప్పారు. జిల్లా గ్రామీణ వైద్యుల సంఘ విస్తృత స్థాయి సమావేశం స్థానిక ఎన్ఆర్‌బి ఆసుపత్రిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు దీర్ఘకాలికంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన సందర్భంలో గ్రామీణ వైద్యుల సమస్యలు వివరించామని, సానుకూలంగా స్పందించి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణవైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినా ఇంతవరకూ సమస్యలు మాత్రం పరిష్కారంకాలేదన్నారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు ఇస్తామన్న ప్రభుత్వ హామీని తక్షణమే నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న గ్రామీణ వైద్యులకు రాష్ట్రస్థాయిలో కాని, జిల్లా స్థాయిలో కాని శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రామీణ వైద్యులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు కె.గణపతిరావు, కె.పరమేశ్వరరావు, జంపం జ్యోషి, గెద్దె చిరంజీవి, గోపి, ఆర్.సూర్యనారాయణ, ఉమాశంకర్, పుష్పలత, గౌరీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో సదుపాయాలపై బీజేపీ నాయకుల ఆరా

దాసన్నపేట: బాలికలవసతి గృహాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రేణుసింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మహారాణిపేటలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బాలిక వసతి గృహాన్ని మహిళా మోర్చా నాయకులు సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఈసందర్భంగా రేణుసింగ్ మాట్లాడుతూ మరుగుదొడ్లు లేవన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం, అల్పాహారం అందించాలని కోరారు. బాలికలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీళారాణి, అచ్చిరెడ్డి, కె.లక్ష్మి, షకీల్, సంతోష్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముఖద్వార నిర్మాణానికి రూ.10లక్షలు వితరణ

నెల్లిమర్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానానికి సంబంధించి రామతీర్థం జంక్షన్ వద్ద ముఖద్వారం నిర్మాణానికి రఘు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం రూ.10లక్షలు విరాళాన్ని అందజేశారు. మంగళవారం ముఖద్వారం నిర్మించాల్సిన స్థలాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు గేదెల రాజారావు, కళాశాల యాజమాన్యం ప్రతినిధి చక్రవర్తి, నాయకులు లెంక అప్పలనాయుడు, కర్రోతు రాజినాయుడు, దేవస్థానం ఉద్యోగి ప్రసాద్‌లు పరిశీలించారు. త్వరలో నిర్మాణ పనులు చేపడతామని రవిశేఖర్ తెలిపారు. నిధులు సరిపోకుంటే దాతల సహకారం తీసుకుంటామన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు

● 1044 వ్యాధులకు చికిత్సలు ● ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కార్యనిర్వాహక అధికారి డాక్టర్ రావు



విలేఖరులతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అధికారి డీఆర్‌కే రావు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ట్రస్టు కార్యనిర్వాహక అధికారి డాక్టర్ డి.ఆర్‌కె.రావు అన్నారు. మంగళవారం విజయనగరం కేంద్రాసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులతో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్యసేవ బీపీఎల్ కుటుంబాలకు అందిస్తున్న సేవలు, ఉద్యోగులు, జర్నలిస్టుల, ఆరోగ్యరక్ష, అమృత తదితర పథకాలపై వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్ల బీపీఎల్ కుటుంబాలకు రూ.2.50లక్షల గల వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 14 నెట్‌వర్క్ ఆసుపత్రులు ట్రస్టు ద్వారా ఎక్కువ చికిత్సలు అందించడానికి కృషిచేస్తున్నామన్నారు.ఎన్టీఆర్ వైద్యసేవ, ఇహెచ్ఎస్, డబ్ల్యూజెహెచ్ఎస్, ఆరోగ్య తదితర పథకాల ద్వారా వైద్యసేవలు అందించడానికి ఆయా పథకాల సభ్యులకు నెట్‌వర్క్ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందిస్తామన్నారు. జిల్లాలో ఆరోగ్య రక్ష పథకం కింద 707 కుటుంబాల్లోని 1606 సభ్యులు రూ19.27లక్షలు ప్రీమియం చెల్లించారని, వీరికి ట్రస్టు ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 1728 హెల్త్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ ఉష్శశ్రీ మాట్లాడుతూ సెప్టెంబరు నాటికి నెట్‌వర్క్ ఆసుపత్రులలో చికిత్సలు పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నెట్‌వర్క్ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్టీఆర్ వైద్యసేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సాయిరాం, కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామరాజు, ఎన్టీఆర్ వైద్య సేవ మేనేజర్ రమేష్‌కుమార్, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

15న ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు

సాలూరు:పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఈనెల 15న ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు నిర్వహించనున్నామని కబీర్‌షా పార్టీ నిర్వాహకుడు ఎస్కే బాషా మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాల నుంచి గాయనీ గాయకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీ లు ఉంటాయని, విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రవేశ రుసుం కింద రూ.50లు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా
2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం
3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి
4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది
5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు
6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్
7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్
8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి
9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.
10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్
11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.
12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది
2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది
12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్లు 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్:
www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు
దరఖాస్తు ఫీజు: రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతమణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబేషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నోయిడా/ గ్రేటర్ నోయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబేషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింది పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌**ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్ట్‌క్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బీఎస్సీ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

గ్రామసభలో 21 ఇళ్లు మంజూరు

గుమ్మలక్ష్మీపురం: పక్కా ఇళ్ల మంజూరుకు సంబంధించి గుమ్మలక్ష్మీపురం పంచాయతీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ బొత్తాడ గౌరీశంకరరావు అధ్యక్షత వహించారు. గ్రామంలో ప్రభుత్వం పక్కా ఇళ్ల కోసం 141 దరఖాస్తులు వచ్చాయని, వీరిలో 21 మందికి ఇళ్లు మంజూరయ్యాయి. ఈ సభలో పారిశుధ్యం, గ్రామ అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణ, తదితర అంశాలను చర్చించారు. అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకుని వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణశాఖ ఏఈ రామ్‌ప్రసాద్, ఉప సర్పంచ్ ఎద్దు మురళీ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై ముమ్మరంగా సర్వే

గొట్టివలస (గరుగుబిల్లి): మండలంలో గృహ నిర్మాణాల సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామ పరిధిలో గృహాలను ఏ సంవత్సరంలో నిర్మించారు. పొడవు, వెడల్పుతో పాటు సంబంధిత గృహ యజమాని ఆధార్, ఫోన్ నెంబర్లను సేకరించి పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నట్టు గ్రామ కార్యదర్శి కె.గౌరీశ్వరి, ఉపాధి క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణలు తెలిపారు. నిర్మించిన గృహాలకు విధిగా జియోట్యాగింగ్ చేయనున్నట్టు చెప్పారు. అలాగే గ్రామ పరిధిలో పారిశుధ్యం పనులు నిర్వహణ, విద్యుత్ స్తంభాలు, తదితర వివరాలను పొందుపరుస్తున్నారు. ఏది ఏమైనా ప్రతి ఏటా కొలతలు మేర ఇంటి పన్నులు వాయించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది.



గొట్టివలసలో వివరాలు సేకరిస్తున్న దృశ్యం

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం

గొట్టివలస (గరుగుబిల్లి): ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరమవుతాయని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ ఈవో బొతన శ్రీరాములునాయుడు అన్నారు. మంగళవారం గొట్టివలస ప్రాథమిక పాఠశాల ఆవరణలో 157 విద్యార్థినీ విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వ్యాధులకు ఒకటే మందును అందిస్తున్నామన్నారు. ఆరోగ్యకేంద్రం పరిధిలో 5,432 మందికి గాను 3,460 మందికి టీకాలు వేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సీఆర్‌పీ బోను రామకృష్ణ, గ్రామకార్యదర్శి కె.గౌరీశ్వరి, ఉపాధి ఎఫ్‌ఏ సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు కుమార్, పార్వతి, ఏఎన్ఎం ఎన్.సావిత్రి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఖైనీ, గుట్కాల స్వాధీనం

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురంలోని కిరాణా దుకాణాల్లో అమ్ముతున్న సుమారు రూ. 6 వేలు విలువ గల గుట్కాలు, ఖైనీలను మంగళవారం స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. ఎల్విన్‌పేట ఎస్ఐ కిరణ్‌కుమార్‌నాయుడు దుకాణాలపై ఆకస్మికంగా దాడి చేశారు. నిషేధిత వస్తువులు అమ్మితే నేరమని, కేసులు పెడతామని హెచ్చరించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఖైనీ, గుట్కాలు

గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

గుమ్మలక్ష్మీపురం: ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు హాజరుకావాలని గిరిజనర సంఘం నాయకులు మండంగి రమణ కోరారు.

ఆశ్రమ పాఠశాలల్లో ఆరుబయట వంటలు

• పుట్టెడు సమస్యలతో కట్టెలతో వంటలు •చుట్టూ కుక్కలు, పందులు

ఆశ్రమ పాఠశాలలకు అంతచేస్తున్నాం, ఇంత చేస్తున్నాం అని ప్రభుత్వం ప్రకటనలు చేయడం ప్రచారం కోసమేనని గిరిజన నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవమేనని ఈ వంటల పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఏజెన్సీలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కేవలం ఉపశమనం కోసమే కాని శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

(కురుపాం రూరల్)

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏ వసతి గృహంలో చూచినా ఆరుబయటే వంటలు చేస్తున్నారు. పాఠశాల భవనాలకు దూరంగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తుండటంతో మురుగు నీరు వంటశాల చుట్టూ చేరుతుంది. కుక్కలు, పందులు వంట పాకల చుట్టూ స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటువంటి వాతావరణంలో వంటలు తిని పిల్లలు రోగాలబారిన పడుతున్నారు. విద్యార్థులకు వేడి వేడి పదార్థాలు వండి పెట్టాల్సి ఉన్నప్పటికీ చాలా చోట్ల చల్లారిన వంటకాలనే పెడుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలన్నా, గిరిజనుల పిల్లలన్నా ప్రభుత్వానికి చిన్న చూపు తగదని గిరిజన నాయకులు అంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి గిజనులకు అందుబాటులో ఉన్న అనేక పాఠశాలలను రద్దు చేసింది. రేషనలైజేషన్ పేరుతో గిరిజన పిల్లలకు విద్య నుంచి దూరం చేసిందే కాక ఉన్న పాఠశాలల్లో కూడా సదుపాయాలు లేకుండా చేసి మూసివేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోందని గిరిజన నాయకులు అంటున్నారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతంలో పాఠశాలలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వీరి ఆరోపణ. ఆశ్రమ పాఠశాలల్లో గ్యాస్‌తో వంట చేయాల్సి ఉన్నప్పటికీ స్థానింగా చౌకగా దొరికే కట్టెలతో వంట చేసి గ్యాస్ సిలిండర్లను సంక్షేమాధికారులు బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కట్టెలతో వంట చేయడం వల్ల వర్షాలు పడినప్పుడు కర్రలు తడిచిపోయి విద్యార్థులకు సకాలంలో ఆహారం అందడం లేదు సరికదా వచ్చే పొగతో విద్యార్థుల కళ్లు మండిపోతున్నాయి. ఇప్పటికైనా ఆశ్రమ పాఠశాలల్లో వంటగదులు మంజూరు చేసి పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు చేసేటట్టు ప్రభుత్వం చూడాలని విద్యార్థుల వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



జి.శివడలో పాకలో వంట చేస్తున్న దృశ్యం

బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్‌కో దండం

జియ్యమ్మవలస: భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయాల్లో వాడుతున్న ఇంటర్నెట్. కానీ ప్రస్తుతం దీని బ్రాడ్ బ్యాండ్ సేవలకు వినియోగదారులు, ఉద్యోగులు దండం పెట్టేస్తున్నారు. నెలవారీ క్రమం తప్పకుండా బిల్లులు తీసుకుంటున్న బీఎస్ఎన్ఎల్ అధికారులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రాడ్ బ్యాండ్ వినియోగదారులు అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో ఉన్నతాధికారులతో సంప్రదింపులకు ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక రోజు బ్రాడ్ బ్యాండ్ పనిచేస్తే, రెండు రోజులు అంతే సంగతులు. దీంతో ప్రత్యామ్నాయంగా ఏపీ స్వాన్‌తో కొంత వరకు పనులు చక్కదిద్దుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టిపెట్టి వినియోగదారునికి నిరాటంకంగా సేవలందేలా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



ఏపీ స్వాన్‌తో పనిచేసుకుంటున్న ఆపరేటర్లు

అక్టోబర్ 2 లోగా మరుగుదొడ్లు పూర్తి చేయండి

జియ్యమ్మవలస: మండలంలో 9 పంచాయతీల్లో అక్టోబర్ 2వ తేదీలోగా 3,076 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్యామ్‌సుందర్ అన్నారు. మంగళవారం ఆయన ఇన్‌చార్జి తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావుతో సమావేశం నిర్వహించారు. మండలంలో అంకవరం, బొమ్మిక, దంగభద్ర, గడసింగుపురం, జోగులడుమ్మ, కన్నపుదొరవలస, ఎం.అల్లువాడ, శిఖబడి ఓడీఎఫ్ పంచాయతీలుగా ఎంపిక చేశామని తెలిపారు. ఇందులో ఇప్పటికే సర్వే పూర్తి చేశామని, 3,076 మరుగుదొడ్లలో వంద మరుగుదొడ్లను ఇప్పటికే పూర్తి చేసినట్టు గుర్తించామన్నారు. మిగిలిన 2,976 మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీడీవో, ఏపీవో, ఈసీ ఒక్కొక్కరు మూడు పంచాయతీల చొప్పున బాధ్యతగా తీసుకుని ప్రారంభించనున్నట్టు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు వారికి కేటాయించిన పంచాయతీలలో పనిచేయించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రెడ్డి సురేష్‌కుమార్, ఈసీ సుధాకర్, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్యామ్‌సుందర్

దిగుబడులు సాధించే పంటలపై దృష్టి

గరుగుబిల్లి: అధిక దిగుబడులు సాధించే పంటలపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి నైరా విద్యార్థినులకు సూచించారు. మంగళవారం గ్రామల సమాచారానికి శ్రీకాకుళానికి చెందిన వ్యవసాయ విద్యార్థినులు తహసీల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రెవప్ కార్య క్రమంలో భాగంగా 5 నెలల పాటు ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించనున్నట్లు విద్యార్థినులు కె.లావణ్య, టి.సంతోషి, ఎన్.జ్యోష్న, వి.శ్రీలక్ష్మి, కె.సౌమ్యశ్రీ తెలిపారు. కేవీకే రస్తాకుంటుబాయి శాస్త్రవేత్తలు సూచనల మేరకు ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలు, నిర్వహణలో లోపాలు, నూతన సాగు పద్ధతులు, అధిక ప్రాధాన్యతిచ్చే పంటలు, వివరాలను రైతుల నుంచి సేకరిస్తున్నట్టు చెప్పారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న నైరా విద్యార్థినులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

కేఆర్ఎన్ వలస (గరుగుబిల్లి): పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా దృష్టి సారించాలని ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. మంగళవారం సుంకి, కొట్నానరామినాయుడువలసలో ఉపాధి హామీ వేతనదారులతో రహదారులు, కాల్వలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వారానికి రెండు రోజులు విధిగా గ్రామాల్లో నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంభ శశిభూషణరావు, ఉప సర్పంచ్ పాతినాయుడు, క్షేత్ర సహాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

కేంద్రాలు సక్రమంగా నిర్వహించండి

అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. సుంకి, కేఆర్ఎన్ వలసలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలకు ప్రార్థనా సమయానికి ముందే హాజరుకావాలన్నారు.



పారిశుధ్యం పనులనులు చేస్తున్న ఉపాధి వేతనదారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

సంప్రదాయాల పరిరక్షణకే..

నుంచి ప్రత్యేక బస్సుల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి గిరిజనులను తీసుకువస్తున్నామన్నారు. గిరిజన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రంగాల్లో బహుముఖ ప్రజ్ఞ చూపిన గిరిజనులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. వివిధ పథకాలకు సంబంధించి యూనిట్ల పంపిణీని కూడా చేపడుతున్నామని తెలిపారు. గిరిజన సంస్కృతి, ఆచారాలు, కళలపై చర్చ ఉంటుందన్నారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహణకు రాష్ట్ర మంత్రులతో పాటు కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, జిల్లాకు చెందిన సుజయ్‌కృష్ణ రంగారావు, జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను, జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతీరాణి, తదితరులను ఆహ్వానించినట్లు చెప్పారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గిరిజన సంఘాలు, గిరిజన ప్రజాప్రతినిధులతో కొద్దిరోజులుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు, సలహాలను తీసుకున్నామన్నారు.

కన్నపేగుకు ఇంత శిక్షా?

లేదు. ఒకరిపై ఒకరు పోలీసు కేసులు పెట్టుకున్నారు. అవి ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నాయి. ఒకే వీధిలో వేర్వేరుగా ఉంటున్నారు. పెద్ద కుమారుడు గణపతి వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నాడు. కేసు వాయిదా కోసం వెళ్లిన తల్లి మంగళవారం కోర్టునుంచి ఇంటికి వచ్చేటప్పటికి కుమారుడు వసతి గృహం నుంచి వచ్చేసి తండ్రి వద్దకు వెళ్లినట్టు ఇరుగు పొరుగు వారు చెప్పారు. కోపానికి గురైన తల్లి కుమారుడికి కబురు పెట్టింది. గణపతి వచ్చిన వెంటనే నిలదీసింది. తాను కోర్టుల చుట్టూ తిరిగి చదివిస్తుంటే వసతిగృహం నుంచి వచ్చేసి తండ్రి దగ్గరకు వెళతావా అంటూ ఆవేశంతో ఊగిపోయింది. చితకబాది ఇంకా కోపం చల్లార్చుకోలేక పొయ్యిలో అట్లకర్రను కాల్చి బుగ్గపైన, చేతుల పైనా వాతలు పెట్టింది. దీనిని భరించలేక దగ్గరుంటే చంపేస్తుందేమోనన్న భయంతో పరుగులు పెట్టాడు. తండ్రివద్దకు చేరుకుని జరిగిన విషయాన్ని చెప్పారు. తండ్రి మురళితో కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాలుడి చెప్పిన వివరాలను రికార్డు చేశాక వైద్య సేవల కోసం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి సీఐ నరసింహమూర్తి పంపించారు. అనంతరం బాలుడు తండ్రి మురళి ఫిర్యాదు మేరకు తల్లి సీతపై ఐపీసీ 324 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు.



బాలుడితో మాట్లాడుతున్న సీఐ

పందెం రాయుళ్లపై నిఘా

నంద్యాల ఎన్నికల నేపథ్యంలో బెట్టింగ్‌కు అవకాశం

అప్రమత్తమైన పోలీసులు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో అక్కడి గెలుపుపై తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్‌లు జరుగుతున్నట్టు తెలిసి పోలీసులు అలెర్ట్ అయ్యారు. జిల్లా పోలీసులకు కూడా సమాచారం అందడంతో బెట్టింగు రాయుళ్లపై నిఘా వేశారు. ఎక్కడెక్కడ పందాలకు అవకాశం ఉందో ఆరా తీస్తున్నారు. గతంలో ఇంటర్ నేషనల్ క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదై నందున పాత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నిఘా పెంచారు. నంద్యాల ఉప ఎన్నిక విషయంలో బెట్టింగ్‌లకు ఇంటర్ నేషనల్ బెట్టింగ్, బుకీ కృష్ణ సింగ్ రంగంలోకి దిగినట్లు పోలీసులు అనమానిస్తున్నారు. గతంలో ఈయనతో సంబంధాలున్న వారి గురించి పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. 2014-15లో క్రికెట్ బెట్టింగ్‌లు దేశ వ్యాప్తంగా కుదిపేశాయి. ఆ సమయంలో విజయనగరం జిల్లాలో కూడా ఆ మూలాలను పోలీసులు కనుగొన్నారు. అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ మూలాలను పట్టుకోవటమే కాక కేసులు నమోదు చేశారు. అప్పట్లో దంతులూరి లక్ష్మీపతి రాజు విజయనగరం పట్టణ శివారు జమ్ము ప్రాంతంలో పట్టుబడ్డాడు. ఈయనతో పాటు మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి ఖరీదైన నాలుగు ల్యాప్ టాప్‌లు, 35 సెల్ ఫోన్లు, రెండు కార్లు, మూడు బైక్‌లు స్వాధీనం చేసు కున్నారు. బుకీలతో మాట్లాడేందుకు వీలుగా ఉపయోగించిన క్రికెట్ ఆన్‌లైన్ సెటాప్ బాక్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసులు జిల్లాలోని విజయనగరం, పార్వతీపురం, గజపతినగరంలో నమోదయ్యాయి. ఇపుడు కూడా బెట్టింగ్‌కు ఉన్న అవకాశాలు, వ్యక్తులు, స్థలాలపై పోలీసులు నిఘా పెట్టారు.

స్వచ్ఛత వైపు మరో అడుగు

పారిశుధ్య సమస్యలకు చెక్ పెట్టే ప్రణాళిక

అధికారులకు పల్లెల దత్తత

వారానికి ఒకటి లేదా రెండు గ్రామాల బాధ్యతలు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

పల్లెల్లో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అవి పూర్తిస్థాయిలో ఫలితాలివ్వడం లేదు. గ్రామాల్లో స్వచ్ఛతపై అధికారులు దృష్టి పెట్టకపోవడం.. స్థానికులు అంతగా సహకరించకపోవడం.. చెత్త అంతా ఒకే చోట వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడం.. తదితర కారణాలతో పల్లెల్లో పరిశుభ్రత కానరావడం లేదు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టినా అవన్నీ మొక్కుబడి తంతుగానే మిగులుతున్నాయి. చుట్టం చూపుగా వచ్చే అధికారులు అప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వడం.. ఆ తర్వాత మిన్నకుండిపోవడం జరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్త ప్రణాళిక సిద్ధం చేసింది. అధికారులకు గ్రామాలను దత్తత ఇచ్చి ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టించి స్వచ్ఛగ్రామాలుగా తీర్చి దిద్దాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మండల అభివృద్ధి అధికారి, ఈవోపీఆర్‌డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వారానికి ఒకో పంచాయతీని దత్తగా అప్పగించనుంది. జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారికి వారంలో రెండు గ్రామాలను దత్తతగా తీసుకుని పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా ఇప్పటికే కలెక్టర్ వివేక్ యాదవ్ జిల్లా పంచాయితీ అధికారికి, మండలాభివృద్ధి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆదేశాలను పక్కాగా అనుసరిస్తే వారంలో 106 పంచాయతీలు పరిశుభ్రంగా తయారుకానున్నాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 920 గ్రామ పంచాయతీలూ పూర్తయ్యాక మళ్లీ రెండో విడతగా మొదట చేపట్టిన పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టాలి. రొటేషన్ పద్ధతిలో నిరంతరాయంగా ప్రక్రియ జరగాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏం చేస్తారు?

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానికులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కొంతమంది కార్మికులను ఏర్పాటు చేసుకుని గ్రామంలోని మురుగు కాల్వల్లోని పూడికను తొలగిస్తారు. చెత్త చెదారం లేకుండా ఊడ్పించే చర్యలు చేపడతారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, తాగునీటి శుద్ధికి కోరినేషన్ చేస్తారు.

ఐవీఆర్‌ఎస్‌తో నిఘా

దత్తత తీసుకున్న అధికారి ఆ మండలంలో ఏదో ఒక గ్రామంలో పరిశుధ్య పనులు చేపట్టని పక్షంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు. సస్పెండ్ చేసినా ఆశ్చర్యపోనక్కరలేదు. పారిశుధ్య పనులు చేపట్టినదీ లేనిదీ తెలుసుకునేందకు ఐవీఆర్‌ఎస్ విధానాన్ని ఉపయోగిస్తారు. ఇంటరేక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవీఆర్‌ఎస్) ద్వారా గ్రామంలోని వ్యక్తుల ఫోన్‌కు వాయిస్ కాల్ వస్తుంది. పారిశుధ్య పనులు జరిగినదీ లేనిదీ చెప్పాలి. పనులు జరగనట్లు సమాచారం వస్తే పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈవిధంగా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పంచాయతీ రాజ్ శాఖ నిర్ణయించింది. గాంధీ జయంతి అయిన అక్టోబర్-2 నుంచి ఈ విధానాన్ని పక్కాగా అమల్లోకి తీసుకువస్తారు.



త్వరలో ఇలాంటి పరిసరాలు ఉండకపోవచ్చు

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	73
విత్‌స్కిన్	110	122
స్కిన్‌లెస్	120	144

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.

సందడే సందడి


ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తుపూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

స్వచ్ఛభారత్ మిషన్ అమలు అద్భుతం

● కర్ణాటక బృందం కితాబు ● జిల్లాలో పర్యటన ● మరుగుదొడ్ల నిర్మాణంపై ఆరా



పులిగుమ్మిలో పర్యటిస్తున్న కర్ణాటక అధికారుల బృందం



కలెక్టర్ వివేక్ యాదవ్‌తో చర్చిస్తున్న బృంద సభ్యులు

(విజయనగరం - (ఆంధ్రజ్యోతి) /బొండపల్లి/ పార్వతీపురం)

జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పథకం అద్భుతమని కర్ణాటక బృందం కితాబు ఇచ్చింది. కర్ణాటక రాష్ట్రం బాగల్‌కోట్ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వీణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రత్యేకాధికారి నందిని, ఐఏఎస్ అధికారులు అశ్వతి, మహంతేస్, వికాస్, ఉమాదేవి ఇతర 13 మంది అధికారుల బృందం మంగళవారం విజయనగరం జిల్లాలో పర్యటించింది. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కలిసి స్వచ్ఛభారత్ మిషన్‌పై చర్చించారు. ఈ సందర్భంగా బాగల్‌కోట్ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వీణ మాట్లాడుతూ, మార్చి నెలలో వంద గంటల్లో పది వేల మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి, జిల్లా ప్రతిష్ట జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారని, మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ అభినందించడం జిల్లావాసులకు గర్వకారణమని కొనియాడారు. జిల్లాలో అమలు చేస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాల విధానాలపై కర్ణాటకలో అమలు చేస్తామని బృంద సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఆర్ఎస్ రాజకుమార్, జడ్పీ సీఈవో టి.అనిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్‌వీ రమణమూర్తి, ఈఈ టి.గాయత్రిదేవి పాల్గొన్నారు.

అనంతరం బొండపల్లి మండలంలోని ఓడీఎఫ్ గ్రామమైన గిట్టుపల్లి గ్రామాన్ని కర్ణాటక బృందం పర్యటించింది. ఈ సందర్భంగా బహిరంగ మలమూత్ర విసర్జనలేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను మండల ప్రత్యేకాధికారి కేబీటీ సుందరి, ఎంపీడీవో ఎం.ప్రకాశరావులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పార్వతీపురం మండలం పులిగుమ్మి గ్రామంలో పర్యటించారు. జిల్లాలో 100 గంటల్లో 10 వేలు మరుగుదొడ్లు నిర్మించిన తీరును పరిశీలిస్తున్నట్టు వారు తెలిపారు. రూ.15 వేలుతో మరుగుదొడ్ల నిర్మాణం, ముందుగా లబ్ధిదారులకు అడ్వాన్సు రూపంలో స్త్రీనిధి నిధులు మంజూరు తదితర అంశాలపై ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశతో చర్చించారు. అలాగే స్థానిక మహిళలతో కాసేపు ముచ్చటించారు. డ్వాక్రా సంఘాల నిర్వహణ, స్త్రీనిధి రుణ మంజూరు తదితర అంశాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి.సుదర్శనదొర, జడ్పీ సీఈవో అనిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రీదేవి, ఎంపీడీవో కె.కృష్ణారావు తదితరులు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

లక్కవరపకోట: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన చందులూరు జడ్పీ పాఠశాలకు చెందిన డి.సతీష్‌ను మంగళవారం హెచ్ఎం నాగేశ్వరరావు అభినందించారు. జట్టును ప్రథమ స్థానంలో నిలపడంలో సతీష్ ఉత్తమ ప్రతిభ చాటరని కొనియాడారు. అలాగే బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న సోములమ్మ, శ్రావణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు సూరిదేవుడమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లికి బెంగుళూరు పుష్పాల అలంకరణ

రింగురోడ్డు: విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద గల వనం గుడిలో కొలువుదీరిన పైడితల్లి అమ్మవారికి మంగళవారం బెంగుళూరు పుష్పాలతో అలంకరణ చేశారు. వేకువజాము నుంచే అర్చనలు, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అలాగే చదురు గుడిలో గల అమ్మవారిని యాపిల్ పండ్లతో అలంకరించారు. పంచామృతాభిషేకాలు, పసుపు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు గావించారు. అలాగే భక్తులు అమ్మవారిని వేకువజాము నుంచే బారులుదీరి, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భానురాజా, అర్చకులు దూసి కృష్ణమూర్తి, వెంకటరమణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



పుష్పాల అలంకరణలో అమ్మవారు

వర్మీ కంపోస్టు యార్డు నిర్వహణ క్యూబ్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్‌కు అప్పగింత



చైర్‌పర్సన్ అచ్యుతవల్లితో మాట్లాడుతున్న అధికారులు

బొబ్బిలి: పట్టణంలో నిర్వహిస్తున్న వర్మీ కంపోస్టు యార్డు నిర్వహణ బాధ్యతను గుంటూరుకు చెందిన క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్‌కు అప్పగిస్తున్నట్టు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం సంస్థ డైరెక్టర్ రాజాసాహెబ్ సభ్యురాలు ఎ.దీపిక ఆధ్వర్యంలో బృందం బొబ్బిలి కంపోస్టు యార్డును పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కంపోస్టు యార్డు నిర్వహణలో బొబ్బిలి మున్సిపాల్టీ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని, ఇక నుంచి నిర్వహణ బాధ్యతలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి మాట్లాడుతూ, చెత్త సేకరణ తరలింపు మాత్రం మున్సిపాల్టీ చూసుకుంటుందని, అయితే కంపోస్టును తయారుచేసే బాధ్యత క్యూబ్ సంస్థ చూస్తుందని చెప్పారు. గతంలో సేకరించిన చెత్తతో 60 శాతం వర్మీకంపోస్టు తయారు చేయగా, 40 శాతం వృథా అయ్యేది అని, ఇక నుంచి అలా కాకుండా ఒక శాతం వ్యర్థాలను పారవేసి, 99 శాతం వర్మీ కంపోస్టు తయారు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదూతల పాత్ర కీలకం

విజయనగరం - (ఆంధ్రజ్యోతి): జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దటానికి ఉద్యమ స్ఫూర్తితో కృషి చేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో స్వచ్ఛదూతలు, తాపీమేస్త్రీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛదూతల పాత్ర కీలకం అని, బహిరంగ మలవిసర్జన వల్ల సంభవించే నష్టాలు, సమస్యలు వివరించి, మరుగుదొడ్ల నిర్మాణంపై చైతన్యపర్చాలని సూచించారు. అక్టోబర్ 2 నాటికి ఎంపిక చేసిన 336 గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సహకరించాలన్నారు. నిధులకు కొరత లేదని, అవసరమైన గ్రామాలకు స్త్రీశక్తి రుణాలు అందజేస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. బహిరంగ మలవిసర్జన అనాగరికమని, ఆత్మ గౌరవానికి ఆటంకం, అభద్రత అని తెలిపారు. పరిసరాలు, వాతావరణం, నీరు కలుషితమై రోగాలు సంభవిస్తాయన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్వచ్ఛదూతలకు ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తికి రూ.వంద చొప్పున ప్రోత్సాహన్ని అందించనున్నట్టు ప్రకటించారు. 6 నెలల పాటు మరుగుదొడ్లు వినియోగిస్తే మరో రూ.50 అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్‌వీ రమణమూర్తి, బాపట్ల ఈవోపీఆర్‌డీ మాధురి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన అధికారులు, తాపీమేస్త్రిలు

'క్విట్ ఇండియా'కు 75 ఏళ్లు



75 సంఖ్య ఆకృతిలో విద్యార్థులు

నారాయణప్పవలస (బొబ్బిలి రూరల్): స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా 1942లో చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమానికి మంగళవారం నాటి 75 ఏళ్లు పూర్తి అయింది. ఈ మేరకు నారాయణప్పవలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మైదానంలో 75 సంఖ్య ఆకృతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జేసీ రాజు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమంలో నిర్వహించిన మహాత్మా గాంధీతో పాటు పలువురు జాతీయ నాయకులు భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు పలు ఉద్యమాలు చేపట్టారని, అందులో ఒకటి క్విట్ ఇండియా ఉద్యమం అని తెలిపారు. బ్రిటీష్ పాలకులు దేశాన్ని విడిచి వెళ్లాలని డూ ఆర్ డై అనే నినాదంతో ఉద్యమం చేపట్టారని గుర్తు చేశారు. జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం రాజు పిలుపునిచ్చారు.

నిరుత్సాహంలో అధికారులు

జె.రంగరాయపురం (బొబ్బిలి రూరల్): జె.రంగరాయపురం మంగళవారం కలెక్టర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో కర్ణాటక ఐఏఎస్ అధికార బృందం పర్యటన చేస్తారని తెలిసి, అధికారులు గ్రామాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దారు. తీరా గ్రామానికి వస్తామన్నా కర్ణాటక ఐఏఎస్ బృందం అనివార్య కారణాల వల్ల కార్యక్రమాన్ని రద్దు చేయడంతో అధికారులు నిరుత్సాహంలో పడిపోయారు. 100 గంటల్లో 100 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన గ్రామాన్ని చూస్తే ఎలా బృందం స్పందిస్తాదో అనుకున్న అధికారులకు చుక్క ఎదురైంది.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వండి

● ఎంపీపీ నర్సుపల్లి పార్వతి ● వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

తెర్లాం: ఎంపీపీ నర్సుపల్లి పార్వతీ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. ముందుగా కవిరాయనివలస సర్పంచ్ పెదిరెడ్ల సత్యనారాయణ ఎంపీపీ, ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. చేసిన పనులకు రికార్డింగ్ గాని, ఓఎంఆర్ ఓచర్‌లు ఇవ్వకుండా ఇష్టమొచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనికి స్పందించిన ఎంపీడీవో భానుమూర్తి మాట్లాడుతూ, సర్పంచ్ చేసిన పనులకు కార్యదర్శి రికార్డింగ్ చేయకుంటే.. అతనిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కూనాయవలస, నందబలగ, వెలగవలస, పలు గ్రామాల సర్పంచ్‌లు విద్యుత్ సమస్యలపై మండిపడ్డారు. ఇటీవల బాధ్యతలు చేపట్టడం వల్ల సమస్యలు నా దృష్టికి రాలేదని, ఇకమీదట ఎలాంటి సమస్యలు రాకుండా పరిష్కరిస్తామని విద్యుత్ ఏఈ రామారావు బదులిచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్యరావు మాట్లాడుతూ, తాగునీటి పథకాలు ప్రతి 15 రోజులకొకసారి పరిశుభ్రం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. అనంతరం వ్యవసాయం, వైద్యం, ఉపాధి, వెలుగు, పశువైద్యం, పలు శాఖలపై అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ జి.చంద్రకళ, జడ్పీటీసీ నర్సుపల్లి వెంకటరామలక్ష్మి, ఎంపీడీవో ఎ.భానుమూర్తి, తహసీల్దార్ ఎ.సుభాష్ బాబు, ఏపీవో కర్రి కేశవరావు, మండల సభ్యులు పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న సర్పంచ్ సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ఈశ్వరరావు

మహిళా సంఘాలను బలోపేతం చేయండి

బొబ్బిలి రూరల్: గ్రామ మహిళా సమాఖ్య సంఘాలు బలోపేతం చేయాలని ఏపీఎం ఈశ్వరరావు సూచించారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో గ్రామ మహిళా సంఘాలతో అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఎస్సీ, ఎస్టీ రుణాలు సద్వినియోగం చేసుకుని, రికవరీలు శతశాతం అయ్యేలా కృషి చేయాలన్నారు. మొక్కలు నాటుడం, పండ్ల తోటల పెంపకం, పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. చంద్రన్న బీమా, అభయహస్తం సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



బొబ్బిలి: వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రవి హెచ్చరించారు. మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలిలో ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ లేని వాహనాలు, అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఆటోలకు అపరాధ రుసుం విధించి, హెచ్చరించారు. సంబంధించిన కాగితాలు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

ఒకే టీకాతో రెండు వ్యాధుల నిర్మూలన

కోమటిపల్లి(బొబ్బిలి రూరల్): కోమటిపల్లిలో జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా పరిశీలకుడు డాక్టర్ వెంకటరెడ్డి ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఆర్ టీకా రుబెల్లా, తట్టు వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుందని, శరీరంలో ఎటువంటి రుగ్మతలు ఉన్న నివారణమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పక్కి వైద్యాధికారి ప్రజ్ఞ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు

బొబ్బిలి: విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు ఈ పోటీతత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం నాయకత్వ లక్షణాలు అనే అంశంపై నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గోన చంద్రశేఖర్, జోనల్ డీన్ మురళీధర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న డీఎస్పీ

ఆధునిక విధానాలతో అధిక దిగుబడులు

రామభద్రపురం: ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి అనురాధపండా తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రొంపల్లి, సీతారాంపురం గ్రామాల్లో రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించారు. వరుస నాట్లు విధానంతో వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చునని, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు, కషాయాలు తయారు చేసుకుని వినియోగించాలన్నారు. పత్తి పంట పూత దశలో బోరాన్ పిచికారీ చేయడం వల్ల ఆకు ముడత లేకుండా కాయ పక్వానికి వస్తుందన్నారు. మొక్కజొన్నకు 45 రోజులకోసారి బోరాన్ పిచికారీ చేస్తే మొక్కజొన్న కండె ఏపుగా పెరుగుతుందన్నారు. ఎరువులు, విత్తనాలు ఆధార్ నెంబర్ ఆధారంగా బయోమెట్రిక్ విధానంలో పంపిణీ చేస్తున్నామన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేసుకోవాలన్నారు. వరి పంట గట్టుపై కంది పంట విత్తుకోవాలని సూచించారు.

జీఎస్ పురం (బొబ్బిలి రూరల్): జీఎస్ పురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో శ్యాం సుందరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యంత్రాలతో వరినాట్లు విధానంపై అవగాహన కల్పించారు. ఈ విధానంతో భూసారం పెరిగి, పిలకలు అధికంగా పుట్టి, వరిదుబ్బు బాగా చేస్తుందన్నారు. గాలి, వెలుతురు తగులుతుందన్నారు. అలాగే చీడపురుగులు, తెగుళ్ల ఆశించే ప్రమాదం తగ్గుతుందన్నారు. నత్రజని, భాస్వరం కోసం జీవ ఎరువులు వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బి.జోగినాయుడు, డీటీఎం జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.


మిర్తివలసలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

భూముల్లో జింక్ లోపం

చీపురుపల్లి రూరల్: మూడేళ్లలో చేసిన భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా మండలంలోని నేలల్లో జింక్ లోపం ఉన్నట్టు తేలిందని వ్యవసాయాధికారి ఎస్.రవీంద్రనాథ్ తెలిపారు. రామలింగపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా వాడాల్సిన సూక్ష్మ పోషకాలు శతశాతం రాయితీపై రైతులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ పోషకాల వినియోగం వల్ల నేల సారం పెరుగుతుందని చెప్పారు. అనంతరం రాయితీకి అవసరమైన అనుమతి పత్రాలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది పాపినాయుడు, ఎంపీఈవో జరజాన అనూష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగారావు బహుదూర్ జయంతి

బొబ్బిలి: బొబ్బిలి రాజాసాహెబ్ స్వర్గీయ రాజా ఆర్‌వీజీకే రంగారావు బహుదూర్ జయంతి మంగళవారం బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించారు. యువరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన జయంతి వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా కోటలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, 102 మంది రక్తదానం చేశారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ, తన తండ్రి రంగారావు బహుదూర్ బొబ్బిలి పరిసర ప్రాంతాలతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, పేదల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. అలాగే బొబ్బిలి సంస్థానం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు సొంత డబ్బులతో పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, వైస్ చైర్మన్ రమేష్ నాయుడు, టీడీపీ నాయకులు తూముల భాస్కరరావు, రౌతు రామ్మూర్తి నాయుడు, రాంబార్కి శరత్, తెంటు శివప్పలనాయుడు, పువ్వల శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు ఏగిరెడ్డి శ్రీధర్, సుంకరి సాయిరమేష్, రెడ్డి వెంకటలక్ష్మీప్రసాద్, అజ్జరాపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువత

రూ.200 దాటిన విక్రయానికి బిల్లు తప్పనిసరి

చీపురుపల్లి: వ్యాపారస్థులు రూ.200 దాటి విక్రయాలు జరిపితే వినియోగదారుడికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని రాష్ట్ర జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌లు నేతాజీ, జానాదేవ్ సూచించారు. మంగళవారం పట్టణ వైశ్యవర్తక సంఘం భవనంలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం వ్యాపారస్థులకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్ హరీష్ వ్యాపారస్థులకు జీఎస్టీ, ఏయే సరుకులపై టాక్స్‌లు, ఆన్‌లైన్ వేబిల్లులు తీసుకోవడం, సరుకుల అమ్మకాలు, నిల్వలు అప్‌లోడ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం డీఏసీలు మాట్లాడుతూ, ప్రతి అమ్మకాలపై బిల్లులు ఇవ్వడం వల్ల ట్యాక్స్ నిర్ధారించవచ్చని, వినియోగదారుడికి బిల్లు ఇవ్వకపోతే మొదటి సారి రూ.10 వేలు, రెండోసారి రూ.25 వేలు అపరాధ రుసుం విధిస్తామని చెప్పారు. రూ.50 వేలు దాటి రవాణా చేస్తున్న పనులు కలిగిన వస్తువులకు తప్పనిసరిగా వేబిల్లు ఆన్‌లైన్‌లో తీసుకోవాలని తెలిపారు. జీఎస్టీ పరిధిలో లేనివాటికి, ట్యాక్స్ అవసరం లేని వాటికి వేబిల్లులు ఉండాల్సిన అవసరం లేదన్నారు. జీఎస్టీ కారణంగా ఆన్‌లైన్ రిటర్న్‌లు ఇంకా దాఖలు చేయనివారు జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన సెప్టెంబరు 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకుని, ట్యాక్స్ కట్టుకోవచ్చని చెప్పారు.

సమాచారం

● నేడు ఇంటర్వ్యూలు

రామభద్రపురం: వివిధ కార్పొరేషన్‌ల రాయితీ రుణాలకు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులకు బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో అప్పలరాజు తెలిపారు. వివిధ బ్యాంకర్లు, కార్పొరేషన్‌ల ప్రతినిధులు హాజరై, లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు.

● నేడు చలో కలెక్టరేట్

తెర్లాం: రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ నాయకుడు ఎస్.గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి రైతులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

గ్యాస్ సమాచారం

గత నెల 7న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 8న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- నక్షత్రం
శ్రీవాసవి	- దర్శకుడు
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- గ్రీన్‌కార్డు
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

ముగిసిన బీసీ రుణాల ఇంటర్వ్యూలు

చీపురుపల్లి: గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న బీసీ లబ్ధిదారులకు రుణాల మంజూరు కోసం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న బ్యాంకుల ప్రతినిధులు లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లు గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.200 దాటిన విక్రయానికి బిల్లు తప్పనిసరి

● ప్రతి ఒక్కరికీ జీఎస్టీపై అవగాహన ఉండాలి ● డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు నేతాజీ, జానాదేవ్

చీపురుపల్లి: వ్యాపారస్థులు రూ.200 దాటి విక్రయాలు జరిపితే వినియోగదారుడికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని రాష్ట్ర జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు నేతాజీ, జానాదేవ్ సూచించారు. మంగళవారం పట్టణ వైశ్యవర్తక సంఘం భవనంలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం వ్యాపారస్థులకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్ హరీష్ వ్యాపారస్థులకు జీఎస్టీ, ఏయే సరుకులపై టాక్స్, ఆన్‌లైన్ వేబిల్లులు తీసుకోవడం, సరుకుల అమ్మకాలు, నిల్వల అప్‌లోడ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం డీఏసీలు మాట్లాడుతూ, ప్రతి అమ్మకాలపై బిల్లులు ఇవ్వడం వల్ల ట్యాక్స్ నిర్ధారించవచ్చని, వినియోగదారుడికి బిల్లు ఇవ్వకపోతే మొదటి సారి రూ.10 వేలు, రెండో సారి రూ.25 వేలు అపరాధ రుసుం విధిస్తామని చెప్పారు. రూ.50 వేలు దాటి రవాణా చేస్తున్న పనులు కలిగిన వస్తువులకు వేబిల్లు ఆన్‌లైన్‌లో తీసుకోవాలని తెలిపారు. జీఎస్టీ పరిధిలో లేనివాటికి, ట్యాక్స్ అవసరంలేని వాటికి వేబిల్లులు ఉండాల్సిన అవసరం లేదన్నారు. జీఎస్టీ కారణంగా ఆన్‌లైన్ రిటర్న్స్ ఇంకా దాఖలు చేయని వారు జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన సెప్టెంబరు 20వ


సమావేశంలో మాట్లాడుతున్న నేతాజీ, హాజరైన వ్యాపారులు

తేదీలోగా ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకుని, ట్యాక్స్ కట్టుకోవచ్చని చెప్పారు. రూ.20 లక్షల నుంచి రూ.75 లక్షల లోపు వ్యాపారం చేసేవారు కాంపోజిట్ స్కీమ్ (టీవోటీ)లో ఉంటారని, రూ.76 లక్షల దాటిన వారు వ్యాట్ పరిధిలోకి వస్తారని తెలిపారు. గతంలో ఇతర రాష్ట్రాల్లో సరుకులు కొనుగోలు చేసి, మన రాష్ట్రానికి రావాల్సిన ఇన్‌పుట్ ట్యాక్స్ వసూలు చేసేవారని, ఆ ట్యాక్స్ మనకు ఇచ్చేవారు కాదని, జీఎస్టీ వల్ల తప్పనిసరిగా ట్యాక్స్ ఇవ్వవలిసిన ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ జీఎస్టీపై అవగాహన కలిగి ఉండాలని, ఇంకా సందేహాలు ఉంటే తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ సదస్సులో జీఎస్టీవో సింహాద్రి, ప్రాక్టీషనర్లు ఆర్.రవికుమార్, ఆర్.శివప్రసాద్, వైశ్యవర్తక సంఘం ప్రతినిధులు తంగుడు రామకృష్ణ, సోమిశెట్టి శ్రీనివాసరావు, కింతలి మధు తదితరులు పాల్గొన్నారు.


బాబాకు పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా బాబా మందిరం వార్షికోత్సవం

గుర్ల: గూడెం గ్రామంలో మంగళవారం సాయిబాబా మందిర వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు బారులుదీరి, బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తి గీతాలను ఆలపించారు. నృత్య ప్రదర్శన సాయిభజన, పల్లకి మోత అన్నదానం చేపట్టారు. అలాగే ఎమ్మెల్యే కిమిడి మృణాళినితోపాటు వైసీపీ నాయకులు మజ్జి శ్రీనువాసరావు, బెల్లాన చంద్రశేఖర్‌లు సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తోట వెంకటరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

గుర్ల: ప్రభుత్వ మంజూరు చేసిన మొదటి విడత ఎన్టీఆర్ గృహాలను ఈనెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ పి.రఘురాం ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. 2016 -17 సంవత్సరానికి నియోజక వర్గంలో నాలుగు మండలాలకు ఒక్కొక్క మండలానికి 312 ఇళ్లు చొప్పున మంజూరు చేశారని, గుర్ల మండలానికి అదనంగా మరో 400 ఇళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో చేసిన పల్స్ సర్వేలో భాగంగా మూడు వేల ఇళ్లు అవసరమని గుర్తించామని, వీటికి సంబంధించి గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ అనంతరం మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. 2017-18, 2018 -19 సంవత్సరానికి గాను నియోజక వర్గానికి 2200 ఇళ్లు మంజూరు చేశామన్నారు. వచ్చేనెల 5 నాటికి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ డీఈఈ వి.శ్రీనువాసరావు, ఏఈ ఆచారి, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి కుమ్మరి కాలనీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. సర్పంచ్ మీసాల సరోజిని ఆదేశాల మేరకు సీసీ రోడ్లుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనువాసరావు మాట్లాడుతూ, పట్టణంలో పిచ్చిమొక్కలు పెరగడం వల్ల దోమలు బెడద ఎక్కువగా ఉండి, వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు పట్నాన ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాము పాల్గొన్నారు.

భూముల్లో జింక్ లోపం

చీపురుపల్లి రూరల్: మూడేళ్లలో చేసిన భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా మండలంలోని నేలల్లో జింక్ లోపం ఉన్నట్టు తేలిందని వ్యవసాయాధికారి ఎస్.రవీంద్రనాథ్ తెలిపారు. రామలింగపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా వాడాల్సిన సూక్ష్మ పోషకాలు శతశాతం రాయితీపై రైతులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ పోషకాల వినియోగం వల్ల నేల సారం పెరుగుతుందని చెప్పారు. అనంతరం రాయితీకి అవసరమైన అనుమతి పత్రాలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది పాపినాయుడు, ఎంపీఈవో జరజాన అనూష తదితరులు పాల్గొన్నారు.


రాయితీ పత్రాలు అందజేస్తున్న సిబ్బంది

పిల్లల ఆరోగ్య భద్రతకు ఎంఆర్ వ్యాక్సిన్

చీపురుపల్లి రూరల్: పిల్లల ఆరోగ్య భద్రత కోసం ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కర్లాం పిహెచ్‌సీ వైద్యాధికారి అర్చనాదేవి సూచించారు. మంగళవారం అలజంగి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒకే వ్యాక్సిన్‌తో రెండు ప్రాణాతంకమైన వ్యాధుల నుంచి పిల్లలకు పూర్తి రక్షణ కల్పించవచ్చునన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు గల చిన్నారులు వేయించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘుమండ రమణమ్మ, హెచ్‌ఎం పి.రవికిషోర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గరివిడి: తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు సోమవారం గదబవలస ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీకా వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎన్.బలరాం మాట్లాడుతూ, 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు గల చిన్నారులు టీకాలు వేసుకోవాలన్నారు.

చీపురుపల్లి: ఒక టీకాతో ప్రాణాంతక వ్యాధులు దూరమవుతాయని, పిల్లలు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలని ఎంపీపీ రౌతు కాంతమ్మ తెలిపారు. మంగళవారం జి.అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు


జి.అగ్రహారంలో వ్యాక్సిన్ వేయిస్తున్న ఎంపీపీ కాంతమ్మ

ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, టీకా వేయడం వల్ల పిల్లల్లో చురుకుదనం పెరిగి, బ్రెయిన్‌ట్యూమర్, ఇతర వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవిరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

చీపురుపల్లి: పట్టణంలోని వంగపల్లిపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఆర్.గోపాలరావు, కె.ఏసురత్నంలను మంగళవారం ఉపాధ్యాయ సంఘ నాయకులు సన్మానించారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు, భూపతి, పీఆర్టీయూ నాయకులు గంగుపల్లి సత్యన్నారాయణ, రవీంద్రనాయుడు పాల్గొన్నారు.

మెరకముడిదాం: సాతంవలస గ్రామ పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు బి.నాగేశ్వరావు, టి.శంకర్రావులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆల్తి రాంబాబు మాట్లాడుతూ, సాతంవలస పాఠశాల అభివృద్ధికి శ్రమించారని, బదిలీపై వెళ్తున్న పాఠశాలను సైతం విజయబాటలో నడిపించాలని కోరారు. యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టీవీవీఎల్ నరసింహ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి, గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఆర్.సింహాద్రి, హెచ్‌ఎం పాపారావు, జోజమ్మ పాల్గొన్నారు.


సాతంవలసలో ఉపాధ్యాయులకు సన్మానం

పది పంచాయతీ భవనాల మంజూరు

గుర్ల: మండలంలోని పది పంచాయతీలకు నూతన భవనాలు మంజూరైనట్టు టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రూ.15 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో భవనాలు నిర్మిస్తామన్నారు. తెట్టంగి, కొండగండ్రెడు, కెల్ల, ఆనందపురం, జమ్ము, పకీరుకిత్తలి, కలవచర్ల, పాలవలస, వల్లాపురం, జమ్ముపేట గ్రామాలకు భవనాలు మంజూరయ్యాయి.

యువజనోత్సవాలను విజయవంతం చేయండి

చీపురుపల్లి: యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10న విజయనగరంలో నిర్వహించనున్న యువజనోత్సవాలను విజయవంతం చేయాలని ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. మహరాజా అటానమస్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతాయని, ఉత్సవాల్లో వివిధ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పోటీలకు 15 ఏళ్ల నుంచి 29 ఏళ్ల లోపు వారు అర్హులని, మూడు ఫొటోలు, 10వ తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరుకావాలని కోరారు.

పాఠశాలకు మెగా ఫోన్ వితరణ

గరివిడి: కోడూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన గవిడి గణేష్ మెగా ఫోన్ వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడపా జానకి రమణమ్మ మాట్లాడుతూ, పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు ఈ ఫోన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎలకల పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ గవిడి హరికృష్ణ, టీడీపీ నేతలు అడపా సూర్యనారాయణ, ఎలకల వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.


మెగా ఫోన్ అందిస్తున్న దృశ్యం

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- గౌతమ్‌నంద
అమోగ్	- గ్రీన్‌కార్డ్
వంశీ	- నక్షత్రం
విష్ణు	- ఫిదా

10, 11 తేదీల్లో రుణాలకు ఇంటర్వ్యూలు

గజపతినగరంరూరల్: 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 10, 11వ తేదీల్లో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి మంగళవారం విలేకరులకు తెలిపారు. 10న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విశ్వ బ్రాహ్మణ, రజకులు, కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందే లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరగనున్నాయన్నారు. 11న కాపు, బీసీ కార్పొరేషన్‌ద్వారా రుణాలు పొందే లబ్ధిదారులు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

తగ్గుముఖం పడుతున్న గోగు పంట

నాడు వందల ఎకరాల్లో సాగు.. నేడు పదులసంఖ్యకు పడిపోయిన వైనం

గజపతినగరంరూరల్: గోగు పంటకు క్రమేణా ఆదరణ తగ్గుతుంది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది గోగు పంట ఘననీయంగా పడిపోయింది. పంట తగ్గ ముఖం పట్టడానికి ముఖ్య కారణం గోగునారకు గిట్టుబాటు ధర లేకపోవడమే. పంటసాగుకు ఖర్చు ఎక్కువ, రాబడి తక్కువ కావడంతో రైతులు పంట సాగు చేసేందుకు సుముఖత చూపడంలేదు. పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో పెట్టుబడులే తప్పా ఆదాయం కానరాకపోవడంతో ఏటా రైతులకు ఆందోళనే మిగులుతుంది. ఎకరా గోగు పంటకు 10నుంచి 15వేల వరకు ఖర్చు కాగా క్వింటా నార మాత్రం రెండు వేలకు పైబడా పలకడంలేదు. గత ఏడాది బాటం ఎ, బి లు 2వేలనుంచి 2300వరకు ధర పలికింది. దీంతో రైతులు వద్ద ఉన్న నార ఇప్పటికీ కళ్లాల వద్దనే నిల్వ ఉంచుకున్నారు. అమ్మలేక, ఉంచలేక నానా అవస్థలు పడుతున్నారు. గతంలో కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడంతో కేంద్రాన్ని మూడేళ్లకిందట మూసివేశారు. దీంతో దళారీలు రైతుల వద్దకు వెళ్లి నచ్చిన ధరకు కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో రైతులకు ప్రతి ఏటా నష్టాలే తప్పా లాభాలు కానరాక పోవడంతో పంట సాగుకు ఆసక్తి చూపడం లేదు. మండలంలోని గత ఏడాది 61హెక్టార్లలో గోగునార సాగు చేసిన రైతులు ఈఏడాది కేవలం 19 ఎకరాల్లో గోగు పంటను సాగుచేస్తున్నారు. గత ఐదేళ్ల కిందట వందల ఎకరాల్లో చేసిన సాగు ప్రస్తుతం పదుల సంఖ్యకు చేరుకునే పరిస్థితి నెలకొంది. మండలంలోని పాతబగ్గాం, మరుపల్లి, బూదేవిపేట , లింగాలవలస గ్రామాల్లో మాత్రమే గోగునార సాగుచేస్తున్నారు. గతంలో ప్రతి గ్రామంలో రైతులు గోగుపంటను సాగు చేసేవారు నష్టాల ఊబిలో కూరుకు పోవడంతో ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపుతున్నారని అధికారులు చెబుతున్నారు.



మరుపల్లిలో సాగు చేస్తున్న గోగుపంట

● ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు

రైతులు ప్రస్తుతం ప్రత్నామ్నాయ పంటవైపే మొగ్గు చూపుతున్నారు. గోగునార పంట ఘననీయంగా తగ్గిపోతుంది. పంటలవలన గోగునారకు సరైన గిట్టుబాటు ధరలేక పోవడమే. రానున్న రోజుల్లో గోగు పంట కనుమరుగయ్యే ప్రమాదం లేక పోలేదు.

- టి. సంగీత, వ్యవసాధికారిణి, గజపతినగరం

ఇసుక రవాణాతో ఇబ్బందులు



లోగిసలో రోడ్డును పరిశీలిస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు

లోగిస(గజపతినగరంరూరల్): మండలంలో లోగిస గ్రామం వద్ద చంపావతి నదివంతెన నుంచి ఇసుక రవాణా జరగడంతో గ్రామానికి చెందిన రోడ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని గ్రామ సర్పంచ్ లోగిస అమ్మన్నమ్మతో పాటు పలువురు గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు స్థానిక తహసీల్దార్ బి.శేషగిరిరావు సిబ్బందితో మంగళవారం గ్రామానికి వెళ్లి చంపావతి నదినుంచి గ్రామానికి చెందిన రోడ్డును పరిశీలించారు. ట్రాక్టర్లతో ఇసుక రవాణా జరుగుతుండడంతో రోడ్లన్నీ మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్డీవోకు నివేదిక అందజేస్తామన్నారు. ఆయన వెంట ఆర్. ఐ. సంజీవ్‌కుమార్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు మంచి ఆరోగ్యం

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భిణీలు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బిడ్డల ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా తల్లిపాలు అందివ్వాలన్నారు. కొంతమంది ఆవు, గేదె పాలు ఇవ్వడం అలవాటు చేస్తున్నారని అలాంటి పిల్లలకు తల్లిపాలు అందించిన బిడ్డలు ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నారని సూచించారు.అనంతరం పలువురు గర్భిణీలకు కుంకుమ పసుపు గాజులు అందించి సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వాణీ గణపతి, రేణుక , ముత్యాలమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో మేలు

● వ్యవసాయ శాఖ అధికారిణి హర్షలత



రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో హర్షలత

గంట్యాడ : రసాయనిక ఎరువులు వినియోగం కన్నా పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో రైతులకు మేలు కలుగుతుందని ఏవో గ్రేష్ హర్షలత అన్నారు. మంగళవారం వసంత, కొటారుబిల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతలో వరినాట్లను పరిశీలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సేంద్రియ, జీవ, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించడంతో పురుగుల నివారణతోపాటు అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఆధునిక పద్ధతిలో సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. డ్రమ్ సీడర్, శ్రీ సాగు చేయాలని చెప్పారు. కలుపు నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

● డ్రమ్ సీడర్‌తో అధిక లాభాలు

దత్తిరాజేరు: డ్రమ్ సీడర్‌తో వరినాట్లు వేయడం వలన రైతులు అధికలాభాలు పొందవచ్చని వ్యవసాయాధికారిణి కె.గోవిందమ్మ తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఇంగిలాపల్లి, పెదమానాపురం గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంగిలాపల్లి డ్రమ్ సీడర్ తో వరి విత్తుకోవడం కార్యక్రమాన్ని రైతులతో చేయించారు. అనంతరం అపరాల సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భర్త గాడి కృష్ణస్వామి, ఏఈఓ నీల, రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఆనంద లహరి అభ్యసన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయుడు



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే నాయుడు తదితరులు

గంట్యాడ : కొర్లాం ప్రాథమిక పాఠశాలలో ఆనంద లహరి అభ్యసన కార్యక్రమంను మంగళవారం ఎమ్మెల్యే డాక్టరు కేఏ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ విద్యను అందించేందుకే ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. దీని వల్ల విద్యార్థులకు మంచి ఉపయోగం కలుగుతుందన్నారు. ప్రాథమిక దశ నుంచే కంప్యూటర్ విద్యను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో ఇటువంటి సదుపాయాలు లేవని చెప్పారు. అనంతరం డీఈవో అరుణకుమారి మాట్లాడుతూ ప్రతి మండలంలోని రెండేసి పాఠశాలలను ఆనంద లహరి అభ్యసనకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. 1,2 తరగతులు చదువుతున్న విద్యార్థులకు మెరుగైన బోధన అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేశామని వాటిద్వారా బోధన జరుగుతుందని చెప్పారు. దీనికి ముందు ఆనంద లహరి అభ్యసన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో చంద్రన్నబీమా చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రమేష్ కుమార్, డైట్ ప్రిన్సిపాల్ అప్పారావు, తహసీల్దార్ నీలకంఠరావు, ఎంపీడీవో రవి, ఎంఈవో విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ రామునాయడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

దత్తిరాజేరు: మండలంలోని మరడాం పాఠశాల ఉపాధ్యాయుడు పి.సన్యాసిరావుకు స్థానిక పాఠశాల ఆవరణలో ఎంఈఓ వెంకటరమణ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని సేవలు కొనియాడారు. ఆయా ఎక్కడ విధులు నిర్వహించినా సేవా అంకితభావంతో పనిచేస్తారని అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులతో కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఉపాధ్యాయునికి సన్మానం చేస్తున్న దృశ్యం

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గజపతినగరంరూరల్: ఇంటర్మీడియట్ విద్య ఉన్నత భవిష్యత్‌కు కీలకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.బి. విఠల్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకున దానిని సాకారం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఉద యం 11 గంటలకు ప్రారంభమైన కార్య క్రమం సాయంత్రం 4 గంటలవరకు కొనసాగింది. పలు సినిమా పాటలకు విద్యార్థినీ, విద్యార్థులు చేసిన నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలపై వివక్ష తగదు

● మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరంరూరల్: కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు గజపతినగరం నియోజకవర్గం ప్రజలపై వివక్ష చూపడం తగదని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టునుంచి సాగునీరు అందించే బ్రాంచ్ కాలువ పనుల్లో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లామంత్రి సుజయ్ కృష్ణారంగారావు అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కేంద్రమంత్రి గజపతినగరం బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి కుంటుసాకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈ బ్రాంచ్ కాలువ ద్వారా గజపతినగరం, దత్తిరాజేరు, గుర్ల మండలాలకు సుమారు 12వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చునని తెలిపారు. భూ సమస్యలు లేనప్పుడు పనుల్లో జాప్యమెందుకు జరుగుతుందో చెప్పాలన్నారు. అశోక్ పీఏ చంటిరాజు రాజ్యాంగేతర శక్తిగా మారారని ఏహోదాలో అధికారులను శాసిస్తున్నారని ప్రశ్నించారు. మాన్సాస్ ట్రస్టు భూములు అన్యాక్రాంతంపై ప్రభుత్వ విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. జిల్లా మంత్రి డమ్మీ మంత్రిగా కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, మాజీ జడ్పీటీసీ గారతవుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరనం ఆదినారాయణ, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు పల్లి సంజీవరావు, సురేఖ టి. దేముడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొత్స అప్పలనరసయ్య

అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల: నగరపంచాయతీలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ జయరాం అన్నారు. మంగళవారం శ్రీరామ్‌నగర్ కాలనీ, నాయుడు కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలించారు. వార్డుల్లో జంగిల్ క్లియరెన్స్ నిర్వహించి, కాలువల్లో పూడికలు తొలగించాలన్నారు. దోమలనివారణకు ఎబెట్ ఆయిల్, న్యూ బ్రౌన్ పౌడర్, ఆయిల్ బాల్స్, ఫాగింగ్ జరిపించాలని ఆదేశించారు. నీటి బావులు, బోర్లు వద్ద బ్లీచింగ్ చల్లించాలని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు తప్పనిసరిగా నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

నెల్లిమర్ల: బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అందించే సబ్సిడీ రుణాలకు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ జయరాం సూచించారు. 10న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. అదే రోజు బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపంలో బ్యాంకు మేనేజర్లతో సమావేశం ఉంటుందన్నారు.

నేడు రేపు రుణాల కోసం ఇంటర్వ్యూలు

డెంకాడ: మండల కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా దివ్యాంగుల కోటాలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో జీఎస్ నిర్మలాదేవి తెలిపారు. 9న పెదతాడివాడ ఆంధ్రాబ్యాంకు, డెంకాడ, కుమిలి గ్రామీణ వికాస్ బ్యాంకులు, డెంకాడ ఎస్‌బీఐ పరిధిలో ఉన్న గ్రామాల వారికి, 10న మిగిలిన గ్రామాల అభ్యర్థుల ఇంటర్వ్యూలు పూర్తి చేస్తామన్నారు.

రైతులకు ఉచితంగా పంపుసెట్లు

నెల్లిమర్ల: రైతుల వ్యవసాయ బోర్లకు ప్రయోజనం చేకూర్చే ఎనర్జీ ఎఫీషియన్సీ పంపుసెట్లు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ ఏఈ రవికుమార్ తెలిపారు. కొండవెలగాడలో మంగళవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ పంపు సెట్లతో విద్యుత్ ఆదా అవుతుందన్నారు. మోటారును రిమోట్‌తో ఆఫ్ చేయవచ్చని, సిమ్ ఖర్చులు రైతులే భరించాలన్నారు. కార్యాలయంలో ఉచితంగా దరఖాస్తులిస్తామన్నారు.

నేడు భోగాపురం మండల సమావేశం

భోగాపురం: మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తామని ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ తెలిపారు. ఎంపీపీ కర్రోతు బంగార్రాజు అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలన్నారు.

మత్యకారుల సమస్యలు పరిష్కరించండి



మత్యశాఖ అధికారితో చర్చిస్తున్న నేతలు

పూసపాటిరేగ: మత్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మత్యశాఖ అభివృద్ధి అధికారి నాయక్‌తో జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం మత్యకారులకుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు అందజేస్తున్న 100 యూనిట్ల పడవలు, వలలకుగాను ఒక యూనిట్ ఖరీదును రూ.5 లక్షలుగా ప్రభుత్వం ప్రకటించిందని, యస్.డి.పి నిధుల కింద జిల్లాకు రూ.10 కోట్లు అందజేసిందన్నారు. ఈ నిధులను వెంటనే వెచ్చించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మైలపల్లి తాత మాట్లాడుతూ వివిధ పరిశ్రమలు పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి వదిలేస్తున్నారని, దీనివల్ల మత్స్యసంపద తగ్గిందన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ముక్కాం(భోగాపురం): ముక్కాం ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం స్థానికులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానంనించారు. హెచ్‌ఎం కల్పన, కె.రామారావు, పి.మధు, బి.శారద, కె.గౌరి, జి.పద్మావతిలను పూలమాలలు, బొకేలతో సన్మానించారు. పాఠశాలకు చేసిన సేవలను ప్రస్తుతించారు. సర్పంచ్ గరికినపోలమ్మ, హెచ్‌ఎం జి. శ్రీదేవి, ఉపాధ్యాయులు, సీఆర్పీ మాతాశేషుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

నెల్లిమర్ల: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అన్నారు. కోరాడపేటలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు దీటుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారన్నారు. 2029 నాటికి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తయారు చేసేందుకు కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్ర విభజన మూలంగా తీవ్ర నష్టం జరిగినా సంక్షేమ కార్యక్రమాలఅమలుతో దూసుకుపోతున్నారన్నారు. ఎన్నికల హామీ ప్రకారం పింఛను మొత్తం పెంచారని, రాజధాని అమరావతిని సుందరంగా నిర్మిస్తున్నారని అన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేని బీమా విధానాన్ని అమలుచేస్తున్నదన్నారు. తమ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు, భరోసా ఉంటాయన్నారు. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా తెలుగు దేశం పార్టీదేనన్నారు. నంద్యాల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. చంద్రబాబుపై జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఎంపీటీసీ సభ్యుడు కోరాడ అప్పలనాయుడు, గురాన అసిరినాయుడు, కోటపాటి తిరుపతిరావు, రేగాన గోవిందరా వు, కర్రోతు రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

35 కుటుంబాలు పార్టీలో చేరిక

గ్రామానికి చెందిన 35 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి, ఎమ్మెల్యే పతివాడ కండువా వేసి పార్టీ తీర్థం ఇచ్చారు. వీరిని పార్టీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న నేతలు

పథకాలను కౌలు రైతులు వినియోగించుకోవాలి

భోగాపురం: ప్రభుత్వ పథకాలను కౌలు రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీపీ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండల కార్యాలయంలో మంగళవారం కౌలు రైతులకు గుర్తిం పు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంద న్నారు. విత్తనాలు, ఎరువులు రాయి తీపై అందజేస్తోదన్నారు. బ్యాంకు రుణాలు కూడా అందిస్తున్నారన్నారు. ప్రతి కౌలు రైతు వ్యవసాయం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పూడి నిర్మల, అప్పల రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కౌలురైతులకు గుర్తింపు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

అభివృద్ధి పథంలో నిలుపుతా

మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎంపీపీ అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయానికి సీసీ రోడ్డు మంజూరయింది. దీని నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని, దీనికి స్థానికులు సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలవలసలో స్వచ్ఛ భారత్

డెంకాడ: మండలంలోని చింతలవలస వద్ద గల ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మంగళవారం చింతలవలసలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ కేవీఎల్ రాజు మాట్లాడుతూ పర్యావరణం అంటే మనం నివసించే చుట్టు పక్కల ప్రదేశమని, జీవనానికి మూలమని, జీవితం అంతా దాని మీదే అధారపడి ఉంటుందన్నారు. ఎదుగుదల అభివృద్ధిపై ఆధారపడి ఉంటాయన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ గొప్పతనం గురించి విద్యార్థులు, ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సర్వారావు, వలంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ అధికారి

విద్యారంగ సమస్యలపై రేపు బంద్ : ఎస్‌ఎఫ్‌ఐ

పూసపాటిరేగ: విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఈనెల 10న బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ నేతలు ఎం.చింతయ్య తెలిపారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టళ్ల మూసివేతను నిలిపివేయాలని తెలిపారు. ధరలకు అనుగునంగా మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. డిమాండ్ల సాధనకు బంద్ నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బి.కాశీబాబు, యమ్.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

అడ్డగోలు నిర్ణయాలు అడ్డుకుంటాం

భోగాపురం: మండలాభివృద్ధి ఇప్పటివరకు ఏకపక్ష నిర్ణయాలతో జరిగేదని ఇకపై అడ్డుకుంటామని వైసీపీ జిల్లా కోశాధికారి కందులరఘుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సీఈసీ సభ్యులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా కన్వీనర్ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ఎంపీటీసీ ఎన్నికల్లో జెంటిల్‌మేన్ ఒప్పందం కుదుర్చుకొని టీడీపీ ఎంపీపీ పీఠం దక్కించుకుందన్నారు. మండలంలో 16 మంది ఎంపీటీసీ సభ్యులకు తొమ్మిది మంది వైసీపీ వారే ఉన్నారన్నారు. బుధవారం జరిగే మండల సమావేశానికి వైసీపీ సభ్యులెవరూ హాజరవరన్నారు. ఎంపీటీసీ సభ్యులు దానాల నరసమ్మ, పెంటమాని గౌరీశ్వర్, పట్నా తాతయ్యలు, నేతలు పిడుగురాంబాబు, సుధాకర్, కొమ్మూరు సుభోషనరావు, ఆళ్ల శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నేతలు

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	గౌతమ్‌నంద

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	నక్షత్రం


పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థులు, కూలీలు

నవోదయలో స్వచ్ఛభారత్

శృంగవరపుకోట రూరల్ : కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ దామా అంజయ్య, ఎంపీడీవో జె.మన్మథరావు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛబారత్ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధి హామీ వేతనదారులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.


శ్మశానవాటిక పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

శ్మశానవాటికకు శంకుస్థాపన

లక్కవరపుకోట: కోనమసివానిపాలెంలో శ్మశానవాటిక అభివృద్ధి పనులకు జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.4.90 లక్షలు అందిస్తోందన్నారు. వీటిని పంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా పూర్ణ, పిన్నింటి రమేష్‌నాయుడు, సత్యనారాయణ, ఎంపీడీవో రమణమ్మ పాల్గొన్నారు.

ధర్మవరం పాఠశాలలో క్రీడా సందడి

శృంగవరపుకోట రూరల్ : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా సందడి నెలకొంది. ఆగస్టు 15 వేడుకలను పురస్కరించుకుని పీఈటీలు.. విద్యార్థులకు వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను చూసేందుకు స్థానికులు అధిక సంఖ్యలో హాజరవుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు కూడా తమ క్రీడా ప్రతిభతో చూపరులను ఆకట్టుకుంటున్నారు.


టీకా వేయించుకున్న విద్యార్థులతో వైద్య సిబ్బంది

2425 మందికి ఎంఆర్ టీకా

వేపాడ : వేపాడ మండలంలో ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకా కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని పీహెచ్‌సీ వైద్యాధికారి వీరభద్రరావు తెలిపారు. మంగళవారం ఆయన ఆకులసీతంపేట సమీపంలోని కేంబ్రిడ్జి స్కూల్ నందు నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 36 పాఠశాలల్లో 2425 మంది విద్యార్థులకు టీకా వేశామన్నారు. ఆయన వెంట సీహెచ్‌వో రమేష్ బాబు ఉన్నారు.

నేడు నాలుగు ఇసుక రీచ్‌లు ప్రారంభం

శృంగవరపుకోట రూరల్ : ప్రభుత్వ, ప్రజల అవసరాల నిమిత్తం ఎస్.కోట మండలంలో నాలుగు ఇసుక రీచ్‌లను బుధవారం ఆర్డీవో శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తహసీల్దార్ ఎం.అరుణకుమారి తెలిపారు. మంగళవారం ఆమె గోపాలపల్లి, వేములాపల్లి ఇసుక రీచ్‌లను ఎంపీడీవో జె.మన్మథరావు, ఎస్ఐ అబ్దుల్‌మారూఫ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పెద్దలతో మాట్లాడారు. కార్యక్రమంలో వేములాపల్లి సర్పంచ్ లగుడు శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.


వేములాపల్లి రీచ్‌ను పరిశీలిస్తున్న మండల అధికారులు


చామలాపల్లిలో ఉడుపులు జరిగిన పొలాలు

ఇటు కళకళ.. అటు వెలవెల

● కాలువ భూముల్లో పడి.. మెట్టు భూముల్లో పడని నాట్లు

● పూర్తిస్థాయి వర్షాల కోసం అన్నదాత ఎదురుచూపులు


ధర్మవరం సమీపంలో నాట్లుకు నోచుకోని భూములు

(శృంగవరపుకోట రూరల్)

తాటిపూడి రిజర్వాయర్ పరిధిలోని కాలువ భూములు నాట్లు పడి కళకళలాడుతుంటే.. వర్షాధారంపై ఆధారపడిన మెట్టు భూములు వెలవెలబోతున్నాయి. కాలువ రైతులు ఆనందంలో ఉంటే.. మెట్టు రైతుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఎస్.కోట మండలంలో ఇప్పటికే పూర్తిగా ఉభాలు జరగాల్సి ఉన్నా.. వరుణుడు కనికరించకపోవడంతో పూర్తిస్థాయిలో నాట్లు పడలేదు. కొద్దిరోజుల క్రితం వరకు చాలావరకు నారుమళ్లు ఎండిపోయి చనిపోతాయన్న దశలో కురిసిన వర్షం వీటికి జీవం పోసింది. అయితే ఆ వర్షం ఉభాలకు ఉపయోగపడలేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. గతేడాది ఇలాంటి పరిస్థితిలోనే ఒక్క రాత్రి కురిసిన వర్షంతో ఉభాలు పూర్తిస్థాయిలో జరిగాయని గుర్తు చేసుకుంటున్నాడు. ఈ ఏడాది కూడా అలాగే జరుగుతుందేమోనన్న ఆశలో రైతన్న ఉన్నాడు. మరి వరుణుడు ఏం చేస్తాడో వేచిచూడాలి.

జగన్ అరాచక శక్తి : ఎమ్మెల్యే

లక్కవరపుకోట : రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చమని చెప్పిన జగన్ ఎలా అనగలిగారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె ఎల్.కోటలోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు ఏనాడు రాజకీయంగా తప్ప వ్యక్తిగత విమర్శలు చేయలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు అడ్డుకుంటున్న అరాచకశక్తి జగన్ అన్నారు. ఆమె వెంట నియోజకవర్గ సమన్వయకర్త కేబీపీ రాంప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

'బీజేపీ బలోపేతానికి కృషి చేయండి'


సమావేశంలో మాట్లాడుతున్న రఘురాజు

కొత్తవలస: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి సత్యమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకలపాటి మురళి అన్నారు. మంగళవారం మండల శాఖ అధ్యక్షుడు లెంక రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో కొత్తవలసలోని బీజేపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ భవిష్యత్ బీజేపీదేనన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టించి పని చేయాలన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఈనెల 17న బూత్ కమిటీలను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో నేతలు ఐకే సత్యనారాయణ, ఆర్ఎస్ఎన్ మూర్తి, మాన్యం దేముడు తదితరులు పాల్గొన్నారు.



నల్లబిల్లి, సీతారాంపురంలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

చివర్లు కత్తిరించిన నారుతో పీక పురుగు నివారణ

వేపాడ : రైతులు వరి నారు చివర్లు కత్తిరించి నాట్లు వేసుకోవడం మంచిదని మండల వ్యవసాయాధికారిణి శిరీష సూచించారు. మంగళవారం ఆమె నల్లబిల్లి, వావిలపాడులో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారు కత్తిరించి వేసుకుంటే పీక పురుగును నివారించుకోవచ్చన్నారు.

దమ్ము సమయంలో ఎకరాకు సుమారు 20 కేజీల జింక్ సల్ఫేట్ ఇసు కలో కలిపి జల్లుకోవాలని సూచించారు. రైతులకు 100 శాతం రాయితీపై జింక్‌సల్ఫేట్ అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీతారాంపురం, గోపాలపల్లిలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో నీలవేణి క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో హైమ తదితరులు పాల్గొన్నారు

10, 11 తేదీల్లో రుణాలకు ఇంటర్వ్యూలు

శృంగవరపుకోట/కొత్తవలస: ఎస్.కోట, కొత్తవలస మండల కార్యాలయాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు రుణాలకు ఈనెల 10, 11 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవోలు జె.మన్మథరావు, పి.నారాయణరావు తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడారు. గురువారం ఎస్సీ, ఎస్టీలకు, శుక్రవారం కాపు, బీసీ, మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఆయా దరఖాస్తుదారులు ఆ రోజుల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

నేడు ఎరుకులపేటలో న్యాయ అవగాహన సదస్సు

శృంగవరపుకోట రూరల్: పోతనాపల్లి పంచాయతీ ఎరుకులపేటలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు ఎస్.కోట న్యాయమూర్తి డి.విజయ్‌గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ ఆస్తిని కాపాడండి

జామి: అలమండలోని పీహెచ్‌సీ స్థలాన్ని కొంతమంది టీడీపీ నాయకులు ఆక్రమించి, రోడ్డు వేశారని.. దీనిని అధికారులు అడ్డుకుని ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని వైసీపీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు గ్రామంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్థలం విషయమై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. వారు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నేతలు డేగల ఈశ్వరరావు, షాజహాన్ పాల్గొన్నారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------నక్షత్రం
శ్రీవెంకటేశ్వర ------------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ----------------------ఫిదా
శ్రీరాజా------------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ--------------వాసుకి

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

11న లెప్రసీ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు

సాలూరు: పట్టణంలోని లెప్రసీ ఆస్పత్రిలో 11న ఉచితంగా శస్త్రచికిత్సలు జరుపుతున్నట్లు వైద్యులు జీవీఎం కృష్ణ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భసంచి, వరిబీజం, ఎపెండిసైటిస్, బ్రెస్ట్‌లో కణితలు, సున్తీ ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

13న చిత్రలేఖనం పోటీలు

అవయవదానం దినోత్సవం సందర్భంగా ఈనెల 13న ఫిలడెల్ఫియా ఆస్పత్రి ఆవరణలో చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తున్నట్లు కృష్ణకిషోర్ తెలిపారు. జూనియర్, సీనియర్‌విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. రెండు నుంచి ఐదోతరగతి వరకు, ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులకు పోటీలకు హాజరు కావాలన్నారు.

టీబీ రోగుల సేవలపై ఆరా



రోగులతో మాట్లాడుతున్న డీటీసీ వైద్యాధికారి విజయకుమారి

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి టీబీ యూనిట్ ద్వారా రోగులకు అందుతున్న సేవలపై జిల్లా టీబీ నియంత్రణాధికారి రవికుమార్ మంగళవారం ఆరాతీశారు. జనవరి 1 నుంచి ప్రభుత్వం టీబీ రోగులకు అందిస్తున్న 99 డాట్స్ మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని రోగుల ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. మందులు వినియోగంపై టీబీ యూనిట్ అధికారి, సిబ్బంది ఏవిధంగా అవగాహన కల్పిస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం ఆఫీసులోని రికార్డులను పరిశీలించారు. అంతా సక్రమంగా ఉందని టీబీ యూనిట్ అధికారి నరేష్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో డీటీసీ మెడికల్ ఆఫీసర్ విజయకుమారి, సూపర్‌వైజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన తెలపండి

● ఎమ్మెల్యే రాజన్నదొర

సాలూరు: గిరిజనులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ బుధవారం నిరసన తెలపాలని ఎమ్మెల్యే రాజన్నదొర గిరిజనులకు పిలుపునిచ్చారు. మంగళవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతి సంబరాలు, క్రిష్‌మస్, రంజాన్ వేడుకలు జరపాలని, ఉచిత సరుకులు అందిస్తున్న ప్రభుత్వం, ప్రపంచ వ్యాప్తంగా జరిపే ఆదివాసీ దినోత్సవాన్ని పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేలంతా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.

కార్మికులపై కక్షసాధింపు చర్యలు తగదు

● ఎన్ఎంయూ జోనల్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు



మాట్లాడుతున్న ఎన్ఎంయూ నేత శ్రీనివాసరాజు

సాలూరు: ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలు సరికాదని నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు అన్నారు. ఎన్ఎంయూ ఆవిర్భవించి యాభై ఏళ్ల పూర్తయిన సందర్భంగా స్థానిక డిపో ఆవరణలో ఎన్ఎంయూ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్మికులపై వేధింపులను వ్యతిరేకిస్తూ డిపోగేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎంపీఎల్ తక్కువగా వచ్చిందని డ్రైవర్లతో డిపోలో గడ్డి పీకిస్తున్నారని, కలెక్షన్ తక్కువ వస్తే కండక్టర్లతో గ్యారేజీలో పనులు చేయిస్తున్న డీఎం వైఖరిని తప్పుబట్టారు. కార్మికసంఘాలు కలిసి పనిచేస్తే యాజమాన్య మొండివైఖరిని తిప్పికొట్టవచ్చన్నారు. కార్మికుల సంక్షేమానికి ఎన్ఎంయూ పోరాడుతోందన్నారు. జోనల్ కార్యదర్శి పీవీ మోహనరావు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు జీజే రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రుణాలకు ఎంపికలు

పాచిపెంట: 2017-18కు గాను బీసీ, ఎస్సీ, కాపు కులస్తులకు ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి 10న స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.వెంకటరావు తెలిపారు. అన్ని సర్టిఫికెట్లతో లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా తప్పనిసరి



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీఎంహెచ్‌వో

సాలూరు: చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి అని అదనపు జిల్లా వైద్యాధికారి జె.రవికుమార్ అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. డబ్బివీధి మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ఏవిధంగా చేపడుతున్నారో పరిశీలించారు. వాక్సిన్ పాడైతే కప్పు రంగు మారుతుందని, దీనిని గమనించి వైద్యులు వాక్సిన్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్‌చంద్రదేవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెంటాడ: తట్టు, రుబెల్లా టీకా తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని చల్లపేట ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి షేక్ నసీరుద్దీన్ అన్నారు. మంగళవారం కుంటినవలస, పెదచామలాపల్లి గ్రామాల్లో టీకా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా పీహెచ్‌సీ పరిధిలో పిల్లలకు టీకాలు వేసి శతశాతం పూర్తి చేస్తామన్నారు. తట్టు ఒక ప్రాణాంతక వ్యాధి అని, దీని నివారణకు పిల్లలు విధిగా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాలూరు రూరల్: ఎంఆర్ వ్యాక్సిన్ (మీజిల్స్, రుబెల్లా టీకా) పిల్లలకు వరమని జిల్లా అదనపు డీఎం అండ్ హెచ్‌వో జె. రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన కొత్తవలస పంచాయతీ మారుమూల గిరిజన గ్రామం దాగరవలసలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బంది, గ్రామస్తులతో కలసి అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ టీకాను నిర్దేశిత వారికి తప్పకుండా అందించాలన్నారు. ఒకే టీకాతో రెండు రకాల వ్యాధులకు రక్షణగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు టీకాను తప్పకుండా అందించడానికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారమందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది కెల్ల వెంకటేశు, సాయిమురళి, కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలే విద్యార్థి లక్ష్యం కావాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సహదేవుడు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సహదేవుడు

సాలూరు: ఉన్నత శిఖరాలే లక్ష్యంగా విద్యార్థులు అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బలగ సహదేవుడు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం డిగ్రీ కాలేజీలో సెకెండ్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగతం చెబుతూ ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సత్ప్రవర్తనతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థులకు మంచి స్థానం కల్పిస్తుందన్నారు. కాబట్టి గురువుల యందు భక్తిశ్రద్ధలు, తోటి విద్యార్థుల పట్ల స్నేహంగా మెలగాలన్నారు. అప్పుడే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోగలరన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సినీగీతాలకు విద్యార్థిని విద్యార్థులు స్టెప్పులు వేసి అందరినీ ఉర్రూతలూగించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలగాలకు రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించండి

● తెలగ సంఘ జిల్లా అధ్యక్షుడు చలమల్ల

పాచిపెంట: తెలగ కులస్తులకు రాజకీయపరంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని జిల్లా తెలగ సంఘ అధ్యక్షుడు చలమల్ల ప్రసాదరావు తెలిపారు. మంగళవారం పాచిపెంటలో నిర్వహించిన పల్లాలు, గరిటెలతో నిరసనలో ఆయన పాల్గొన్నారు. తెలగ కులస్తులను బీసీలో చేర్చాలని డిమాండ్ చేశారు. తెలగ కులస్తుల కారణంగా రాజకీయంగా గెలుపొందానని సీఎం స్వయంగా ప్రకటిస్తూ హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయడం ఆరోపించారు. కాపు కార్పొరేషన్ పేరిట రుణాలు మంజూరు సక్రమంగా అమలు చేయలేదన్నారు. ముద్రగడ పద్మనాభంను పాదయాత్ర చేయకుండా నిర్భందించారని ముఖ్యమంత్రి మొండివైఖరి నశించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలగ సంఘ మండలాధ్యక్షుడు చిలకలపల్లి గురునాధరావు, కమిటీ సభ్యులు పడాల శ్రీనివాసరావు, పల్లె పోలిరాజు, సుంకరి వెంకటరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై గోడపత్రిక విడుదల

పాచిపెంట: రైతు సమస్యలపై ఈనెల 9న కలెక్టర్ ఆఫీసు వద్ద నిర్వహించే ధర్నా నిమిత్తం మంగళవారం పాచిపెంటలో గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం భీమా చెల్లించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కౌలుదారులకు కౌలుకార్డులిచ్చి పంట రుణాలు ఇవ్వాలని తదితర డిమాండ్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు, రైతు సంఘ నాయకులు బూర వెంకన్న, వై.కృష్ణమూర్తి, రౌతు వీరంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ఏర్పాటుకు మంత్రి హామీ

● పట్టణ వినియోగదారుల మండలి కార్యదర్శి సీతారాం

సాలూరు: పట్టణంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారని పట్టణ వినియోగదారుల మండలి కార్యదర్శి జె. సీతారాం తెలిపారు. మంగళవారం వినియోగదారుల మండల సమావేశం విజయవాడలో జరిగింది. ఈసమావేశానికి హాజరైన సీతారాం పట్టణంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 851 రేషన్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, పట్టణంలో 22 రేషన్ డిపోలున్నాయి. వాటిని 29 డిపోలు చేయాలని, ఐరిష్ సమస్య పరిష్కరించాలని, రైతుబజార్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం సమర్పించారు. సమస్యలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

రహదారి పరిశీలన

మెంటాడ: రైతుల పశువుల మేకలు, గొర్రెలు మేతకు వెళ్ళే రహదారిని భూస్వామి ఆక్రమించుకున్నాడని రైతులు విన్నవించుకున్న సంగతి విదితమే. ఈ విషయమై మంగళవారం తహసీల్దార్ జి.జయదేవి రహదారి సమస్య ప్రదేశానికి వెళ్ళి పరిశీలించారు. ఈ రహదారి మెంటాడ రెవిన్యూ సర్వే నెంబర్ 22 లో ఉందని రికార్డులు తెలుపుతున్నాయని అక్రమంగా ఆక్రమించిన భూస్వామిపై చర్యలు తీసుకోవాలని, రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నాడని చల్లపేట, ఇద్దనవలస, కంటుభుక్తవలస, కైలాం, జీడివలస, బిరసాడ వలస, గ్రామాలకు చెందిన రైతులు తహసీల్దార్ వద్ద మొరపెట్టుకున్నారు. దీంతో ఆమె రికార్డులను పరిశీలించి భూస్వామిని పిలిచి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రైతులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చల్లపేట సర్పంచ్, సిరిపురం గురునాయుడు, కంటుభుక్త వలస, కైలాం,మాజీ సర్పంచ్‌లు రవీంద్రనాథ్ ఠాగూర్ నాయుడు, పల్లి సింహాద్రి ,బోజంకి సూర్యనారాయణ, విఆర్ఓ దాసరి అప్పలరాజు, తదితర రైతులు, పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 1న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, మామిడిపల్లి, పాచిపెంట వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

సమతుల ఆహారంతో ఆరోగ్యం

జామి:గర్భిణులు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి తూర్పాటి వెంకటరావు అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో 15 మంది గర్భిణీలకు వైద్యసేవలు అందించారు. నలుగురికి రక్తహీనత ఉన్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరావు మాట్లాడుతూ రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు. కాయగూరలు, ఆకుకూరలు తినాలని సూచించారు. దీనివల్ల రక్తహీనత రాదని తెలిపారు. మాతాశిశు మరణాలు అరికట్టే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. గ్రామాల్లో జ్వరాలు ఉంటే వెంటనే వైద్యసిబ్బందికి దృష్టికి తీసుకువచ్చేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.


అవగాహన కల్పిస్తున్న చార్టెడ్ అకౌంటెంట్ ఆశీష్ కుమార్

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

విజయనగరం టౌన్:వస్తుసేవల పన్ను (జీఎస్టీ)పై అవగాహన కార్యక్రమం మంగళవారం జిల్లా కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ ఆశీష్ కుమార్ అగర్వాల్ పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ అమలై నెలరోజులు కావస్తున్న నేపథ్యంలో రిటర్న్సు దాఖలు చేసే సమయం ఆసన్నమైందని తెలిపారు. వ్యాపారులు జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా రిటర్న్సు దాఖలు చేయాలని సూచించారు. దాఖలు చేయాల్సిన సమయంలో ఏయే అంశాలు తీసుకువాలి, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో చాంబర్ ప్రతినిధులు పీఎస్‌సీ నాగేశ్వరరావు, వీవీ శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, వ్యాపారులు పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలు



రక్తం దానం చేస్తున్న మెగా అభిమానులు

దాసన్నపేట: రక్తదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని జిల్లా మెగా ఫ్యామిలీ సేవా సంఘ అధ్యక్షుడు ఒమ్మి శ్రీను అన్నారు. మెగాస్టార్ చిరంజీవి చిత్ర పరిశ్రమలోకి వచ్చి 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం రంజనీ థియేటర్ కాంప్లెక్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 40మంది మెగా అభిమానులు రక్తం దానం చేశారు. 43యూనిట్లు రక్తాన్ని సేకరించి కేంద్రాసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షుడు ఒమ్మి శ్రీను మాట్లాడుతూ సంఘం తరపున విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రంజనీ థియేటర్ మేనేజర్ చిన్నికిశోర్, సంఘ జిల్లా అధ్యక్షుడు రాంకీ, రాజు, చంటి, చంద్రినాయుడు, కిశోర్, సన్యాశినాయుడు, రాంబాబు, అప్పన్న, సూరిబాబు, నగేష్, రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం

దాసన్నపేట:తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ఎంఆర్ టీకాను ప్రభుత్వం వేస్తోందని బాబామెట్టలోని విజ్ఞాన భారతి విద్యాకేంద్రం హెచ్ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ టీకాను రాకోడు పీహెచ్‌సీ సిబ్బంది వి.వి.ఆర్.ఎం.రాజు, ఏఎన్ఎం సత్యవతిలు వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు వారు తప్పనిసరిగా ఈ టీకాను వేసుకోవాలన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ప్రభుత్వం ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

శరవేగంగా 'అందరికీ ఇళ్లు' నిర్మాణం

- లబ్ధిదారుల ఖాతాల్లోకే రుణం
- త్వరలో కొత్త జాబితా
- 2903 ఇళ్లకు రిజిస్ట్రేషన్
- హౌసింగు డీఈ మోహనరావు

(విజయనగరం టౌన్)

విజయనగరం పట్టణంలో అందరికీ ఇళ్లు పథకం కింద రుణాల ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారిలో చాలా మంది ఇప్పుడిప్పుడే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభిస్తున్నారు. అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలోనే రుణ మొత్తం చేరుతుందని విజయనగరం అర్బన్ డీఈ మోహనరావు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

ఆంధ్రజ్యోతి:అందరికీ ఇళ్లు పథకం కింద పట్టణంలో ఎంతమంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?

డీఈ:2015-16సంవత్సరానికి గాను 3,098ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందులో 2,323 మంది ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నారు. కొంత మందివి శ్లాబ్ దశకు చేరుకోగా, మరికొన్ని పునాదుల దశ దాటింది.

ఆంధ్రజ్యోతి:బిల్లుల చెల్లింపులో జాప్యంపై విమర్శలు ఉన్నాయి?

డీఈ:అటువంటిది ఏమి లేదు. బీఎల్ (పునాదులు), ఆర్ఎల్ (శ్లాబు), ఆర్‌సీ (శ్లాబ్ అయిన తరువాత) ఈ బిల్లులు వేగంగానే చేస్తున్నాం. వర్క్ఇన్‌స్పెక్టర్లు ఇళ్ల నిర్మాణాలు ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసిన వారం రోజుల్లోనే బిల్లులు చెల్లిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి:ఖాతాల్లోకి డబ్బులు పడుతున్నాయా?

డీఈ: లబ్ధిదారుడు బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకోవాల్సివుంది. అధార్ అనుసంధానం కాకపోతే, ఆన్‌లైన్‌లో రుణ మొత్తం, బిల్లులు లబ్ధిదారుడికి చేరదు.

ఆంధ్రజ్యోతి: ఇంతవరకూ ఎన్ని ఇళ్లను రద్దు చేశారు?

డీఈ: 2015-16కి సంబంధించి 4,148 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో ఇళ్లు పొందిన వారు, రుణం పొందేవారిని అనర్హులుగా ప్రభుత్వం తేల్చింది. ఈ నేపథ్యంలో పలువురి పేర్లు తొలగించాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థలం ఉండాలి. ఇంతవరకూ 3,098 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా, 2,323 మంది ఇళ్లు నిర్మించుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి:దళారుల ప్రమేయం పెరిగిందన్న విమర్శలు ఉన్నాయి?

డీఈ:అంతా ఆన్‌లైన్‌లోనే అవుతున్నందున అక్రమాలకు తావులేదు. లబ్ధిదారుడి ఖాతాలోకి నేరుగా రుణ మొత్తాన్ని జమ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: క్షేత్రస్థాయి సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారా?

డీఈ: హౌసింగ్ సిబ్బంది ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్నారు. తనతో పాటు అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఇసుక కొరత ఉందా?

డీఈ:ప్రస్తుతానికి సమస్య ఉంది. కలెక్టరు వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ ఇప్పటికే ఇసుక విషయమై సమావేశం నిర్వహించింది. కొద్ది రోజుల్లోనే ఇసుక కొరత సమస్య తీరే అవకాశం వుంది. ఇసుక లభ్యమైతే, నిర్మాణాలు వేగవంతమవుతాయి.


ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న డీఈ మోహనరావు

ఆంధ్రజ్యోతి:2016-17 జాబితా ఎప్పుడు? ఎంత మందికి అవకాశం ఉంటుంది?

డీఈ: కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చురుగ్గా సాగుతున్నది. జాబితా సిద్ధం చేస్తున్నాం. కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే జాబితా ప్రకారం జియోట్యాగింగ్ చేసి మిగతా ప్రక్రియను ప్రారంభిస్తాం.

గ్రీవెన్స్‌సెల్‌ను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: పట్టణంలో సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. మంగళవారం తన చాంబర్లో గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రసాద్‌నగర్‌లోని శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించాలని, ప్రదీప్‌నగర్‌లో పారిశుధ్య సమస్య, కేఎల్‌పురంలో వీధి దీపాల సమస్య పరిష్కరించాలని పలువురు వినతులు ఇచ్చారు. రోడ్ల విస్తరణలో భాగంగా ఇళ్లు, షాపులు కోల్పోయేవారికి ప్రత్యామ్నాయం చూపించాలని, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని కోరుతూ పలువురు మున్సిపల్ చైర్మన్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహించేవారమని, అదేరోజు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ వున్న నేపథ్యంలో మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలిచ్చే వినతులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కమిషనర్ కనకమహాలక్ష్మీ మాట్లాడుతూ, మున్సిపల్ గ్రీవెన్స్ సెల్‌కు ప్రజల నుంచి స్పందన వస్తోందని తెలిపారు. పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తున్నారని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. సమావేశంలో టీపీఓ శోభన్‌బాబు, మున్సిపల్ మేనేజరు ఆనందరావు, ఇంజనీరింగు, ప్రజారోగ్యశాఖ, రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న చైర్మన్ రామకృష్ణ


ఇంటిని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

ఎన్టీఆర్ గృహకల్ప ఇల్లు ప్రారంభం

పూసపాటిరేగ(గ్రైతుల చోడవరం): గ్రైతులచోడవరంలో మంగళవారం ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద నిర్మించిన గృహాన్ని జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గాను పక్కా ఇళ్లను నిర్మించేందుకుగాను ఎన్టీఆర్ గృహాల కింద 1.50లక్షలను అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిళ్లా లక్ష్మీనారాయణ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

వయోజనులను ఆదరించడం మన బాధ్యత

- ఈఎన్‌టీ వైద్యనిపుణుడు డాక్టర్ రామకృష్ణ

దాసన్నపేట: వయోజనులను ఆదరించడం మనందరి బాధ్యతని, వారు కుటుంబానికి భారం కాదని, పెద్దదిక్కుగా భావించాలని విశాఖకు చెందిన ఈఎన్‌టీ వైద్యనిపుణుడు డాక్టర్ వి.రామకృష్ణ అన్నారు. మారుతీ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కణపాక ఆగురువీధిలో పేదలకు ఉచితబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి వారికి సాయం చేసే గుణం కలిగివుండాలన్నారు. పేదలను ఆదుకునేందుకు సంఘ ప్రతినిధులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. సంఘ అధ్యక్షుడు గుత్తూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతినెలా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మారుతీ స్వయం సంఘ ప్రతినిధులు వీరిని తులసీరావు, ఇమంది నరసింగరావు, అరసాడ అప్పలస్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.


బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎంఆర్ టీకాతో రుబెల్లా, తట్టు నివారణ

జామి: ఎంఆర్ టీకాతో రుబెల్లా, తట్టు వ్యాధులు పిల్లలకు రాకుండా నివారించవచ్చని జామి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి భాగ్యరేఖ అన్నారు. మంగళ వారం జామి జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 9 నెలలు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ టీకాలను వేస్తే భవిష్యత్తులో రుబెల్లా, తట్టు వ్యాధులు రావని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10 నుంచి బీసీ రుణాలకు ఎంపిక

జామి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 10,11 తేదీలలో బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఈశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆయా తేదీలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభం అవుతాయని, ఆసక్తి గల వారు హాజరుకావాలన్నారు. మరింత సమాచారానికి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ప్రమాదాలకు కేరాఫ్.. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్

● చిరువ్యాపారులతో ట్రాఫిక్‌కు అంతరాయం ● చోద్యం చూస్తున్న అధికారులు

దాసన్నపేట:పట్టణంలోని రింగురోడ్డులో అత్యధిక రద్దీగా ఉండే ప్రాంతం ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్. ఈ ప్రాంతంలో నాలుగు వైపుల నుంచి రోడ్డు దాటాలన్నా, రోడ్డు పైకి రావాలంటే ప్రజలు హడలిపోతున్నారు. ఈజంక్షన్‌లో చిరువ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీరు రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు చేస్తూ, వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. ఈ జంక్షన్ రింగురోడ్డుతో ముడిపడి ఉంది. భారీ వాహనాలు ఇదే జంక్షన్ పై నుంచి రాకపోకలు సాగుతుంటాయి. ఆ జంక్షన్‌లో ఒక్క పక్క స్వీటు దుకాణాలు, మరోపక్క కొబ్బరిబొండాలు షాపులు, మరోవైపు కూరగాయలు, పాన్‌షాపులు రోడ్డు మార్జిన్ మీదే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ జంక్షన్ నుంచే ఓ పక్క ఎంవీజీఆర్ కాలేజీ, ఏపీఎస్పీ బెటాలియన్, వెళ్లే రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. అటువైపు వెళ్లే ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లే పరిస్థితి. వాహనచోదకులు సైతం రోడ్డుకు ఆనుకుని వాహనాలు నిలుపుతుంటారు. వ్యాపారులు చెత్తాచెదారాన్ని పక్కనే ఉన్న కాలువలోనే వేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఈ జంక్షన్‌లో చిరువ్యాపారులను రోడ్డు మార్జిన్ నుంచి దూరంగా వ్యాపారాలు చేసుకుంటే ప్రమాదాలు అరికట్టవచ్చు.



రద్దీగా ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్



రోడ్డుపైనే వ్యాపారాలు

ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌లో రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఏక్షణం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇదే జంక్షన్ మీదుగా రింగురోడ్డు ఉండడం వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు మార్జిన్‌లో ఉన్న వ్యాపారులను వేరే ప్రదేశానికి తరలించాలి.

- ఎంపీజీ ఈశ్వరరావు, పట్టణవాసి

త్వరితగతిన యువమోర్చా కమిటీలు

●పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి ●బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సురేంద్ర

దాసన్నపేట:ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ యువమోర్చా అధ్యక్షుడు శంభాన కార్తీక్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ మేకింగ్ ఇండియాతో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. జిల్లాలోని గ్రామ, మండ స్థాయిలో యువమోర్చా కమిటీలను త్వరితగతిన వేయాలని యువమోర్చాను పటిష్టపర్చాలని సూచించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు మాట్లాడుతూ జిల్లాలో యువతీ, యువకులు స్వచ్ఛందంగా సేవలు చేయాలనుకునే వారు బీజేపిలో చేరాలన్నారు. యువమోర్చా నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో యువమోర్చా తన సత్తాను చాటాలన్నారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పాకలపాటి హర్షవర్ధన్ మాట్లాడుతూ త్వరలో జిల్లా అంతటా పర్యటించి అన్ని కమిటీల నియామకం పూర్తి చేస్తామని, కష్టపడి చేసే ప్రతీ యువమోర్చా కార్యకర్తకు పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ కోసం కష్టపడితే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మజ్జి రమేష్ మాట్లాడుతూ యువమోర్చా కార్యకర్తలు పార్టీ నియమావళి ఆచరించి సీనియర్ నాయకులతో కలిసి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, శంబు లక్ష్మి నరసింహం, కుసుమంచి సుబ్బారావు, సత్తిఅచ్చిరెడ్డితో పాటు యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన యువతతో డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు

ఎన్ఎస్‌యూఐలో విద్యార్థుల చేరిక

దాసన్నపేట:కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐలో మంగళవారం డీసీసీ యడ్ల ఆదిరాజు అధ్యక్షతన ఎన్ఎస్‌యుఐ జిల్లా ఇన్‌చార్జి దాసిరెడ్డి విమల్‌కుమార్ నాని ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షుడు కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ పోరాటపటిమ చూసి యువత ఆకర్శితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏహామీ కూడా అమలుకాలేదన్నారు. బాబు వస్తే జాబ్, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు బుంగ భానుమూర్తి, ఎ.కరీమ్, కె.నమిత, శ్రీనివాస్, సురేష్, బాబు, హుస్సేన్, సుంకరి సన్యాశినాయుడు పాల్గొన్నారు.

బూత్ కమిటీలతోనే బీజేపీ బలోపేతం

జామి: గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలంటే బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ నాయకుడు పాకలపాటి సన్యాశిరాజు అన్నారు. మంగళవారం అలమండలో బీజేపీ మండల నాయకుడు ఐనంపైడి శ్రీనువాసరాజు స్వగృహంలో పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా సన్యాశిరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలను అమలు పరుస్తున్నదని, వాటిని ప్రజలకు చేరవేయాలన్నారు. సమావేశంలో నాయకులు ఇందుకూరి రఘురాజు, మండల నాయకుడు ఐనంపూడి శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రంగారావు బహుదూర్ జయంతి

బొబ్బిలి: బొబ్బిలి రాజాసాహెబ్ స్వర్గీయ రాజా ఆర్‌వీజీకే రంగారావు బహుదూర్ జయంతి మంగళవారం బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించారు. యువరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, 102 మంది రక్తదానం చేశారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ, తన తండ్రి రంగారావు బహుదూర్ బొబ్బిలి పరిసర ప్రాంతాలతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, పేదల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. అలాగే బొబ్బిలి సంస్థానం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు సొంత డబ్బులతో పంపిణీ చేశారు.

ఐటీఐ పరీక్షల్లో మాస్ కాపీయింగ్

శృంగవరపుకోట: శృంగవరపుకోటలో ఐటీఐ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతోంది. కలెక్టర్ నుంచి అనుమతి పత్రం ఉంటేనే ఐటీఐ పరీక్ష కేంద్రంలోకి పంపిస్తామని సంబంధిత అధికారులు అడ్డుపడుతుండడం దీనికి బలం చేకూరుతోంది. భవానీ, విశ్వభారతి, ఉమాభారతి ఐటీఐలతో పాటు కొత్తవలస ఐ.టి.ఐ విద్యార్థులు 300 మంది వరకు ఎస్.కోటలో పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల్లో చాలామంది వివిధ రకాల ఉద్యోగాలు చేసుకుంటుండడంతో తరగతులకు హాజరు అంతంతమాత్రమే. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించిన ధ్రువపత్రం ఉంటే ఆయా పరిశ్రమలు సంస్థలు ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. పదోన్నతులు ఉంటాయి. కొన్ని ఐటీఐ యాజమాన్యాలు పరీక్షలుపాస్ చేసేందుకు కొంత మొత్తం డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. వసూలు చేసిన సొమ్మును పరీక్ష కేంద్రంలో ఇన్విజలేటర్ నుంచి పర్యవేక్షకుల వరకు ముట్టచెపుబుతున్నట్టు ప్రచారం ఉంది. ఇక్కడి పరీక్షల తీరుపై ఉన్నతాధికారులు పర్యవేక్షించాల్సి వుంది.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: వశం
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: దువ్వాడ జగన్నాథం
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతక మణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	42-00
టమోటా(హైబ్రిడ్)	38-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	17-00
కాకర కాయలు	23-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	28-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	20-00
బంగాళదుంపలు	13-00
అల్లం	55-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,020-00
22 క్యారెట్లు	27,120-00
వెండి కిలో	39,900-00

సమతుల ఆహారంతో ఆరోగ్యం

జామి: గర్భిణులు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి తూర్పాటి వెంకటరావు అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో 15 మంది గర్భిణీలకు వైద్యసేవలు అందించారు. నలుగురికి రక్తహీనత ఉన్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరావు మాట్లాడుతూ రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు. కాయగూరలు, ఆకుకూరలు తినాలని సూచించారు. దీనివల్ల రక్తహీనత రాదని తెలిపారు. మాతాశిశు మరణాలు అరికట్టే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. గ్రామాల్లో జ్వరాలు ఉంటే వెంటనే వైద్యసిబ్బందికి దృష్టికి తీసుకువచ్చేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.


అవగాహన కల్పిస్తున్న చార్టెడ్ అకౌంటెంట్ ఆశీష్ కుమార్

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

విజయనగరం టౌన్: వస్తుసేవల పన్ను (జీఎస్టీ)పై అవగాహన కార్యక్రమం మంగళవారం జిల్లా కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ ఆశీష్ కుమార్ అగర్వాల్ పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ అమలై నెలరోజులు కావస్తున్న నేపథ్యంలో రిటర్న్సు దాఖలు చేసే సమయం ఆసన్నమైందని తెలిపారు. వ్యాపారులు జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా రిటర్న్సు దాఖలు చేయాలని సూచించారు. దాఖలు చేయాల్సిన సమయంలో ఏయే అంశాలు తీసుకువాలి, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో చాంబర్ ప్రతినిధులు పీఎస్‌సీ నాగేశ్వరరావు, వీవీ శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, వ్యాపారులు పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలు


రక్తం దానం చేస్తున్న మెగా అభిమానులు

దాసన్నపేట: రక్తదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని జిల్లా మెగా ఫ్యామిలీ సేవా సంఘ అధ్యక్షుడు ఒమ్మి శ్రీను అన్నారు. మెగాస్టార్ చిరంజీవి చిత్ర పరిశ్రమలోకి వచ్చి 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం రంజనీ థియేటర్ కాంప్లెక్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 40మంది మెగా అభిమానులు రక్తం దానం చేశారు. 43యూనిట్లు రక్తాన్ని సేకరించి కేంద్రాసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షుడు ఒమ్మి శ్రీను మాట్లాడుతూ సంఘం తరపున విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రంజనీ థియేటర్ మేనేజర్ చిన్నికిశోర్, సంఘ జిల్లా అధ్యక్షుడు రాంకీ, రాజు, చంటి, చంద్రినాయుడు, కిశోర్, సన్యాశినాయుడు, రాంబాబు, అప్పన్న, సూరిబాబు, నగేష్, రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం

దాసన్నపేట: తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ఎంఆర్ టీకాను ప్రభుత్వం వేస్తోందని బాబామెట్టలోని విజ్ఞాన భారతి విద్యాకేంద్రం హెచ్ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ టీకాను రాకోడు పీహెచ్‌సీ సిబ్బంది వి.వి.ఆర్.ఎం.రాజు, ఏఎన్ఎం సత్యవతిలు వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు వారు తప్పనిసరిగా ఈ టీకాను వేసుకోవాలన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ప్రభుత్వం ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

శరవేగంగా 'అందరికీ ఇళ్లు' నిర్మాణం

- లబ్ధిదారుల ఖాతాల్లోకే రుణం
- త్వరలో కొత్త జాబితా
- 2903 ఇళ్లకు రిజిస్ట్రేషన్
- హౌసింగు డీఈ మోహనరావు

(విజయనగరం టౌన్)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

విజయనగరం పట్టణంలో అందరికీ ఇళ్లు పథకం కింద రుణాల ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారిలో చాలా మంది ఇప్పుడిప్పుడే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభిస్తున్నారు. అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలోనే రుణ మొత్తం చేరుతుందని విజయనగరం అర్బన్ డీఈ మోహనరావు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

ఆంధ్రజ్యోతి: అందరికీ ఇళ్లు పథకం కింద పట్టణంలో ఎంతమంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?

డీఈ: 2015-16సంవత్సరానికి గాను 3,098ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందులో 2,323 మంది ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నారు. కొంత మందివి శ్లాబ్ దశకు చేరుకోగా, మరికొన్ని పునాదుల దశ దాటింది.

ఆంధ్రజ్యోతి: బిల్లుల చెల్లింపులో జాప్యంపై విమర్శలు ఉన్నాయి?

డీఈ: అటువంటిది ఏమి లేదు. బీఎల్ (పునాదులు), ఆర్ఎల్ (శ్లాబు), ఆర్‌సీ (శ్లాబ్ అయిన తరువాత) ఈ బిల్లులు వేగంగానే చేస్తున్నాం. వర్క్ఇన్‌స్పెక్టర్లు ఇళ్ల నిర్మాణాలు ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసిన వారం రోజుల్లోనే బిల్లులు చెల్లిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఖాతాల్లోకి డబ్బులు పడుతున్నాయా?

డీఈ: లబ్ధిదారుడు బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకోవాల్సివుంది. అధార్ అనుసంధానం కాకపోతే, ఆన్‌లైన్‌లో రుణ మొత్తం, బిల్లులు లబ్ధిదారుడికి చేరదు.

ఆంధ్రజ్యోతి: ఇంతవరకూ ఎన్ని ఇళ్లను రద్దు చేశారు?

డీఈ: 2015-16కి సంబంధించి 4,148 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో ఇళ్లు పొందిన వారు, రుణం పొందేవారిని అనర్హులుగా ప్రభుత్వం తేల్చింది. ఈ నేపథ్యంలో పలువురి పేర్లు తొలగించాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థలం ఉండాలి. ఇంతవరకూ 3,098 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా, 2,323 మంది ఇళ్లు నిర్మించుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: దళారుల ప్రమేయం పెరిగిందన్న విమర్శలు ఉన్నాయి?

డీఈ: అంతా ఆన్‌లైన్‌లోనే అవుతున్నందున అక్రమాలకు తావులేదు. లబ్ధిదారుడి ఖాతాలోకి నేరుగా రుణ మొత్తాన్ని జమ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: క్షేత్రస్థాయి సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారా?

డీఈ: హౌసింగ్ సిబ్బంది ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్నారు. తనతో పాటు అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఇసుక కొరత ఉందా?

డీఈ: ప్రస్తుతానికి సమస్య ఉంది. కలెక్టరు వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ ఇప్పటికే ఇసుక విషయమై సమావేశం నిర్వహించింది. కొద్ది రోజుల్లోనే ఇసుక కొరత సమస్య తీరే అవకాశం వుంది. ఇసుక లభ్యమైతే, నిర్మాణాలు వేగవంతమవుతాయి.


ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న డీఈ మోహనరావు

ఆంధ్రజ్యోతి: 2016-17 జాబితా ఎప్పుడు? ఎంత మందికి అవకాశం ఉంటుంది?

డీఈ: కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చురుగ్గా సాగుతున్నది. జాబితా సిద్ధం చేస్తున్నాం. కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తాం. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే జాబితా ప్రకారం జియోట్యాగింగ్ చేసి మిగతా ప్రక్రియను ప్రారంభిస్తాం.

గ్రీవెన్స్‌సెల్‌ను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: పట్టణంలో సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. మంగళవారం తన చాంబర్లో గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రసాద్‌నగర్‌లోని శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించాలని, ప్రదీప్‌నగర్‌లో పారిశుధ్య సమస్య, కేఎల్‌పురంలో వీధి దీపాల సమస్య పరిష్కరించాలని పలువురు వినతులు ఇచ్చారు. రోడ్ల విస్తరణలో భాగంగా ఇళ్లు, షాపులు కోల్పోయేవారికి ప్రత్యామ్నాయం చూపించాలని, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని కోరుతూ పలువురు మున్సిపల్ చైర్మన్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహించేవారమని, అదేరోజు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ వున్న నేపథ్యంలో మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలిచ్చే వినతులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కమిషనర్ కనకమహాలక్ష్మీ మాట్లాడుతూ, మున్సిపల్ గ్రీవెన్స్ సెల్‌కు ప్రజల నుంచి స్పందన వస్తోందని తెలిపారు. పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తున్నారని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. సమావేశంలో టీపీఓ శోభన్‌బాబు, మున్సిపల్ మేనేజరు ఆనందరావు, ఇంజనీరింగు, ప్రజారోగ్యశాఖ, రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న చైర్మన్ రామకృష్ణ


ఇంటిని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

ఎన్టీఆర్ గృహకల్ప ఇల్లు ప్రారంభం

పూసపాటిరేగ(గైతుల చోడవరం): గైతులచోడవరంలో మంగళవారం ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద నిర్మించిన గృహాన్ని జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గాను పక్కా ఇళ్లను నిర్మించేందుకుగాను ఎన్టీఆర్ గృహాల కింద 1.50లక్షలను అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా లక్ష్మీనారాయణ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

వయోజనులను ఆదరించడం మన బాధ్యత

- ఈఎన్‌టీ వైద్యనిపుణుడు డాక్టర్ రామకృష్ణ

దాసన్నపేట: వయోజనులను ఆదరించడం మనందరి బాధ్యతని, వారు కుటుంబానికి భారం కాదని, పెద్దదిక్కుగా భావించాలని విశాఖకు చెందిన ఈఎన్‌టీ వైద్యనిపుణుడు డాక్టర్ వి.రామకృష్ణ అన్నారు. మారుతీ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కణపాక ఆగురువీధిలో పేదలకు ఉచితబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి వారికి సాయం చేసే గుణం కలిగివుండాలన్నారు. పేదలను ఆదుకునేందుకు సంఘ ప్రతినిధులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. సంఘ అధ్యక్షుడు గుత్తూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతినెలా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మారుతీ స్వయం సంఘ ప్రతినిధులు వీరిని తులసీరావు, ఇమంది నరసింగరావు, అరసాడ అప్పలస్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.


బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం